శుక్రవారం
25•08•2017
హైదరాబాద్
• వెల.5 రూ.
• సంపుటి 7 • సంచిక 79
• పేజీలు : 18 + 24

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE
PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

నేడు వినాయక చవితి







ఈ రోజు సంచికతో వినాయక వ్రతకల్పం పుస్తకాన్ని ఉచితంగా అందుకోగలరు.

శుభాకాంక్షలు పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు వినాయకచవితి శుభాకాంక్షలు.
– దీవకొండ దామోదర్‌రావు, సీఎండీ

సెలవు వినాయకచవితి పండుగ సందర్భంగా శుక్రవారం (25-8-2017) మా కార్యాలయానికి సెలవు. కనుక 26వ తేదీ శనివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం ఆదివారం (27-8-2017).
– ఎడిటర్

నూతన సంవత్సర కానుకగా

మిషన్ భగీరథ జలాలు



"మిషన్ భగీరథ పనులు నిర్ణయించుకున్న ప్రకారం జరుగుతున్నయి. అధికారులు, ఇంజినీర్లు, వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. దేశంలో ఇంత పెద్ద పని మరెక్కడా జరుగదు. ఇది అతి గొప్ప ఇంజినీరింగ్ ఫీట్. ఇప్పటికే 11 రాష్ట్రాలు వచ్చి చూసి వెళ్లాయి. కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. నీతి ఆయోగ్ కొనియాడింది."
– మిషన్ భగీరథపై ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం కేసీఆర్

పదహారు నెలల ముందే ప్రతి పల్లెకు మంచినీరు

లక్ష్యాన్ని ముందే అధిగమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



గురువారం ప్రగతి భవన్‌లో మిషన్ భగీరథపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్. చిత్రంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రులు ఈటల రాజేందర్, ఇంద్రకరణ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జగదీశ్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, సీఎస్ ఎస్పీ సింగ్ తదితరులు ఉన్నారు.

ప్రజలందరికీ సురక్షిత మంచినీళ్లు ఇవ్వకుంటే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని సవాల్ చేశా
- మిషన్ భగీరథ ప్రభుత్వానికి జీవన్మరణ సమస్య
- ఇది మన రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశం
- డిసెంబర్‌నాటికి యుద్ధ ప్రాతిపదికన అన్ని పనులు పూర్తిచేయాలి
- చిన్న జాప్యం జరిగినా ప్రభుత్వం దృష్టికి తీసుకురండి
- పనులు పరిశీలించేందుకు స్వయంగా పర్యటిస్తా
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు నిత్యం సమీక్షించాలి
- అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్కింగ్ ఏజెన్సీలు రేయింబవళ్లు పనిచేయాలి
- సకాలంలో పనులు పూర్తిచేసి ఇన్సెంటివ్ తీసుకోవాలి
- జీఎస్టీపై కేంద్రం స్పందించకుంటే వర్కింగ్ ఏజెన్సీలను ఆదుకుంటాం
- ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి పనులు పూర్తిచేసి, అన్ని గ్రామాలకు శుద్ధిచేసిన నదీ జలాలను 2018 జనవరి 1వ తేదీన నూతన సంవత్సర కానుకగా ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ఈ మేరకు మిషన్ భగీరథ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులను, వర్కింగ్ ఏజెన్సీలను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి మిషన్ భగీరథ జీవన్మరణ సమస్య అని సీఎం చెప్పారు. మిషన్ భగీరథపై గురువారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్కింగ్ ఏజెన్సీలు రేయింబవళ్లు పనిచేసి, లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఏ సమస్య వచ్చినా జోక్యం చేసుకొని పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. చిన్నచిన్న పనులేమైనా మిగిలితే వాటిని ఆరు నెలల్లో పూర్తిచేయాలని చెప్పారు. వచ్చే నెలలో ఇన్‌టేక్ వెల్స్ నుంచి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (డబ్ల్యూటీపీ) ద్వారా మంచినీటి పంపింగ్ ప్రారంభించాలని స్పష్టం చేశారు. మొదట్లో బాలారిష్టాలు తప్పవని, ఎప్పటికప్పుడు ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి చెప్పారు.

సవాలుగా తీసుకుని చేస్తున్నాం

ప్రజలందరికీ, అన్ని ఆవాస ప్రాంతాలకు సురక్షిత మంచినీరు అందివ్వకుంటే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోమనే సవాల్‌ను తీసుకొని మిషన్ భగీరథ పనులు చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి గుర్తుచేశారు. దేశంలో ఎవ్వరూ తీసుకోని సవాల్‌ను స్వీకరించామని, దానికి తగినట్టు సకాలంలో పనులు పూర్తిచేసి, ప్రజలకు సురక్షిత మంచినీరు ఇవ్వాలని చెప్పారు. ఇది మన రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశమని అధికారులకు స్పష్టంచేశారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికే గ్రామాలకు మంచి నీరు అందించాలని, ఈలోపుగా ఇన్‌టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం పూర్తిచేసి, నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ నుంచే పంపులు ప్రారంభించి, డిసెంబర్‌నాటికి వందకు వందశాతం పూర్తి చేయాలన్నారు.

స్వయంగా కార్యక్షేత్రాలను సందర్శిస్తా

దేశంలో ఎక్కడా లేనివిధంగా యావత్ రాష్ట్రంకోసం రూ.43 వేల కోట్ల వ్యయంతో ఇంత పెద్ద పథకం తెస్తున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. అతిపెద్ద సవాల్ తీసుకున్నాం కనుక ఇకపై తానే స్వయంగా కార్యక్షేత్రాలను సందర్శిస్తానన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ పరిధిలో పనులను నిరంతరం సమీక్షించాలని,

మిగతా 2వ పేజీలో

పక్కాగా పాస్‌పుస్తకం

అనుభవదారు కాలమ్ ఎత్తి వేయాల్సిందే
బ్యాంకుల్లో మాదిరిగా లావాదేవీలు వెంటనే నమోదు కావాలి
రికార్డుల ప్రక్షాళన పూర్తి కాగానే సమగ్ర భూ సర్వే
అధికారులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

2

నేటి నుంచి రూ.200 నోట్లు



ముంబై, ఆగస్టు 24: రిజర్వ్‌బ్యాంక్ రూ.200 నోటును శుక్రవారం మార్కెట్‌లో విడుదల చేయబోతున్నది. ఈ నోటు జారీకి కేంద్రం అనుమతించిన 24 గంటల్లోనే నోటు విడుదలకు ఆర్బీఐ సిద్ధమైంది. రిజర్వ్‌బ్యాంక్ శాఖలు, కొన్ని ఇతర బ్యాంకుల శాఖల ద్వారా వీటిని విడుదల చేస్తున్నట్టు ఆర్బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగా ప్రవేశపెట్టిన థీమ్‌ల విధానంలో ముదురు పసుపు రంగులో ఉండే ఈ కొత్త నోటుపై సాంచీ స్థూపాన్ని ముద్రించారు. పెద్దనోట్ల రద్దు అనంతరం రిజర్వ్‌బ్యాంక్ రూ.2000 నోటును ప్రవేశపెట్టడంతో చిల్లర సమస్య ఏర్పడింది. రూ.200 నోటు జారీతో ఈ సమస్య కొంత తగ్గుతుందని ప్రభుత్వవర్గాలు భావిస్తున్నాయి.

కేంద్ర క్యాబినెట్‌లో మార్పులు!

- ఆదివారం.. లేదంటే 3వ తేదీ లోపు!
- ఆరుగురు మంత్రులకు ఉద్వాసన
- దక్షిణాది రాష్ట్రాల నుంచి కొత్తవారికి అవకాశం?

న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ: కేంద్ర మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఎప్పుడు జరుగుతుందో, ఎవరెవరికి ఉద్వాసన ఉంటుందో, మంత్రివర్గంలో చేరే కొత్తవారెవరో, ఏయే మంత్రుల శాఖలు మారనున్నాయో.. అనేది కొంతకాలంగా చర్చనీయాంశంగా మారింది. జేడీయూ, అన్నాడీఎంకే కేంద్ర మంత్రివర్గంలో చేరడం దాదాపు ఖాయమైన నేపథ్యంలో కొత్త మంత్రివర్గ కూర్పు ఎలా ఉంటుందనేది కీలకంగా మారింది. ఈ నెల 28 నుంచి మూడు రోజులపాటు అమిత్‌షా ఆంధ్రప్రదేశ్ పర్యటన, వచ్చే నెల 3వ తేదీ రాత్రి నుంచి ప్రధాని విదేశీ పర్యటన ఉన్నందు వల్ల ఆదివారంలోగా లేదంటే వచ్చే నెల 2 లేదా 3 తేదీల్లో

మిగతా 5వ పేజీలో



ఇన్ఫోసిస్ చైర్మన్‌గా
నీలేకని

అనూహ్య పరిణామాలతో శేషసాయి, వెంకటేశన్ ఔట్
బోర్డు పదవులకు విశాల్ సిక్కా రాజీనామా

13

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కే

రాజ్యాంగ రక్షణ ఉందన్న తొమ్మిది మంది సభ్యుల విస్తృత ధర్మాసనం
సర్కారు వాదనను తిరస్కరించిన సుప్రీంకోర్టు.. ఆధార్ కేసుపై త్వరలో తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 24:

వ్యక్తిగత గోప్యత రాజ్యాంగ పరిధిలో ప్రాథమిక హక్కు కిందకు వస్తుందని సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన తీర్పు చెప్పింది. రాజ్యాంగంలోని 21వ అధికరణం కింద పౌరులకు లభించే జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛతో పాటుగా రాజ్యాంగంలోని 3వ విభాగంలోని యావత్తు హక్కులలో వ్యక్తిగత గోప్యత అనేది విడదీయరాని భాగమని ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహర్ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తేల్చిచెప్పింది. వివిధ సాంఘిక సంక్షేమ పథకాల అమలుకు ఆధార్‌ను తప్పనిసరి చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం ఈ తీర్పును వెలువరించింది. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు కాదన్న కేంద్రసర్కారు వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. తొమ్మిది మంది సభ్యుల విస్తృత ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహర్‌తో పాటుగా న్యాయమూర్తులు జే చలమేశ్వర్, ఎస్ఏ బోబడే, ఆర్‌కే అగర్వాల్,

మిగతా 5వ పేజీలో





నల్లగొండ జిల్లా కట్టంగూరులో అలుగుపోస్తున్న పెద్ద చెరువు

మూడు రోజులు
భారీ వానలు

పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు
మత్తడి దుంకిన చెరువులు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి

15



వినాయక చవితి శుభాకాంక్షలు

ఎంపీ కవితకు నారీ ప్రతిభా పురస్కారం

జాగృతి ద్వారా మహిళల అభ్యున్నతికి కృషి

అవార్డును అందజేసిన డబ్ల్యూఐపీ చైర్‌పర్సన్ వసంతలక్ష్మి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ జాగృతి ద్వారా మహిళల అభ్యున్నతికి నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విశేషకృషి చేస్తున్నారని ఉమెన్ ఎంటర్‌ప్రైన్యూర్ అసోసియేషన్ ఇండియా చైర్‌పర్సన్ డాక్టర్ టీ వసంతలక్ష్మి ప్రశంసించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణఇస్తూ ఉద్యోగ ఉపాధి కల్పనకు తోడ్పడుతున్నారని చెప్పారు. సమాజాన్ని చైతన్యపరుస్తూనే యువత తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేసి, సమాజాన్ని చైతన్య పర్చడంలో ఐకాన్‌గా నిలిచారని ఆమెను అభినందించారు. యువత, మహిళల సాధికారత కోసం కృషిచేసినందుకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఎంటర్‌ప్రైజెస్ (ఎమ్మెస్‌ఎంఈ) మంత్రిత్వశాఖ, ఉమెన్ ఎంటర్‌ప్రైన్యూర్ అసోసియేషన్ (డబ్ల్యూఐపీ) సంయుక్తంగా ప్రతిష్ఠాత్మకమైన నారీ ప్రతిభా పురస్కార్ అవార్డుకు ఎంపీ కవితను ఎంపికచేశారు. ఢిల్లీలో అవార్డుల ప్రదానోత్సవంనాడు ఎస్సారెస్పీ పునర్జీవసభ ఏర్పాట్లను పర్యవేక్షించాల్సి ఉండటంతో ఎంపీ కవిత అక్కడికి వెళ్లలేకపోయారు. దీంతో ఈ అవార్డును హైదరాబాద్‌కు వెళ్లి అందించాల్సిందిగా కేంద్ర ఎమ్మెస్‌ఎంఈ మంత్రి కల్‌రాజ్ మిశ్రా వసంతలక్ష్మిని ఆదేశించారు. ఆమె గురువారం హైదరాబాద్ వచ్చి అవార్డును ఎంపీ కవితకు అందజేశారు. అవార్డుతోపాటు ప్రశంసాపత్రం, శాలువా కప్పి కవితను అభినందించారు.

ఐపీఎస్ అధికారి స్వాతిలక్రాకూ అవార్డు

మొదటిసారిగా ప్రవేశపెట్టిన నారీ ప్రతిభా పురస్కార్-2017ను ఎంపీ కవితతోపాటుగా వివిధ రంగాల్లో విశేష కృషిచేసిన కల్పకం ఏచూరి, ఆషా ప్రకాశ, స్మృతి నాగపాల్, ప్రియాభార్గవ, పిర్లే అబ్రహాం తదితరులతోపాటు మన రాష్ట్రానికి చెందిన ఐపీఎస్ అధికారి స్వాతిలక్రాకు ప్రకటించారు. హైదరాబాద్‌లో ప్రవేశపెట్టిన షీటీమ్స్ బాధ్యతలు నిర్వహిస్తున్నందుకుగాను ఈ అవార్డుకు స్వాతిలక్రాను ఎంపిక చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ సీఏవో డాక్టర్ జగన్మోహన్ రావు, సీఈవో అబ్దుల్ బాసిత్, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్‌ఆచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీవ్‌సాగర్, మంచాల వరలక్ష్మి, మహిళా విభాగం డాక్టర్ ప్రభావతి, యూత్, స్టూడెంట్స్ కన్వీనర్లు కోరబోయిన విజయ్‌కుమార్, పసుల చరణ్, రాష్ట్ర కార్యదర్శులు రోహిత్ రావు, విక్రాంత్‌రెడ్డి, మర్పడగ కృష్ణారెడ్డి, భిక్షపతి, అధికార ప్రతినిధి దొనికెన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



గురువారం హైదరాబాద్‌లో నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు నారీ ప్రతిభా పురస్కార్-2017ను అందజేస్తున్న డబ్ల్యూఐపీ చైర్‌పర్సన్ డాక్టర్ టీ వసంతలక్ష్మి తదితరులు

ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో రేపు సీఎం సమావేశం

భూ రికార్డుల నవీకరణ బాధ్యతలు అప్పగింత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భూమి రికార్డులను ప్రక్షాళన చేసే విప్లవాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యతను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అప్పగించనున్నారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణభవన్‌లో టీఆర్‌ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సంయుక్త సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి హాజరు కావాలని వారందరికీ సమాచారం పంపించారు. రాష్ట్రంలో 80 ఏండ్ల తర్వాత భూమి రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం జరుగుతున్నదని, దీనిని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ జరుగుతుందని సీఎం కేసీఆర్ వెల్లడించారు. అలాగే గ్రామ రైతు సంఘాల నిర్మాణం కూడా జరుగాల్సి ఉన్నందున, అత్యంత కీలమైనదిగా భావించి అందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని ఎమ్మెల్యేలను కోరారు.

రేపటి నుంచి డిగ్రీ నాలుగో విడుత కౌన్సెలింగ్

షెడ్యూల్ జారీ చేసిన 'దోస్త్' అధికారులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీ కోసం శనివారం నుంచి 29 వరకు నాలుగో విడుత కౌన్సెలింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 31న సీట్లను కేటాయించనున్నారు. దీనికి సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ మేరకు దోస్త్ అధికారులతో విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య గురువారం సమీక్ష నిర్వహించారు. సీజీజీలో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల ప్రవేశాల్లో విద్యార్థులు గందరగోళానికి గురయ్యారని, వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నాలుగో విడుత కౌన్సెలింగ్‌కు అవకాశం కల్పించినట్టు అధికారులు తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 4 వరకు కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి, వైస్‌చైర్మన్లు ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ వీ వెంకటరమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఫైనల్ కీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గత జూలై 23న నిర్వహించిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ తుది కీని వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచినట్టు టీఎస్‌పీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం నుంచి అందుబాటులో ఉండే ఈ ఫైనల్ కీపై ఎలాంటి అభ్యంతరాలను స్వీకరించబోమని స్పష్టం చేసింది.

ముహూర్తం



సూర్యోదయం: 6.05 గంటలకు



సూర్యాస్తమయం: 6.31 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, భాద్రపదమాసం, శుక్లపక్షం, చతుర్థి రాత్రి 8.34 వరకు. తదుపరి పంచమి. నక్షత్రం: హస్త మధ్యాహ్నం 2.37 వరకు తదుపరి చిత్త. అమృతఘడియలు: ఉదయం 8.28 నుంచి ఉదయం 10.04 వరకు. రాహుకాలం: ఉదయం 10.45 నుంచి మధ్యాహ్నం 12.18 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 8.34 నుంచి ఉదయం 9.24 వరకు తిరిగి మధ్యాహ్నం 12.43 నుంచి మధ్యాహ్నం 1.33 వరకు. వర్జ్యం: రాత్రి 11.02 నుంచి రాత్రి 12.38 వరకు.

లోకం పోకడ



..మిషన్ భగీరథ జలాలు

మొదటిపేజీ తరువాయి...

పర్యటనలు జరుపాలని సీఎం ఆదేశించారు.

అబ్బురపరుస్తున్న మిషన్ భగీరథ

'తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలు మూడు. ఒకటి నిరంతర విద్యుత్ సరఫరా, రెండోది రైతులకు సాగునీరు, మూడోది ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరా. విద్యుత్ సమస్యను విజయవంతంగా అధిగమించగలిగాం. నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నాం. 45% వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నాం. త్వరలోనే 100 శాతం పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తాం. విద్యుత్‌రంగంలో అద్భుత విజయం సాధించాం. సాగునీరు అందించడంకోసం ప్రాజెక్టులు నిర్మిస్తున్నాం. బడ్జెట్‌లో రూ.25 వేల కోట్లు కేటాయించడంతోపాటు ఇతర ఆర్థిక సంస్థలద్వారా కూడా నిధులు సమకూరుస్తున్నాం. మొత్తం ఏడాదికి రూ.58 వేల కోట్ల వరకు నీటి పారుదల శాఖ ప్రాజెక్టులకోసం ఖర్చు పెడుతున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుద్వారా వచ్చే ఏడాది నుంచే గోదావరి జలాలు అందుబాటులోకి వస్తాయి. ప్రాజెక్టుల నిర్మాణం పనులు అనూహ్యంగా జరుగుతున్నాయి. ప్రగతి నిరోధక శక్తులు, ప్రతీపశక్తులు ఆటంకాలు కలిగిస్తున్నా ప్రభుత్వం మొండి పట్టుదలతో ముందుకు పోతున్నది. ప్రాజెక్టులను శరవేగంగా నిర్మిస్తున్నాం. ఇక మూడోది, ముఖ్యమైనది మిషన్ భగీరథ పనులు నిర్ణయించుకున్న ప్రకారం జరుగుతున్నయి. అధికారులు, ఇంజినీర్లు, వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. దేశంలో ఇంత పెద్ద పని మరెక్కడా జరుగదు. ఇది అతి గొప్ప ఇంజినీరింగ్ ఫీట్. ఇప్పటికే 11 రాష్ట్రాలు వచ్చి చూసి వెళ్లాయి. కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. నీతి ఆయోగ్ కొనియాడింది. ఇతర దేశాల ప్రతినిధులు వచ్చి చూస్తున్నారు. ఆర్థిక సంస్థలు మిషన్ భగీరథను చూసి అబ్బురపడుతున్నాయి. ప్రజలకు ఉపయోగపడే ఇంత గొప్ప కార్యక్రమంలో పాలు పంచుకోవడం మనందరికీ గౌరవం. ఇంతటి గొప్ప పనిని మరింత బాధ్యతగా పూర్తిచేయాలి. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించుకోవాలి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు అవసరమైన సహకారం అందిస్తుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని సీఎం కేసీఆర్ అన్నారు.

వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలి

'పనులుచేసే వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో వ్యవహరించాలి.



గురువారం ప్రగతిభవన్‌లో మిషన్ భగీరథపై ఉన్నతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్.. హాజరైన అధికారులు

ఏజెన్సీలు సమాఖ్యగా ఏర్పడి పరస్పరం సహకరించుకోవాలి. ఎక్కడైనా పనిలో జాప్యం జరిగినా, ఏజెన్సీకి వేరే ఇబ్బంది వచ్చినా ఇతర ఏజెన్సీలు జోక్యం చేసుకుని సహకరించుకోవాలి. మిషన్ భగీరథ పథకం కేవలం ప్రభుత్వానికే కాదు, వర్కింగ్ ఏజెన్సీలకు కూడా ప్రతిష్ఠాత్మకం. ఇంత గొప్ప పనిచేయడం మీకు కూడా గౌరవప్రదం, మంచి అనుభవం. ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు ఏ మాత్రం పెండింగ్ లేకుండా బిల్లులు చెల్లిస్తున్నది. సకాలంలో పనులు పూర్తిచేసిన వారికి 1.5% ఇన్సెంటివ్ కూడా అందిస్తున్నది. ఈ అవకాశాన్ని వర్కింగ్ ఏజెన్సీలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం నుంచి ఇంత సహకారం అందుతున్నా పనుల్లో జాప్యం జరిగితే మాత్రం సహించం. పనులు ఆలస్యంగా చేస్తున్న వర్కింగ్ ఏజెన్సీల నుంచి పనులను తప్పించడానికి కూడా ప్రభుత్వం వెనుకాడదు' అని సీఎం స్పష్టంచేశారు.

రాబోయే 30 ఏండ్ల అవసరాలకోసం..

'రాబోయే 30 ఏండ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మిషన్ భగీరథ పథకాన్ని రూపొందించాం. దీనికి అనుగుణంగా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మేర మంచినీరు అందించే ఏర్పాటు జరుగాలి. ట్యాంకులు, పైపులైన్ల సామర్థ్యాన్ని మరోసారి మదింపు చేయాలి. అవసరమైతే ట్యాంకుల సంఖ్య, వాటి నీటి నిల్వ సామర్థ్యం పెంచాలి. ఇందుకోసం ప్రతి జిల్లాలో మంత్రుల సమక్షంలో ఎమ్మెల్యేలు, అధికారులు సమావేశమై నిర్ణయం తీసుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

ఇన్‌టేక్ వెల్స్ పూర్తయ్యేనాటికి కరెంటు అందుబాటులోకి

'ఇన్‌టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం పూర్తయ్యేనాటికే వాటికి కరెంట్ కూడా అందుబాటులోకి రావాలి. సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగాలి. విద్యుత్ కేటాయించాలి. నిరంతర విద్యుత్ సరఫరా అందాలి. మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించేందుకు ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ తమ సంస్థలకు చెందిన ముగ్గురు అధికారులను ప్రత్యేకంగా నియమించాలి' అని సూచించారు.

జలాశయాల్లో 10% నీరు తాగునీటికే

'జలాశయాల నీటిని వాడుకొనే విషయంలో మంచినీటికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. అందుకోసమే ప్రాజెక్టులలో 10% నీటిని మంచినీటి కోసం కేటాయిస్తూ చట్టం తెచ్చాం. తెలంగాణలోని అన్ని బరాజ్‌లు, రిజర్వాయర్లలో 10% నీటిని మిషన్ భగీరథకు కేటాయిస్తాం. దీనికోసం రిజర్వాయర్లలో మినిమమ్ డ్రా డౌన్ లెవల్స్ ఉండేలా చూసుకోవాలి. దీనికోసం నీటిపారుదల శాఖతో కలిసి అంచనాలు రూపొందించాలి. ఏ రిజర్వాయర్‌లో ఎంత మేర మినిమమ్ డ్రా డౌన్ లెవల్స్ ఉంచాలో నిర్ణయించాలి. దీనికోసం ప్రాజెక్టు ఆపరేషన్ మాన్యువల్ మార్చాలి. రాష్ట్రంలోని 19 ప్రాంతాల్లోని నీటి వనరుల్లో కేవలం దుమ్ముగూడెం వద్ద మాత్రమే 365 రోజులు నీటి లభ్యత ఉంటుంది. మిగతా 18 నీటి వనరులలో ఎప్పుడూ నీరు అందుబాటులో ఉండడం కోసం మినిమమ్ డ్రా డౌన్ లెవల్స్ ఉండేలా చూడడం అత్యంత ముఖ్యమైన విషయం' అని ముఖ్యమంత్రి చెప్పారు.

జీఎస్టీవల్ల నష్టం రాకుండా చూస్తాం

సమావేశంలో వర్కింగ్ ఏజెన్సీల ప్రతినిధులు జీఎస్టీవల్ల తమపై అధిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. పరికరాలు, మెటీరియల్ కొనుగోలు సందర్భంగా తాము 18% జీఎస్టీ చెల్లించాల్సి వస్తుందని, దీనివల్ల నిర్మాణ వ్యయం పెరుగుతున్నదని చెప్పారు. ముఖ్యమంత్రి చొరవ తీసుకుని జీఎస్టీని తగ్గించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి.. ప్రజోపయోగ పనులకు అధిక జీఎస్టీ విధించవద్దని తాము కేంద్రాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే హైదరాబాద్‌లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనూ ఈ అంశాన్ని రాష్ట్రం తరఫున గట్టిగా ప్రస్తావిస్తామని సీఎం హామీ ఇచ్చారు. కేంద్రం కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రం స్పందించకుంటే వర్కింగ్ ఏజెన్సీలకు నష్టం కలుగని రీతిలో విధానం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాసరెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, జగదీశ్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, మహేందర్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, సీఎంవో కార్యదర్శి స్మితాసబర్వాల్, ఈఎన్సీ సురేందర్‌రెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, సీఈలు కృపాకర్‌రెడ్డి, విజయప్రకాశ్, జగన్మోహన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, సీనియర్ అధికారులు, వర్కింగ్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇదీ ప్రోగ్రెస్

రాష్ట్రవ్యాప్తంగా వివిధ సెగ్మెంట్ల పరిధిలో జరుగుతున్న ఇన్‌టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్ సరఫరా, వర్క్ ఏజెన్సీల పనితీరు, పైపులైన్ల నిర్మాణం, రిజర్వాయర్లలో నీటి నిల్వ, అంతర్గత పనులు తదితర అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. 19 ఇన్‌టేక్ వెల్స్‌లో 16 పూర్తయ్యాయని, మిగతావి త్వరలోనే పూర్తవుతాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. 50 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో 15 పూర్తయ్యాయని, 27 పూర్తికావచ్చాయని, మిగతా ఎనిమిది పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 49,238 కిలోమీటర్ల పైపులైనుకుగాను 43,427 (88%) పైపులైన్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. 421 సంపుల్లో 247 పూర్తయ్యాయని, 143 జీఎల్బీఆర్‌లలో 73 పూర్తయ్యాయని, 562 ఓహెచ్‌బీఆర్‌లలో 192 పూర్తయ్యాయని, 248 పంపుహౌస్‌లలో 51 పూర్తయ్యాయని, మిగతావి కొద్దిరోజుల్లోనే పూర్తవుతాయని అధికారులు చెప్పారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించాల్సిన సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల పనులు అన్నీ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయని అధికారులు వివరించారు. గ్రామాల్లో అంతర్గత పనులు మినహా మిగతావన్నీ డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామని తెలిపారు.

గుదిబండలా ఆర్టికల్ 371డీ

తెలంగాణ, ఏపీ విద్యార్థులు నష్టపోతున్నారు

ప్రత్యేక తెలంగాణ డిమాండ్‌ను తిరస్కరిస్తూ నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేశారు

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినందున అమలు అనవసరం

తదుపరి విచారణలో ఈ వ్యవహారంపై తేలుస్తాం

ఉమ్మడి హైకోర్టు కీలక వ్యాఖ్యలు

పీజీ వైద్య, సూపర్ స్పెషాలిటీ కోర్సులకు రాష్ట్రపతి ఉత్తర్వులు వర్తించవు

జాతీయస్థాయి కౌన్సెలింగ్ నిర్వహణకు అనుమతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఉమ్మడి రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన 371డీ అధికరణం, రాష్ట్రపతి ఉత్తర్వులు ప్రస్తుతం అవసరం లేదని ఉమ్మడి హైకోర్టు అభిప్రాయపడింది. తెలంగాణ ప్రాంతీయుల హక్కుల రక్షణకోసం తెచ్చిన వీటిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో కొనసాగించడం తగదని భావిస్తున్నట్లు పేర్కొంది. సూపర్‌స్పెషాలిటీ కోర్సులలో ప్రవేశాలకు ఆర్టికల్ 371డీని అమలుచేయాలంటూ దాఖలైన వ్యాజ్యాలపై తుది విచారణలో ఈ విషయంపై తేలుస్తామని జస్టిస్ వీ రామసుబ్రమణియన్, జస్టిస్ తేల్‌ప్రోలు రజనిలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. పీజీ మెడికల్, సూపర్ స్పెషాలిటీ కోర్సులకు రాష్ట్రపతి ఉత్తర్వులు, ఆర్టికల్ 371డీ వర్తించబోవని తేల్చిచెప్పింది. తెలంగాణలోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ, ఏపీలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీల పరిధిలోని సూపర్ స్పెషాలిటీ కోర్సులైన డీఎం, ఏసీహెచ్‌వంటివాటిలో జాతీయస్థాయి కౌన్సెలింగ్ (నీట్) ద్వారా సీట్లను భర్తీ చేసుకోవచ్చని తేల్చిచెప్పింది. ఈ రెండు వర్సిటీల పరిధిలోని సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో జాతీయస్థాయి కౌన్సెలింగ్ ద్వారా భర్తీచేయడంపై స్టే విధిస్తూ ఆగస్టు 17న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. మొదటి ఫేజ్ కౌన్సెలింగ్ ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో సీట్లు పొందిన తెలంగాణ, ఏపీలోని కొంతమంది విద్యార్థులకు మధ్యంతర ఉత్తర్వులతో నష్టం కలిగే ప్రమాదం ఏర్పడిందని వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 371డీ, రాష్ట్రపతి ఉత్తర్వులు, గతంలోని కోర్టుల ఉత్తర్వుల ఆధారంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రస్తుతం ఆర్టికల్ 371డీ, రాష్ట్రపతి ఉత్తర్వులు గుదిబండలా మారినందున, వాటిని కొనసాగించాల్సిన అవసరం లేదని పేర్కొంటూ, ఈ వ్యవహారాలను తాము తుది విచారణలో తేలుస్తామని ప్రకటించింది. తుది విచారణకోసం ఈ వ్యాజ్యాలను సెప్టెంబర్ 11వ తేదీన తమ ముందుకు విచారణకు పంపాలని హైకోర్టు రిజిస్ట్రీని ధర్మాసనం ఆదేశించింది.

ఇవీ కేసు పూర్వపరాలు:

కాళోజీ, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయాల్లో ఆర్టికల్ 371డీ, రాష్ట్రపతి ఉత్తర్వులను విస్మరిస్తూ జాతీయస్థాయిలో కౌన్సెలింగ్ ద్వారా సూపర్ స్పెషాలిటీ కోర్సుల సీట్ల భర్తీని చేపట్టడానికి కేంద్ర వైద్యారోగ్య శాఖ జారీచేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ బీ సతీశ్‌కుమార్ తదితరులు ఆగస్టు 11న హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. దీనిపై గతంలో విచారణ చేపట్టిన జస్టిస్ రామసుబ్రమణియన్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం.. కేంద్రం ఉత్తర్వులపై స్టే విధించింది. కాళోజీ, ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీల్లో జాతీయస్థాయి కౌన్సెలింగ్‌ద్వారా సీట్ల భర్తీని చేపట్టవద్దని స్పష్టంచేసింది. ఈ రెండు వర్సిటీల పరిధిలోని సీట్లను 85% సీట్లను లోకల్, మిగిలిన 15% సీట్లను రెండు రాష్ట్రాల్లోని ఇతర రాష్ట్ర విద్యార్థులకే కేటాయించాలన్న గత కోర్టు తీర్పుల మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో నీట్‌ద్వారా చేపట్టిన మొదటి ఫేజ్ కౌన్సెలింగ్‌లో ఇతర రాష్ట్రాల్లో సీట్లు పొందిన తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల ప్రవేశాలను రద్దుచేస్తూ నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ నిర్ణయం తీసుకుంది. దీంతో సీట్లు రద్దయిన విద్యార్థులు ఐదుగురు హైకోర్టులో పిటిషన్లు వేశారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు ఏర్పడినందున ఆర్టికల్ 371డీ, రాష్ట్రపతి ఉత్తర్వులు అమలుతో తమకు జరుగుతున్న అన్యాయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. నీట్‌ద్వారా చేపట్టే సూపర్ స్పెషాలిటీ కోర్సులలో ఆర్టికల్ 371డీ, రాష్ట్రపతి ఉత్తర్వులు అమలుచేయాలని, వద్దని పేర్కొంటూ ఇరుపక్షాల వాదనలపై సుదీర్ఘ విచారణ చేపట్టిన జస్టిస్ రామసుబ్రమణియన్, జస్టిస్ రజనిలతో కూడిన ధర్మాసనం బుధవారం తీర్పును రిజర్వ్ చేసి, గురువారం వెలువరించింది. పునర్వ్యవస్థీకరణ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత సందీప్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోని సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో సీట్లను 100 శాతం కేవలం రెండు రాష్ట్రాల అభ్యర్థులతో భర్తీచేయడం సరికాదని పేర్కొంది. నీట్‌వంటి విప్లవాత్మక మార్పులు వచ్చిన తర్వాత అది ఆచరణయోగ్యం కాదని స్పష్టంచేసింది. ఉమ్మడి ఏపీలోని విశ్వవిద్యాలయాల్లో కేవలం తెలంగాణ, ఏపీ ప్రాంతాల విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తూ, ఇతర రాష్ట్ర విద్యార్థులకు అవకాశంలేకుండా అమల్లోకి తెచ్చిన ఆర్టికల్ 371డీ, రాష్ట్రపతి ఉత్తర్వులు కొనసాగించడం శ్రేయోదాయకం కాదని పేర్కొంది. ఒక వేళ వాటిని కొనసాగిస్తే ఈ రెండు రాష్ట్రాల్లోని విద్యార్థులు జాతీయ స్థాయిలో అవకాశం కోల్పోయే పరిస్థితి ఉందని పేర్కొంది.

ప్రత్యేక రాష్ట్ర నినాదంతోనే 371 డీ

1956లో ఏపీ రాష్ట్రం ఏర్పాటైన సమయంలో సర్కార్, సీడెడ్ జిల్లాలతోపాటు తెలుగు భాష మాట్లాడే హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రజలను కలిపారని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. అయితే తెలంగాణ ప్రజలు తమను ఏపీలో భాగంగా కాకుండా ప్రత్యేకంగా గుర్తించాలంటూ మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నారని, ఇదే ఆందోళన ఉమ్మడి రాష్ట్ర ఆవిర్భావం నుంచి 1969వరకు కొనసాగిందని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఆర్టికల్ 371డీ అమల్లోకి వచ్చిందని, అయితే అది సైతం తెలంగాణ ప్రజల స్వాతంత్ర్య ఆకాంక్షను 40 ఏండ్లుగా అణచివేయలేకపోయిందని పేర్కొంది. దీంతో 2009 తర్వాత ఆందోళనలు ప్రారంభమై తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు దారి తీసిందని పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌లను 1956 నుంచి 1969 వరకు తిరస్కరిస్తూ.. చిన్న ప్రయోజనాలు (లబ్ధి, రాయితీ) కల్పించే మాదిరిగా ఉమ్మడి ఏపీలో వెనుకబడిన ప్రాంతాల పురోగమనం (అప్‌లిఫ్ట్) పేరిట కష్టనష్టాలు కనిపించకుండా (ఫిగ్ లీఫ్ మాదిరిగా) 371డీ అవగతమైందని పేర్కొంది. అయితే పెద్ద ప్రయోజనం (తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు) సిద్ధించిన తర్వాత చిన్న ప్రయోజనం దానంతట ఆదే తొలిగిపోవాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

అమలు కొనసాగిస్తే నష్టపోతారు..

రాష్ట్రపతి ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పుతో కొందరు విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని, మరికొంత మంది నష్టపోతున్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాష్ట్రపతి ఉత్తర్వులు అఖిలభారత స్థాయి సర్వీస్ పోస్టులకు వర్తించని మాదిరిగా ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టం 10డీ, ఈ ఏడాది మార్చి 10వ తేదీన ప్రవేశపెట్టిన రెగ్యులేషన్ 9ఏ ప్రకారం పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య కోర్సులు, సూపర్ స్పెషాలిటీ కోర్సులు అఖిల భారత స్థాయి సర్వీసెస్‌లా మారాయని ధర్మాసనం గుర్తుచేసింది. అందుకని ఆయా కోర్సులకు ఆర్టికల్ 371డీ వర్తించదని స్పష్టం చేసింది. 1974నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను పరిశీలిస్తే.. 'ఒక కోర్సులో అందుబాటులో ఉన్న సీట్లు' అనే విషయాన్ని ప్రధానంగా భావించాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ విధంగా చూస్తే చాలా మంది విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని తెలిపింది. 40 ఏండ్ల క్రితం అమల్లోకి వచ్చిన 371డీని కొనసాగిస్తే తెలంగాణ, ఏపీ విద్యార్థులు దేశంలో లభించే చాలా అవకాశాలు కోల్పోతారని తేల్చిచెప్పింది. 371డీ, రాష్ట్రపతి ఉత్తర్వులు అమలు కొనసాగించాలనే విషయం పెద్ద ప్రశ్నగా ఉద్భవిస్తుందన్న విషయం తమకు తెలుసునని, వీటిపై లోతైన విచారణ చేపట్టి, ఈ వ్యాజ్యాలపై తుది విచారణలో తేలుస్తామని ప్రకటించింది.

తెలంగాణ ప్రాంతం కోసమే నాడు ఆర్టికల్ 371డీ

ఆర్టికల్ 371డీ, రాష్ట్రపతి ఉత్తర్వులపై హైకోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉమ్మడి ఏపీలో ముల్కీ రూల్స్‌లో మార్పు, న్యాయస్థానాల ఉత్తర్వుల నేపథ్యంలో తెలంగాణ ప్రజలు 1969లో ఆందోళన చేపట్టారని ధర్మాసనం పేర్కొంది. తదనంతరం ప్రత్యేక ఆంధ్ర పేరిట ఉద్యమాలతో సిక్స్ పాయింట్ ఫార్ములా ఆధారంగా రెండు ప్రాంతాల మధ్య సయోధ్య చేకూర్చే ప్రయత్నం జరిగిందని తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఆర్టికల్ 371డీ అమల్లోకి వచ్చిందని, దాని ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయని పేర్కొంది. విద్య, ఉద్యోగాల్లో స్థానికులకే 85% అవకాశాలను అవి కల్పించాయని తెలిపింది. మిగితా 15%.. రాష్ట్రంలో ఇతర ప్రాంతం వారికి కేటాయించారని, అంతేకానీ ఇతర రాష్ట్రాలవారికి అవకాశం కల్పించలేదని గుర్తుచేసింది. ఈ విషయంపై ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు కోర్టులకు వెళ్లినా.. ప్రయోజనం లేకుండా పోయిందంటూ పలు కేసుల ఉత్తర్వులను ధర్మాసనం ఉటంకించింది. ఉమ్మడి ఏపీలోని ప్రాంతీయ అసమానతలను తొలిగించడానికి, అన్ని ప్రాంతాల ప్రజలకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి వీటిని తీసుకొచ్చారని పేర్కొంది. కానీ ప్రస్తుతం ఇది తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు, దేశంలోని ఇతర రాష్ట్రాల వారికి అసమానతలను తొలిగించడానికి.. అనే విధంగా మారుతుందని పేర్కొంది. ఈ రక్షణ జాతీయస్థాయికి మార్చడం తగదని ప్రకటించింది. ఒక ఇంటిలో పార్టిషన్ గోడ నిర్మిస్తే, దానిని బెర్లిన్ గోడ స్థాయిలో ప్రహరీ (కంపౌండ్ వాల్)గా మార్చొద్దని పేర్కొంది. జాతీయస్థాయిలో 371డీ వర్తిస్తుందని పార్లమెంట్ ఎప్పుడూ చెప్పలేదని ధర్మాసనం గుర్తుచేసింది.

పట్టాదారు పాస్‌పుస్తకం సరళంగా

అనుభవదారు కాలమ్ ఎత్తి వేయాల్సిందే

బ్యాంకుల్లో మాదిరిగా లావాదేవీలు వెంటనే నమోదు కావాలి

రిజిస్ట్రేషన్ల బాధ్యత తహసీల్దార్లకు

రికార్డుల ప్రక్షాళన పూర్తి కాగానే సమగ్ర భూ సర్వే

అధికారులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భూమి రికార్డుల్లో యజమాని తప్ప మరొకరి పేరు ఉండాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధికారులకు స్పష్టంగా చేశారు. ఈ మేరకు పట్టాదార్ పాస్‌పుస్తకం సరళంగా ఉండేలా మార్చాలని చెప్పారు. భూ రికార్డుల ప్రక్షాళన, సమగ్ర భూ సర్వేపై నిర్వహించిన సమీక్షలో నమూనా పట్టాదార్ పాస్‌పుస్తకాన్ని, పహాణీని అందులోని కాలమ్స్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి లీజు భూములు, అనుభవదారుల కాలమ్‌లు ఎందుకని ప్రశ్నించారు. గ్రామాల్లో డెత్ ఖాతా, నిల్ శాఖల లాంటివి ఉండకూడదన్నారు. రికార్డులన్నీ ప్రక్షాళన జరిగితే 85 శాతం సమస్యలు పరిష్కారమవుతాయని, దీని ఆధారంగా సమగ్ర భూ సర్వే చేస్తే అంతా పక్కాగా ఉంటుందని తెలిపారు. మొదటి దశలో రికార్డుల ప్రక్షాళన జరుగాలని, ఆ తరువాత సమగ్ర భూ సర్వే నిర్వహించాలని, ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సర్వేపై చర్చ సందర్భంగా రిజిస్ట్రేషన్ల శాఖలో పేరుకుపోయిన అవినీతి అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం ఇక నుంచి అన్ని రిజిస్ట్రేషన్లు తహసీల్దార్లే చేయాలని స్పష్టం చేసినట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల మాదిరిగా మండల కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ జరిగితే రైతుల పని మరింత సులువవుతుందని చెప్పారు. వచ్చే జనవరి నుంచే ఈ నూతన విధానం అమలులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అమ్మిన భూ యజమాని పేరును పాస్‌బుక్, రిజిస్టర్ నుంచి తొలిగించి, కొనుక్కున్న భూ యజమాని పేరును వెంటనే నమోదు చేయాలన్నారు. ఇదంతా కూడా పక్కాగా కంప్యూటర్ ద్వారానే జరుగాలని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

కోర్ బ్యాంకింగ్ విధానం అమలు కావాలి

భూమి లావాదేవీలన్నీ బ్యాంకు లావాదేవీల్లా పారదర్శకంగా జరుగాలని ఈ మేరకు ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా కోర్ బ్యాంకింగ్ విధానం అమలు కావాలని చెప్పారు. ఇందుకోసం వెయ్యిమంది ఐటీ నిపుణులను నియమించుకోవాలని చెప్పారు. ఇక నుంచి మండల కార్యాలయాలు భూ బ్యాంకుల్లాగా ఉండాలన్నారు. భూ లావాదేవీల వివరాలన్నీ సంబంధిత వ్యక్తులకు ఫోన్‌లో మెసేజ్ పంపాలని, ఎక్కడైనా సరే రికార్డులను ఆన్‌లైన్‌లో చూసిన వెంటనే తెలిసిపోవాలని, ఈ మేరకు సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలం నాటికి రైతులకు పెట్టుబడి డబ్బులు ఇవ్వాల్సి ఉందని, రికార్డులు పక్కా అయితేనే మనం ఇచ్చే డబ్బులు సంపూర్తిగా వినియోగం అవుతాయని అధికారులకు సీఎం స్పష్టం చేశారు.

మరోసారి.. గాంధీకి గవర్నర్

ఈసీజీ, 2డీఎకో ఇతర రక్తపరీక్షలు చేయించుకున్న నరసింహన్

గాంధీ దవాఖాన: ఇరవై నాలుగు గంటలు గడువకముందే గవర్నర్ నరసింహన్ మరో సారి గాంధీ దవాఖానకు వచ్చారు. గురువారం సాదాసీదాగా అక్కడికి వెళ్లి తన కుడి కాలుకు పరీక్షలు చేయించుకున్నారు. తాను పూర్తిఆరోగ్యంగా ఉన్నానని, ప్రభుత్వ దవాఖానలో రక్తపరీక్షల రిపోర్టులు ఎలా వస్తాయో తెలుసుకునేందుకు ఇక్కడ పరీక్షలు చేయిస్తున్నానని ఆయన తెలిపారు. గురువారం మధ్యాహ్నం 12.30 గంటలప్రాంతంలో గవర్నర్ నరసింహన్ గాంధీ దవాఖానకు రాగానే సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహారావు నేత, పరిపాలనాధికారి డాక్టర్ జయకృష్ణ, ఇతర అధికారులు ఆయనను నాలుగో అంతస్తులోని బయోకెమిస్ట్రీల్యాబ్‌కు తీసుకెళ్లారు. అక్కడ కార్డియాలజీ హెచ్‌వోడీ డాక్టర్ నితిన్‌కాబ్రా, సర్జరీ ప్రొఫెసర్ ఎంవీఎన్ రెడ్డి, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ కొల్లం చంద్రశేఖర్ నేతృత్వంలో గవర్నర్‌కు ఈసీజీ, 2డీఎకో ఇతర రక్తపరీక్షలు నిర్వహించారు. తాను వస్తున్న సమయంలోనే దవాఖానను పరిశుభ్రంగా ఉంచడం కాదని, నిత్యం ఈ ప్రక్రియ ఇలాగే కొనసాగించాలని గవర్నర్ వైద్యాధికారులకు సూచించారు.



గాంధీ దవాఖానలో పరీక్షల అనంతరం బయటకు వస్తున్న గవర్నర్ నరసింహన్

ప్రైవేటు యూనివర్సిటీ బిల్లుపై కసరత్తు

త్వరలో క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశంలో చర్చ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకొచ్చేందుకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కసరత్తు మొదలుపెట్టింది. ఈ ఏడాది చివరినాటికి ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తూ.. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకొచ్చే ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పరిశీలిస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకొచ్చే ప్రైవేటు వర్సిటీలతో రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా వాటిలో నూతన కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చే అంశాలను కూడా పరిశీలిస్తున్నట్టు సమాచారం. ప్రైవేటు వర్సిటీల ఏర్పాటు కోసం డిప్యూటీ సీఎం కడియం ఆధ్వర్యంలో ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ త్వరలో సమావేశం అయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రైవేటు వర్సిటీలలో ఏయే కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలి? ప్రవేశాల విధానం ఎలా ఉండాలి? కోర్సులవారీగా ఫీజులను ఎలా నిర్ణయించాలి? వాటిలో రిజర్వేషన్ల అమలు? వంటి అంశాలపై అధ్యయనం చేస్తున్నట్టు సమాచారం.



లాలూప్రసాద్ యాదవ్ పాట్నాలో తలపెట్టిన మహార్యాలీలో నేను పాల్గొనను. బీఎస్పీ మొదటి నుంచీ లౌకికవాద పార్టీ. అయితే ప్రతిపక్షాలతో నాకు చేదు అనుభవాలున్నాయి. సీట్ల కేటాయింపుపై స్పష్టత వచ్చిన తర్వాతనే వారితో చేతులు కలుపుతాను.


మాయావతి, బీఎస్పీ అధినేత్రి

విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించటంలో అధికార పార్టీ, బీజేపీ ద్రోహం చేశాయి. 'నీట్'తో తమిళనాడు విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. వైద్య విద్యపై విద్యార్థులు పెంచుకున్న ఆశలు అడియాశలయ్యాయి. వచ్చే ఎన్నికల్లో ఈ ఆగ్రహం రుచి చూస్తారు.



ఎంకే స్టాలిన్, డీఎంకే కార్యనిర్వాహక అధ్యక్షుడు

చరిత్రలో నేడు



1609
తాను తయారుచేసిన 'టెలిస్కోప్'ను వెనిస్ పాలకుల ముందు ప్రదర్శించిన గెలీలియో.

1804
ఇంగ్లండ్‌లో మొట్టమొదటి మహిళా జాకీ అలైస్ మైనెల్.





1875
'ఇంగ్లిష్ చానెల్'ను ఈదిన మొదటివ్యక్తిగా రికార్డు సృష్టించిన మాథ్యూ వెబ్.

తమిళ నాడులో వైద్య విద్య చదువగోరే విద్యార్థులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న తీర్పు వారి ఆశలపై నీళ్లు చల్లింది. ప్రభుత్వం కూడా అసెంబ్లీ తీర్మానం ద్వారా తమిళనాడును దేశవ్యాప్త వైద్యవిద్య ప్రవేశ పరీక్ష 'నీట్' నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరింది. రాష్ట్రపతికి కూడా వారి విన్నపాన్ని పంపించారు. ఎట్టకేలకు సుప్రీంకోర్టు 'నీట్'ను అనుసరించే మెడికల్ సీట్లు కేటాయించాలని తీర్పు ఇచ్చింది. దీంతో తమిళ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్న ప్రచారం ఉన్నది. ఇప్పటికైనా తమిళ నాడు ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే విద్యా ప్రమాణాలను మెరుగుపరుచాలి. జాతీయస్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలి.

ది హిందూ

'ట్రిపుల్ తలాఖ్' విషయంలో సుప్రీం కోర్టు తీర్పు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమైంది. అయితే ఇదే ఉమ్మడి పౌర స్మృతికి మొదటి మెట్టుగా భావించ రాదు. మత స్వేచ్ఛ విషయంలో అందరూ సానుకూల దృక్పథంతో ఉండాలి. ముఖ్యంగా రాజకీయ పార్టీలు అవకాశవాద లౌకికత్వాన్ని అనుసరించకుండా లౌకికవాదపు నిజమైన స్ఫూర్తిని అలవర్చుకోవాలి. ఏదేమైనా మోదీ ప్రభుత్వానిది సాహసోపేతమైన నిర్ణయమే. అయితే ప్రజా జీవనంలో వైషమ్యా లు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అందరిది. ఐక్యతే భారతీయత అన్నది చాటాలి.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

నేపాల్ ప్రాధాన్యం

చైనాతో డోక్లామ్ వివాదం రగులుతున్న నేపథ్యంలో నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనకు రావడం, ఒప్పందాలు కుదుర్చుకోవడం హర్షణీయమైన పరిణామం. ఊహించిన రీతిలోనే దేవుబాకు ఘనస్వాగతం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ, దేవుబా మధ్య సమగ్ర చర్చలు సాగడంతో పాటు రెండు దేశాల మధ్య ఎనిమిది ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. సందర్భానుసారం ప్రాంతీయ సంబంధాలు, వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి. దేవుబా ఉన్నతస్థాయి వ్యాపార బృందంతో తరలివచ్చారు కనుక వాణిజ్యం ప్రధానాంశమైంది. సరిహద్దు మీదుగా సాగే రెండు విద్యుత్ లైన్స్‌ను ఇరువురు ప్రధానులు ఉమ్మడిగా ప్రారంభించారు. నేపాల్ సర్వతోముఖాభివృద్ధికి భారత్ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ ఉమ్మడి పత్రికా సమావేశంలో హామీ ఇచ్చారు. నేపాల్ భారత వ్యతిరేక కార్యకలాపాలకు వేదిక కాబోదని నేపాల్ ప్రధాని దేవుబా హామీ ఇచ్చారు. నేపాల్ అభివృద్ధిలో భాగస్వామి కావడం భారత్ అదృష్టమనీ, ఇంధనం, జలవనరులు తదితర రంగాలలో ప్రాజెక్టుల కోసం రెండు దేశాలు ఉమ్మడి కృషి సాగిస్తున్నాయని ప్రధాని మోదీ వివరించారు. నేపాల్‌లో భారత్ చేపట్టే జల విద్యుత్ కేంద్రానికి (అరుణ్ 3) భూమిని సమకూర్చినట్టు వెల్లడించిన దేవుబా, ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఇటీవలి వరకు రెండు దేశాల మధ్య ఉద్రిక్త సంబంధాలే ఉన్నాయి. హటాత్తుగా ఈ ఇచ్చికోవడం, పుచ్చుకోవడం సాగడం వెనుక డోక్లామ్ వివాద నేపథ్యం ఉన్నది. నేపాల్‌తో సత్సంబంధాల విషయంలో భారత్ అప్రమత్తమైందని తెలుస్తూనే ఉన్నది.

డోక్లామ్ వివాదం తలెత్తగానే భూటాన్ యథావిధిగా భారత్ అనుకూల వైఖరి తీసుకున్నది. కానీ నేపాల్ ఇందుకు భిన్నంగా తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. నేపాల్ విదేశాంగ మంత్రి కృష్ణ బహదూర్ మహరా తమ తటస్థ వైఖరిని పదిహేను రోజుల కిందట స్పష్టం చేశారు. '(భారత్– చైనా) సరిహద్దు వివాదంలో నేపాల్‌ను ఈ వైపు లేదా ఆ వైపు లాగడం జరుగదు. భారత్, చైనా శాంతియుతంగా దౌత్య మార్గాల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని నేపాల్ కోరుకుంటున్నది' అని ఆయన వివరించారు. డోక్లామ్ వివాదం తలెత్తిన తరువాత ఢిల్లీలోని చైనా రాయబారి స్వయంగా నేపాల్ రాయబార కార్యాలయానికి వెళ్ళి మంతనాలు జరిపారు. 'నేపాల్ తటస్థ దేశం శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నది' అంటూ ఢిల్లీలోని నేపాల్ రాయబారి దీప్ కుమార్ భారత్ అనుకూల వైఖరి తీసుకోవడం లేదని స్పష్టంగానే చెప్పారు. డోక్లామ్ గొడవ సాగుతుండగానే చైనా ఉప ప్రధాని వాంగ్ యాంగ్ పాకిస్థాన్‌లో స్వాతంత్ర్య వేడుకలకు హాజరై అక్కడి నుంచి నేపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా నేపాల్‌తో ఇంధనంతో పాటు అనేక రంగాలలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే అక్టోబరులో చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ నేపాల్ పర్యటిస్తున్నారు. నేపాల్‌ను తటస్థంగా మార్చడంలో చైనా విజయవంతమైందనేది స్పష్టం. డోక్లామ్ ప్రాంతంలో భారత్‌పై ఎదురు సవాళ్లు విసురుతున్న చైనా తాము కశ్మీర్‌లో, కాలాపానీలో ప్రవేశిస్తే ఎట్లా ఉంటుందని హెచ్చరించింది. డోక్లామ్ చైనా, భారత్, భూటాన్ దేశాల కూడలిలో ఉన్నది. ఇదే విధంగా కశ్మీర్ భారత్, చైనా, పాకిస్థాన్ సరిహద్దులో ఉన్న ప్రాంతం. కాలాపానీ భారత్, చైనా, నేపాల్ కూడలి. చైనా బెదిరింపుల నేపథ్యంలో భారత్‌కు నేపాల్‌తో ఉద్రిక్తతలను సడలించుకోవలసిన తక్షణ అవసరం ఏర్పడ్డది. ఈ నేపథ్యంలోనే దేవుబా భారత్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడ్డది.

నేపాల్‌లో ఎవరు అధికారం చేపట్టినా తమ మొదటి పర్యటనగా భారత్‌ను సందర్శిస్తారు. దేవుబా కూడా మొదటి విదేశీ పర్యటనగా ఢిల్లీలో అడుగు పెట్టారు. కానీ జూన్‌లో అధికారం చేపట్టిన దేవుబా ఢిల్లీ రావడానికి ముందే, నేపాల్‌తో ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకోవడంలో చైనా వేగంగా పావులు కదిపింది. భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తత చైనాకు అనుకూలంగా కలిసివచ్చింది. నేపాల్‌లో మధేసి ఆందోళన మూలంగా 2015 సెప్టెంబరు నుంచి 2016 ఫిబ్రవరి వరకు ఆ దేశానికి భారత్ నుంచి రవాణా సదుపాయాలు నిలిచిపోయాయి. మందులు, వంటగ్యాస్ మొదలుకొని అనేక వస్తువులకు కొరత ఏర్పడటంతో భారత్ వ్యతిరేకత ప్రబలింది.

నేపాల్‌లో ఎవరు అధికారం చేపట్టినా తమ మొదటి పర్యటనగా భారత్‌ను సందర్శిస్తారు. దేవుబా కూడా మొదటి విదేశీ పర్యటనగా ఢిల్లీలో అడుగు పెట్టారు. కానీ జూన్‌లో అధికారం చేపట్టిన దేవుబా ఢిల్లీ రావడానికి ముందే, నేపాల్‌తో ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకోవడంలో చైనా వేగంగా పావులు కదిపింది. భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తత చైనాకు అనుకూలంగా కలిసివచ్చింది. నేపాల్‌లో మధేసి ఆందోళన మూలంగా 2015 సెప్టెంబరు నుంచి 2016 ఫిబ్రవరి వరకు ఆ దేశానికి భారత్ నుంచి రవాణా సదుపాయాలు నిలిచిపోయాయి. మందులు, వంటగ్యాస్ మొదలుకొని అనేక వస్తువులకు కొరత ఏర్పడటంతో భారత్ వ్యతిరేకత ప్రబలింది. పథకం ప్రకారం భారత్ తమపై ఒత్తిడి తెస్తున్నదనే అభిప్రాయం నేపాలీలకు ఏర్పడ్డది. దీనిని చైనా అనుకూలంగా మలుచుకున్నది. పెద్ద ఎత్తున నిత్యావసర వస్తువులు సరఫరా చేసింది. రవాణా కోసం దాదాపు ముప్పై మార్గాలను తెరిచింది. గత ఏడాది నేపాల్‌కు రుణ సహాయం అందించిన దేశాలలో చైనా భారత్‌ను అధిగమించింది. 'వన్ బెల్ట్ వన్ రోడ్' సమావేశాన్ని భారత్ బహిష్కరిస్తే, నేపాల్ మాత్రం హాజరైంది. చైనా ఒక్క నేపాల్‌తోనే కాదు, భారత్ పొరుగు దేశాలన్నిటితోనూ సాన్నిహిత్యం పెంచుకుంటూ తన ప్రాబల్యాన్ని విస్తరించుకుంటున్నది. డోక్లామ్ వివాదం మూలంగా భారత్ అప్రమత్తమై నేపాల్‌తో అతి వేగంగా సత్సంబంధాలు వృద్ధి చేసుకున్నది. కానీ ఇకముందు పొరుగుదేశాలతో ఉద్రిక్తతలు తలెత్తకుండానే జాగ్రత్త పడాలె. చైనాకు ఏ మాత్రం అవకాశం ఇచ్చినా కీలక సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయి.

పండుగ

జైజై గణేశా..

శ్రీగణేశా విఘ్నేశ్వరా వినరావా మా ప్రార్థనా ||2||
మదిల నిన్నెదలిచెదా మరువకుండా గొలిచెదా
మా పూజలందుకొనవా ||2||
ఏ కార్యమైనా చేయుటకు ముందు
నీ స్మరణే జనులంతా చేయుదురయ్యా ||2||
నీ పాద సేవే మా పదముల త్రోవ
మంచి చెడ్డ మాకన్నీ నీవేనయ్యా
పిండి వంటలంటే ప్రీతిగలిగినోడా
శక్తి యుక్తి ముక్తి మాకిచ్చి పోవయో
విద్యాబుద్ధులన్ని మాకు జెప్పరావా
సిద్ధి బుద్ధి నడుమ శ్రీనాథ నీవయో
గజముఖుడా గణనాయకా కరుణించి కాపాడరా ||2||

||మదిల|| ||శ్రీ గణేశా||
శివపార్వతి తనయా శీఘ్రమ్మె వినవా
శ్లోకాలే మా నోట పలికించవా ||2||
నీ కథలే వినినా నీ చరితలు గనినా
చిత్తములో చింతలన్ని తొలగేనయ్యా
అమరలోకవాసా ఆదరించరావా ||2||
భక్తి శ్రద్ధగలిగి నీ భజన జేసెదా
ఎలుకవాహనుడా ఏలుకొనగ రావా
కరములెత్తి నీకు కైదండమందుము ||2||
దివి నుండి భువికొచ్చిన ఉండ్రాళ్ళ ఓ గణేశా
దివి నుండీ భువికొచ్చిన లంబోదరో గణేశా
||మదిల|| ||శ్రీ గణేశా||

- వడిచర్ల సత్యం, 9441350137

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@namasthetelangaana.com Fax-040-23291118

ముక్తసరి



దేవులపల్లి ప్రభాకరరావు

రాజాకాని రాజా

తెలంగాణ ప్రాంతంలో ఇంటింటా చార్మినార్, గోలకొండ చారిత్రక స్థలాల పేర్లు తెలియని వారుంటారేమో, కాని 'రాజా బహద్దూర్' పేరు తెలియనివారు, హైదరాబాద్ ఆబిడ్స్ సమీపంలోని (హనుమాన్ టేకిడీ సమీపంలోని) రెడ్డి హాస్టల్ పేరు వినని వారు ఎవరూ ఉండరంటే అతిశయోక్తి కాదు. దేశమంతటా ఎందరో రాజాబహద్దుర్లు, రాయ్ బహద్దుర్లు ఉన్నారు. కానీ, మన 'రాజాబహద్దూర్' ఒక్కడే ఒక్కడు. ఆయనే రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి. 'రాజాబహద్దూర్' అనగానే ఎవరైనా 'వెంకట్రామారెడ్డి' అంటారు. తెలంగాణలో 'రాజా బహద్దూర్'కు పర్యాయపదం 'వెంకట్రామారెడ్డి'.

'రాజుల్ మత్తులు వారి సేవ నరకప్రాయంబు'.. అని ఒక ప్రాచీన కవి అన్నాడు. బహుశా తిమ్మరుసును దృష్టిలో పెట్టుకొని ఈ మాట అని ఉంటాడు. తిమ్మరుసును మించిన ధీశాలి, పరిపాలనా సమర్థుడు, చాకచక్యం మూర్తీభవించినవాడు మన 'రాజాబహద్దూర్' వెంకట్రామారెడ్డి. అందువల్ల, ఆసఫ్‌జాహీ రాచరిక వ్యవస్థలో, ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ కొలువులో ఉన్నప్పటికి, నిజామ్ నిరంకుశత్వం ఛత్రం కింద విధులు, బాధ్యతలు నిర్వర్తించవలసి వచ్చినప్పటికి, తామరాకుమీద ఆణిముత్యం వలె ఉంటూ అనేక సత్కార్యాలను సాధించి, అపూర్వ మహత్కార్యాలకు పట్టుకొమ్మయి రాజుల సేవ నరకప్రాయం కాదని నిరూపించిన రాజనీతి విశారదుడు రాజాబహద్దూర్. నిరంకుశ పాలనా యంత్రాంగంలో, దయాదాక్షిణ్యాలు అరుదైన రాచరిక వ్యవస్థలో నిష్ణాతుడైన ఉన్నతాధికారిగా తన విధులు, బాధ్యతలు నీతివంతంగా నిర్వహించి అకళంక పరిపాలనా దక్షుడిగా రాణించిన తెలంగాణ మాణిక్యం రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి. అన్నిటికంటే ముఖ్యంగా పేదల పాలిట పెన్నిధి, ప్రగతిశీల శక్తులన్నిటికి పెద్దన్న. ఒక పెండ్లి పందిరిలో, పచ్చ తోరణాల వాకిట్లో, మంత్రోచ్ఛారణల మధ్య రాజాబహద్దూర్‌కు హైదరాబాద్‌లో పేద విద్యార్థుల కోసం ఒక వసతి గృహం ఉండాలన్న ఆలోచన వచ్చింది. ఆయన విద్యాభిలాష, విజ్ఞానపిపాస ఈ అద్భుతమైన ఆలోచనకు స్ఫూర్తినిచ్చాయి, ప్రేరణ కలిగించాయి. ఆ మరుక్షణంలో ఆయన ఆలోచన సంకల్పమైంది. ఆయన సంకల్పంతో, ఇతర దాతలు కొందరికి ఆయన స్వయంగా కలిగించిన ప్రోత్సాహంతో 1917లోనే హైదరాబాద్ నగరంలో రెడ్డి హాస్టల్ స్థాపనకు శంకుస్థాపన జరిగింది. పేరుకు రెడ్డి హాస్టల్ అయినా, గడిచిన వందేండ్లలో తెలంగాణ బాలుర వసతి గృహమై తెలంగాణ లక్షలాది గృహాల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగించింది. కేవలం విద్యార్థుల వసతి గృహంగానే కాకుండా అనేక సామాజిక, సాంస్కృతిక ఉద్యమాలకు, ఉద్యమకారులకు ఆశ్రయమిచ్చిన ఉజ్వల చరిత్ర రెడ్డి హాస్టల్‌ది. అనంతర సంవత్సరాల్లో రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో, వివిధ దేశాల్లో ఉన్నత స్థానాలు పొందినవారు అనేకులు, ప్రముఖులు, ప్రసిద్ధులు, ప్రతిభావంతులు ఆబిడ్స్ రెడ్డి హాస్టల్ గదుల్లో గడిపిన వారు, అక్కడి గ్రంథాలయంలో కూర్చొని చదివినవారు, అక్కడి గ్రౌండ్స్‌లో ఆటలాడిన వారు, అక్కడి డైనింగ్ హాల్లో భోజనం చేసినవారు. ప్రారంభంలో అనేక సంవత్సరాలు రాజా బహద్దూర్ స్వయంగా రెడ్డి హాస్టల్ గౌరవ కార్యదర్శిగా వ్యవహరించారు.

రెడ్డి హాస్టల్‌కు అర్ధ శతాబ్ది పూర్తయి స్వర్ణోత్సవం జరిగినప్పుడు ఒక ప్రత్యేక సంచికను ప్రచురించారు. కొండా మాధవరెడ్డి, డాక్టర్ వెంకటరెడ్డి చొరవతో, వారు చూపిన ఆసక్తితో ఈ ప్రచురణ ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నంలో నేను ఉడుతా భక్తితో భాగస్వామిని కావడం నాకు గర్వకారణం. రాజా బహద్దూర్ జీవిత విశేషాలతో ఆ ప్రత్యేక సంచిక కోసం నన్ను ఒక ఆర్టికల్ రాయమన్నారు. 'ప్రజా బహద్దూర్ వెంకటరామారెడ్డి' నా ఆర్టికల్ శీర్షిక. నిజాం ప్రభుత్వంలో, శాంతిభద్రతలను పరిరక్షించవలసిన పోలీస్ వ్యవస్థలో, విశేషించి నాడు ఎదురులేని ఘనత వహించిన మహా ప్రభువు హుజూర్ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ అత్యంత సన్నిహితుల్లో, విధేయుల్లో ఉన్నతస్థానం ఆక్రమించిన రాజా బహద్దూర్ వెంకట్రామారెడ్డి నిజానికి ప్రజల మనిషి. తెలంగాణ మట్టి ప్రజల మనిషి. ఆయన ద్వారాలు, హృదయ కవాటాలు అన్నివేళలా అన్నివర్గాల ప్రజల కోసం అహర్నిశలు తెరిచి ఉండేవి. సకల జన బాంధవుడు వెంకట్రామారెడ్డి అత్యంత విజ్ఞతతో నిర్దేశించిన మార్గంలో నడిచి హైదరాబాద్ నగరంలోని రెడ్డి హాస్టల్ స్వర్ణోత్సవాలను జేగీయమానంగా జరుపుకొని, అనంతరం మరో అర్ధ శతాబ్దిని పూర్తిచేసుకొని మరింత ఉజ్వల భవిష్యత్తులోకి ఆత్మ విశ్వాసంతో అడుగులు వేస్తున్నది. ఇన్నేండ్ల ఉజ్వల చరిత్రలో రెడ్డి హాస్టల్‌లో సంభవించిన చరిత్రాత్మక సంఘటనలు అనేకం. అవి ఈ సందర్భంగా మహత్తర దృశ్యాలుగా కన్పించడం సహజం. తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ (1969–71) ఉద్యమం ప్రారంభమైనప్పుడు మొదటి ఘట్టం హైదరాబాద్ రెడ్డి హాస్టల్‌లో ఆవిష్కృతమైంది. తెలంగాణ పేరు ఎత్తడానికి భయపడుతున్న ఆ చీకటి రోజుల్లో (నిజాం నిరంకుశ పాలనలోని గస్తీనిషాన్ 53 మరో రూపంలో వికటాట్టహాసం చేస్తున్న ఆ రోజుల్లో) 1969 మార్చి మొదటి వారంలో తెలంగాణ విద్యార్థుల సదస్సు బ్రహ్మాండంగా జరిగింది. రెడ్డి హాస్టల్ ఆవరణంలో విద్యార్థులు, తెలంగాణ వాదులు, తమ స్వరాష్ట్రం తెలంగాణ కోసం తహతహలాడుతున్నవారు వేల సంఖ్యలో నేల ఈనినట్లు వచ్చి రెడ్డి హాస్టల్‌లో విద్యార్థుల తెలంగాణ సదస్సులో పాల్గొన్నారు. జై తెలంగాణ నినాదాలు జగతి నలుమూలలా ప్రతిధ్వనించాయి. ఆ వేదిక నుంచే తెలంగాణ రాష్ట్ర సాధన సమర శంఖారావం ప్రథమంగా వినిపించి తెలంగాణ అన్నివర్గాల ప్రజల మీద అంతకు ముందెన్నడూ లేని ప్రభావం ప్రసరింపజేసింది. 'ఇంకేం తెలంగాణ' అని పెదవి విరిచి నిస్పృహ వ్యక్తం చేసిన వారెందరో నూతనోత్సాహంతో, చిగురించిన ఆశలతో తెలంగాణ కోసం కదం తొక్కడానికి రెడ్డి హాస్టల్ విద్యార్థుల సదస్సు దోహదపడింది. ఆ రోజు ఆ అపూర్వ ఉద్యమ వేదికపై సాహసంతో, చిత్త శుద్ధితో కూర్చున్నది ఒకే ఒక శాసనసభ్యుడు, ఓయూ వైస్ ఛాన్స్‌లర్, మరో నాయకురాలు. నాటి ఆ రెడ్డి హాస్టల్ విద్యార్థి సదస్సు ప్రారంభంలో ఉద్వేగపూరితంగా ఆలపించిన స్వాగత గీతం చరణాలివి 'ఈ వేళ తెలగాణ ఇనుప గొలుసులు తెంచ కదలి వచ్చిన మీకు ఇదియె స్వాగతము, కర్కశ నియంతృత్వ ముష్కర పాలకుల కుటిల నీతుల కూల్చ పటు సాహసమ్ముతొ ఇట జేరవచ్చిన ఈ యువత కంతకు, ఈ జనత కంతకు ఇదియె స్వాగతము..'. అదే వేదికపై నినదించిన మరో గీతం 'మేలుకో తెలగాణ మేలుకో, మేలుకుని నిన్ను నువు ఏలుకో, తరతరాలుగ నీవు దాస్యంలో ఉన్నావు, పరుల పంచన నువ్వు బాధల్లో పడ్డావు, అవమాన భారంతో అణగిపోతున్నావు, కన్నీటి ధారలతో కుమిలిపోతున్నావు..'. ఈ రెండు గీతాలను రాసే అవకాశం నాకు లభించింది. రెడ్డి హాస్టల్ విద్యార్థి సదస్సు నడిరాత్రి వరకు ఆవేశపూరిత ప్రసంగాలతో కొనసాగి ఇచ్చిన పిలుపుతో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అగ్ని పర్వతం వలె విజృంభించింది. 45 ఏండ్ల తర్వాత ఒక మహా నాయకుడు, రాబోతున్నాడని, ఆ స్వాప్నికుడి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తనను తాను ఏలుకుంటుందని ఆరోజు ఊహించలేదు.

1869 ఆగస్టు 22న శ్రావణ బహుళ పాడ్యమి నాడు జన్మించిన తెలంగాణ తేజోమూర్తి వెంకట్రామారెడ్డి 1953 జనవరి 25న పరమపదించారు. సురవరం ప్రతాపరెడ్డి మాటల్లో 'రాజాబహద్దూర్ మొగలాయి మనిషివలె కనబడుదురు. కానీ, నేటి సం స్కారి ప్రముఖుల కంటే నెక్కువ సంస్కారులు..'.

వెంకట్రామారెడ్డి నూరేళ్ల కిందట ఒక శుభ ముహూర్తాన నాటిన మొక్క నూరేళ్లలో ఒక వటవృక్షంగా విస్తరించింది. ఆయన తెలంగాణ ప్రజల్లో జ్ఞాన దీపం వెలిగించి అపూర్వ చైతన్యం కలిగించిన విద్యా కృషీవలుడు, వైతాళికుడు. 'చదువు చెప్పించండి, అన్నీ లభిస్తాయి' అని స్వామి వివేకానందుడు కావించిన ఉద్బోధను అక్షరాల అమలు జరిపింది రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి. హైదరాబాద్ నగరంలో అనేక సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థలకు ఆయన అండగా నిలిచారు. చుట్టూర చీకట్లు కమ్మిన, అజ్ఞానం ఆవరించిన గడ్డు రోజుల్లో హైదరాబాద్ నగరంలో 1901 సెప్టెంబర్ 1న శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపితమైంది. హైదరాబాద్ సంస్థానంలో, తెలంగాణ ప్రాంతంలో మతోన్మాదం చెలరేగి, నిజాం ప్రభుత్వం బలహీనపడినప్పుడు శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం అస్తిత్వానికి ప్రమాదం ఏర్పడింది. ఆ క్లిష్ట పరిస్థితిలో, 1940–1950 వరకు భాషా నిలయం అధ్యక్షులుగా రాజాబహద్దూర్ ఆ సంస్థకు శ్రీరామరక్ష కల్పించారు. భాషా నిలయం కృతజ్ఞతాపూర్వకంగా రానున్న సెప్టెంబర్ 1న రాజాబహద్దూర్ విగ్రహావిష్కరణ జరిపి నీరాజనం ఇవ్వబోతున్నది. ఇది తెలంగాణ సారస్వతలోకం ఆ మహనీయునికి సమర్పిస్తున్న నివాళి.

రాజాబహద్దూర్ నిజాం ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా ఉన్నప్పటికీ ఆత్మాభిమానధనుడు. ఏడవ నిజాం రాజు దర్బారులో ప్రధానమంత్రులైన మహారాజా కిషన్ ప్రసాద్, సర్ అక్బర్ హైదరీ, ఛత్తారీనవాబ్, సర్ మిర్జా ఇస్మాయిల్ కంటే, అలీయావర్‌జంగ్ తదితర ఉన్నతాధికారుల కంటే ఎక్కువ కీర్తి ప్రతిష్ఠలను, ప్రశంసలను ఆయన సంపాదించడం విశేషం. ఏడుగురు ఆసఫ్‌జాహీ రాజుల పాలనలో హైదరాబాద్ నగరం కొత్వాల్ పదవిని, రాచరిక వ్యవస్థలో ఒక ఉన్నత, కీలక స్థానాన్ని పొందిన తెలంగాణ బిడ్డ, హిందూ అధికారి రాజాబహద్దూర్ ఒక్కడే. బాల్యంలో ఉన్నత విద్యల కోసం కన్న కలలు నెరవేరకపోవడంతో వెంకట్రామారెడ్డి తన మేనమామ విలియమ్ వాహబు మిత్రుడి సహాయంతో 1886లో ముదిగల్లు ఠాణా అమీనుగా నియుక్తుడైనాడు. నిజాయితీ, నీతి నియమాలు, నిష్కళంక వ్యక్తిత్వం, నిరాడంబరత్వం, నిష్ఠతో విధుల నిర్వహణ, నిరుపమాన సామర్థ్యం, ప్రజా సేవానిరతి ఆయనకు కొత్వాల్ పదవినేగాక అంతకుమించిన యశస్సును అందించగలిగాయి. అసిస్టెంట్ కొత్వాల్‌గా ఉన్న వెంకట్రామారెడ్డిని ఏడవ నిజాం రాజు చూసీ చూడగానే కొత్వాల్‌గా నియమించాడు. పదమూడేండ్లు ఆయన ఆ ఉన్నత పదవిని ప్రతిభావంతంగా నిర్వహించి మన్ననలు పొందారు. 1921లో ఆయనకు రాజాబహద్దూర్ బిరుదు, 1931లో ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్ (ఓబీఈ) బిరుదు లభించాయి. 1933లో ఆయన పదవీ విరమణ చేశారు. 1926లో ఆయన ఆర్థిక సహాయంతో గోలకొండ పత్రిక స్థాపితమైంది. 1946లో క్యాతూరులో 26వ గ్రంథాలయ మహాసభకు ఆయనే అధ్యక్షుడు. ఆ రోజుల్లోనే సాంఘిక దురాచారాలను గట్టిగా వ్యతిరేకించిన గొప్ప సంఘ సంస్కర్త. 1869 ఆగస్టు 22న శ్రావణ బహుళ పాడ్యమి నాడు జన్మించిన తెలంగాణ తేజోమూర్తి వెంకట్రామారెడ్డి 1953 జనవరి 25న పరమపదించారు. సురవరం ప్రతాపరెడ్డి మాటల్లో 'రాజాబహద్దూర్ మొగలాయి మనిషివలె కనబడుదురు. కానీ, నేటి సం స్కారి ప్రముఖుల కంటే నెక్కువ సంస్కారులు..'.

లంక కేంద్రంగా చైనా కుట్ర

అంతర్జాతీయం



తోట నరసింహారావు

చైనా అనైతికంగా, దొడ్డిదారిన 2040కల్లా ప్రపంచంలో సూపర్ పవర్‌గా ఎదుగాలని ఉబలాట పడుతున్నది. ఎన్ని వక్రమార్గాలు తొక్కాలో అన్ని తొక్కుతున్నది. దీనికోసం హిందూ మహాసముద్ర పరిసర ప్రాంతంలోని అభివృద్ధి చెందుతున్న, వెనుకబడిన పేద దేశాల అవసరాలను ఆసరా చేసుకుంటున్నది. వాటిని ఆదుకునే పేర అప్పులిచ్చి చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నది. అలాగే ప్రపంచవ్యాప్తంగానూ దేశదేశాలతో వర్తక, వాణిజ్యాలను విస్తరించుకునేందుకు 'వన్ బెల్ట్–వన్ రోడ్' పేరుతో కొత్త 'సిల్క్ రూట్'ను నిర్మాణం చేస్తున్నది.

దీనిలో భాగంగా హిందూ మహాసముద్రం, దక్షిణ చైనా సముద్రంపై ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్నది. ఒక అంచనా ప్రకారం ఈ శతాబ్దారంభ కాలం నుంచి చైనా 9000 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆఫ్రికా, ఆసియా, యూరప్ దేశాలకు అప్పులుగా ఇచ్చింది. చైనా తన పెట్టుబడులతో ఆయాదేశాల్లో నిర్మించిన ప్రాజెక్టులేవీ లాభదాయకమైనవి కావు. వాటినుంచి ఆ దేశాలు పెట్టుబడులను, లాభాలను రాబట్టుకోలేవు. దీంతో ఆ దేశాలు చైనాకు అప్పులు చెల్లించలేని స్థితికి దిగజారుతాయి. ఆయా దేశాలు అప్పులు చెల్లించలేని స్థితిలో తమ సార్వభౌమత్వాన్ని కోల్పోయి చైనా అదుపాజ్ఞల్లో ఉండే స్థితికి చేరుకొని దానికి వలసగా మారిపోతున్నాయి. సరిగ్గా ఇదే శ్రీలంక విషయంలో జరుగుతున్నది.

ఒక వ్యూహాత్మక విధానం, దూరదృష్టిలో భాగంగానే చైనా శ్రీలంకకు పెద్ద ఎత్తున సాయం చేస్తున్నది. మిలియన్ డాలర్లతో అనేక పెట్టుబడులు పెడుతూ ప్రాజెక్టులు చేపడుతున్నది. ఈ పెట్టుబడులన్నింటికీ 6.5 శాతం వడ్డీని వసూలు చేస్తున్నది. శ్రీలంకలో తమిళులతో సాగిన అంతర్యుద్ధం తర్వాత 2009 నుంచి అనేక రోడ్లను, ఎయిర్ పోర్టులను, నౌకాశ్రయాలను నిర్మిస్తున్నది. దీంట్లో భాగంగానే నోరొచ్చోలై థర్మల్ పవర్ ప్లాంట్‌ను, మట్టాలా ఎయిర్ పోర్టును, కతునాయకే ఎక్స్‌ప్రెస్‌వే, మొరగకందా ప్రాజెక్టు, దక్షిణాది ఎక్స్‌ప్రెస్‌వే లాంటివాటిని చైనా నిర్మిస్తున్నది. నిజానికి ఈ ప్రాజెక్టులన్నీ శ్రీలంక ప్రభుత్వానికి రాబడి తెచ్చిపెట్టేవి కావు. కాబట్టి అప్పులతో నిర్మించిన ఈ ప్రాజెక్టులతో శ్రీలంక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నది. ఉదాహరణకు హంబన్‌తోట ప్రాజెక్టును చైనా 1.4 బిలియన్ డాలర్లను వెచ్చించి నిర్మించింది. కానీ అదిప్పుడు దేనికీ పనికిరాకుండా పడి ఉన్నది. ఈ నేపథ్యంలో హంబన్‌తోట ప్రాజెక్టులోని 80 శాతం షేర్లను శ్రీలంక ప్రభుత్వం చైనాకు అమ్మకానికి పెట్టింది. ఈ షేర్లను చైనా ప్రభుత్వ ఆధీనంలోని చైనా మర్చెంట్స్ పోర్ట్స్ హోల్డింగ్స్ (సీఎంపీహెచ్) కొనుగోలు చేసింది. ఈ కొనుగోలునంతా చైనా తన అప్పుల చెల్లింపుల కిందనే జమ చేసుకున్నది. అలాగే ఈ ప్రాజెక్టులో భాగంగా 15 వేల ఎకరాల భూమిని 99 ఏండ్లకు లీజుకు తీసుకున్నది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో. అంటే శ్రీలంక చైనాకు అమ్ముడుపోతున్నది.

శ్రీలంకకు అప్పులిచ్చిన దేశాల్లో చైనా అగ్రభాగాన ఉన్నది. ఇప్పటికే చైనా ఎనిమిది బిలియన్ డాలర్లను అప్పుగా ఇచ్చింది. శ్రీలంక వ్యూహాత్మకంగా చాలా కీలక మైన హిందూ మహా సముద్రంలో ఉన్నది. శ్రీలంకపై పట్టుసాధించి ప్రపంచ ఆర్థిక కార్యకలాపాలను శాసించేస్థితికి చేరుకోవాలని చైనా ఎత్తుగడలు వేస్తున్నది. ఈ క్రమంలో చైనా హంబంగ్‌తోట ప్రాజెక్టు రాజకీయార్థిక ప్రాధాన్యంపై కన్నేసింది. హిందూ మహా సముద్ర మధ్యభాగంలో శ్రీలంకలో ఉన్న హంబంగ్‌తోట పోర్టును చైనా కీలకమైనదిగా భావిస్తున్నది. ఈ క్రమం లో చైనా వ్యాపార, వాణిజ్యాలను మాత్రమే చూడటం లేదు, అంతకుమించి రాజకీయార్థిక విషయాలకు, భద్రతకు, ఆధిపత్యానికి, మిలిటరీ కార్యకలాపాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నది. తద్వారా హిందూ మహాసముద్రంపై ఆధిపత్యాన్ని నెరుపాలని చూస్తున్నది. ఈ నేపథ్యంలోనే శ్రీలంకలో పెట్టుబడులు పెడుతున్న ప్రాజెక్టులన్నీ చైనాకు వ్యూహాత్మకంగా ఆర్థికంగా, మిలిటరీపరంగా ఉపయోగపడేవే. ప్రపంచ వాణిజ్యంపై పట్టుకోసం వన్ బెల్ట్ వన్ రోడ్‌ను చేపడుతున్నది.

భారత్ వ్యూహాత్మకంగా అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో సత్సంబంధాలను నెరుపుకొని చైనా ఆధిపత్యాన్ని కట్టడి చేయాలి. భారత్ రక్షణకు, భద్రతకు కావలసిన అన్నిరకాల చర్యలను చేపట్టాలి. వ్యాపార, వాణిజ్య వ్యవహారాలను భారత్ ప్రయోజనాల రీత్యా వ్యూహాత్మకంగా నిర్వహించాలి.

రాజపక్సే ప్రభుత్వం శ్రీలంక జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి చైనా పెట్టుబడులకు ఎర్ర తివాచీ పరిచింది. అవినీతి, కుంభకోణాలకు పాల్పడి ప్రజల శ్రేయస్సును తాకట్టు పెట్టింది. ఫలితంగా చైనాకు ఎనిమిది బిలియన్ డాలర్ల అప్పును చెల్లించలేక తంటాలు పడుతున్నది. ఈ క్రమంలోనే శ్రీలంక అప్పుల ఊబిలో కూరుకుపోయింది.

స్వాతంత్ర్యానికి పూర్వం శ్రీలంక మూడు యూరోపియన్ దేశాల ఏలుబడిలో ఉండేది. ఇప్పుడు చైనా తన పెట్టుబడులతో శ్రీలంకను తన ఆధిపత్యంలోకి తీసుకున్నది. ప్రస్తు త పరిస్థితుల్లో శ్రీలంకపై చైనా ఆధిపత్యం ఒక్క భారత దేశానికే ముప్పు కాదు మొత్తం హిందూ మహా సముద్ర పరిసర దేశాలన్నింటికీ ప్రమాదం ఏర్పడింది. చైనా తన ఆర్థిక విధానాలతో భారత్‌ను దక్షిణాసియాలోనే ఒంటరిని చేయటానికి ప్రయత్నిస్తున్నది. దీనిలో భాగంగానే మయన్మార్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల్లో ఇబ్బడిముబ్బడిగా పెట్టుబడులు పెడుతున్నది. ఇప్పటికే పొరుగు దేశం పాకిస్థాన్‌ను తన గొడుగు కిందికి చైనా తీసుకున్నది. చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ)తో యూరోపియన్ దేశాలతో వ్యాపార, వాణిజ్యాన్ని విస్తరిస్తున్న చైనా మొత్తంగా ప్రపంచ వాణిజ్యంలో ఆధిపత్యం చేసే దిశగా అడుగులు వేస్తున్నది. ఈ మధ్య డోక్లామ్ ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్తతలు కూడా ఈ కారిడార్ నిర్మాణంలో ఏర్పడిందే కావటం గమనార్హం. ఈ క్రమంలో చైనా అనుసరిస్తున్న 'స్ట్రింగ్ ఆఫ్ పెర్ల్స్ పాలసీ' భారత భద్రతకు హానికరమైనదే. అలాగే హంబన్‌తోట పోర్టు హిందూ మహాసముద్ర ప్రాంతంలోని భారత్ ప్రయోజనాలకు భంగకరమైనదే. ఈ నేపథ్యంలో భారత్ వ్యూహాత్మకంగా అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో సత్సంబంధాలను నెరుపుకొని చైనా ఆధిపత్యాన్ని కట్టడి చేయాలి. భారత్ రక్షణకు, భద్రతకు కావలసిన అన్నిరకాల చర్యలను చేపట్టాలి. వ్యాపార, వాణిజ్య వ్యవహారాలను భారత్ ప్రయోజనాల రీత్యా వ్యూహాత్మకంగా నిర్వహించాలి. హిందూ మహా సముద్రంపై మరో దేశ ఆధిపత్యాన్ని అన్నివిధాలా ఎదిరించాలి.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078, Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.

నమస్తే తెలంగాణ




ఫలించిన న్యాయపోరాటం

వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు గురువారం ప్రకటించింది. మాజీ న్యాయమూర్తి మొదలుకొని మాజీ సైన్యాధికారి వరకు పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ చారిత్రక తీర్పును వెలువరించింది. నలుగురు పిటిషనర్లు న్యాయపోరాటంలో కీలకంగా వ్యవహరించారు.

న్యాయస్థానం తలుపు తట్టిన నలుగురు పిటిషనర్లు వీరే..

రిటైర్డ్ జస్టిస్ కేఎస్ పుట్టుస్వామి



కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి. 12 అంకెల ఆధార్ విశిష్ట గుర్తింపు సంఖ్యకు వ్యతిరేకంగా తొలిసారి న్యాయస్థానంలో పిటిషన్ వేసింది జస్టిస్ పుట్టస్వామే. బయోమెట్రిక్ ఆధారిత నంబర్ వ్యక్తిగత గోప్యతను ప్రశ్నార్థకం చేస్తున్నదని, ఆర్టికల్ 21 ప్రసాదించిన జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛాహక్కులకు ఇది విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ముందుగా చర్యలు జరిపి ఉంటే బాగుండేదని, ఆధార్ అనుబంధ సమస్యలన్నీ పరిష్కారమయ్యేవని ఆయన చెప్పారు.

శాంతాసిన్హా



మెగసెసే అవార్డు గ్రహీత. బాలలహక్కుల కార్యకర్త. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యాపకురాలు. జాతీయ బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌గా కూడా ఆమె పనిచేశారు. సంక్షేమ పథకాలకు ఆధార్ సంఖ్యను అనుసంధానించడాన్ని శాంతాసిన్హా సవాల్ చేశారు. పేదలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కును ఇది కాలరాస్తున్నదని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇది చారిత్రక తీర్పు. ఇక ఆధార్ కోరల్లోంచి స్వేచ్ఛగా బయటపడవచ్చు. జీవించడానికి అవసరమైన కనీస వసతులనుంచి పేదలను దూరంచేయకుండా సుప్రీంకోర్టు భరోసా ఇస్తుందని ఆశిస్తున్నా' అని శాంతాసిన్హా స్పందించారు.

అరుణారాయ్



సామాజిక కార్యకర్తగా మారిన మాజీ ఐఏఎస్ అధికారి. పౌరులకు ఆధార్ తప్పనిసరి చేయడాన్ని ఆమె ప్రశ్నించారు. ఆధార్ అనివార్యం చేయడం పౌరస్వేచ్ఛకు, వ్యక్తిగత గోప్యతకు భంగకరంగానే కాక దేశభద్రతకు సవాల్ అని వాదించారు. సబ్సిడీ రేషన్, పెన్షన్, స్కాలర్‌షిప్ వంటి సంక్షేమపథకాలకు ఆధార్‌ని తప్పనిసరి చేయడం ప్రాథమిక హక్కును హరించడమేనని పిటిషన్‌లో పేర్కొన్నారు. పేదలను బలవంతంగా ప్రభుత్వ పథకాలకు దూరం చేసే ఆధార్‌పై సుప్రీంకోర్టు తీర్పు తర్వాతైనా ప్రభుత్వాలు పునరాలోచించాలని అరుణా రాయ్ సూచించారు.

మాజీ సైన్యాధికారి సుధీర్ జీ వొంబట్కేరే



సామాజిక కార్యకర్తగా మారిన మాజీ ఆర్మీ అధికారి. అడిషనల్ డీజీ హోదాలో రిటైరయ్యారు. కూడంకుళం అణువిద్యుత్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా ఉద్యమించారు. ప్రజలపై నిఘాకు, రహస్యాలు తెలుసుకునేందుకు ప్రభుత్వానికి ఆధార్ ఆయుధంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పాన్ నెంబర్‌కు ఆధార్ అనుసంధానించడం చట్టం ముందు అందరూ సమానమేనన్న ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమేనన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో వ్యక్తిగత గోప్యత అనేది ప్రాథమిక హక్కుగా రూఢీ అయ్యిందని ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడిందని సుధీర్ వొంబట్కేరే చెప్పారు.



వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కే

మొదటిపేజీ తరువాయి

ఆర్‌ఎఫ్ నారిమన్, ఏఎం సప్రే, డీవై చంద్రచూడ్, ఎస్‌కే కౌల్, ఎస్ అబ్దుల్ నజీర్ సభ్యులుగా ఉన్నారు. ఈ ధర్మాసనం తీర్పు కేవలం వ్యక్తిగత గోప్యత ప్రాథమ్యానికే పరిమితం. ఆధార్ వ్యక్తిగత గోప్యత హక్కుకు భంగకరమా? అన్నది విడిగా ఐదుగురు సభ్యుల ధర్మాసనం త్వరలో నిర్ణయిస్తుంది. వ్యక్తిగత గోప్యత హక్కుకు రాజ్యాంగ రక్షణ లేదని ఇదివరకు సుప్రీంకోర్టు ఇచ్చిన రెండు తీర్పులను తొమ్మిది మంది న్యాయమూర్తులు ముక్తకంఠంతో తిరస్కరించారు. ఈమేరకు 1950లో ఎంపీ శర్మ కేసులో, 1960లో ఖడక్‌సింగ్ కేసులో వెలువడిన తీర్పులను ధర్మాసనం పక్కనపెట్టింది.

సమాచార పరిరక్షణకు గట్టి చర్యలు

ప్రభుత్వం తాను సేకరించిన సమాచారాన్ని పరిరక్షించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ధర్మాసనం హెచ్చరించింది. వ్యక్తి ప్రయోజనాలకు, రాజ్యానికి ఉండే న్యాయమైన ఆందోళనలకు మధ్య సమతూకం పాటించాలని సూచించింది. రాజ్యం న్యాయబద్ధమైన లక్ష్యాల్లో జాతీయ భద్రత పరిరక్షణ, నేర నిరోధం, దర్యాప్తు, జ్ఞానవిస్తరణ, సంక్షేమ పథకాలు నీరుగారకుండా చూడడం అనేవి ఉంటాయని ధర్మాసనం అంగీకరించింది. తమ తీర్పును రాజ్యాంగాన్ని మార్చడంగా చూడరాదని, పార్లమెంటు పరిధిలోకి వచ్చే రాజ్యాంగ సవరణను తాము చేతుల్లోకి తీసుకోవడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్య, రాజ్యేతర శక్తుల నుంచి సమాచారానికి ఎదురయ్యే ముప్పును తప్పించేందుకు, వ్యక్తిగత గోప్యతను పరిరక్షించేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ధర్మాసనం నొక్కిచెప్పింది. తీర్పులోని కార్యాచరణ భాగాన్ని ప్రధాన న్యాయమూర్తి ఖేహర్ చదివి వినిపించారు. ధర్మాసనంలోని కొందరు న్యాయమూర్తులు విడివిడి తీర్పులను వెలువరించారని ఆయన చెప్పారు.

మనిషితో వస్తుంది.. మనిషితోనే పోతుంది

'వ్యక్తిగత గోప్యత అనేది సహజమైన, అభిమానపాత్రమైన, విడదీయరాని, నిరాకరించడానికి వీల్లేని హక్కు.. మనిషి పుట్టుకతో అది సంక్రమిస్తుంది.. మరణంతో లుప్తమైపోతుంది'.. జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే విడిగా వెలువరించి తీర్పులో పేర్కొన్న మాటలివి. వ్యక్తిగత గోప్యత అనేది రాజ్యాంగం హామీ ఇచ్చే ప్రాథమిక హక్కు అని ఆయన స్పష్టం చేశారు. 'అలాంటి హక్కు లేకుండా ఒకవ్యక్తి గౌరవంతో కూడిన అర్థవంతమైన జీవితం గడుపుతాడనేది అర్థరహితం. అయితే ఈ హక్కు తిరుగులేనిది మాత్రం కాదు. రాజ్యం తన అధికారాల మేరకు సాంఘిక, నైతిక, ప్రజాప్రయోజన కారణాలతో చట్టం పరిధిలో విధించే కొన్ని హేతుబద్ధమైన నియంత్రణలకు అది లోబడి ఉంటుంది' అని న్యాయమూర్తి సాప్రే అభిప్రాయపడ్డారు. 'వ్యక్తిగత గోప్యత అనేది మనిషికి పుట్టుకతో సంక్రమించే సహజమైన హక్కు. ఊపిరి ఉన్నంతవరకు అది మనిషితోనే ఉంటుంది. మనిషి నుంచి దానిని వేరుచేయలేం.. నిరాకరించలేం. వేరే మాటల్లో చెప్పాలంటే మనిషితోనే వస్తుంది..మనిషితోనే పోతుంది' అని ఆయన తన 24 పేజీల తీర్పులో నొక్కిచెప్పారు. 'వ్యక్తిగత గోప్యత హక్కును చట్టంలో నిర్వచించలేదు. అది నిఘంటువుల్లో, కోర్టు తీర్పుల్లో మాత్రమే కనిపిస్తుంది. ఆయా సందర్భాలను బట్టి న్యాయపరమైన భాష్యాలు చెప్పడం జరిగింది' అని ఆయన గుర్తు చేశారు. ఇందులో అత్యంత విఖ్యాతమైన నిర్వచనం 'తన మానాన తాను ఉండే హక్కు' అని జస్టిస్ సప్రే వివరించారు. 'నిజానికి అత్యంత అభిమానపాత్రమైన హక్కుల్లో వ్యక్తిగత గోప్యత ఒకటి. చట్టపాలన కింద మనుగడ సాగించే ప్రతి నాగరిక సమాజం తన పౌరులందరికీ దీనిని దఖలు పరుస్తుంది. లింగ, జాతి, మత, కుల, వర్ణ భేదాలకు అతీతంగా వ్యక్తికి గౌరవాన్ని కల్పించి, కాపాడేందుకు దీనిని గుర్తించాల్సిన నిబద్ధత కలిగి ఉంటుంది' అని ఆయన తెలిపారు. రాజ్యాంగంలోని రెండు అభివ్యక్తీకరణల్లో ఈ హక్కుకు మూలాలున్నాయన్నారు. రాజ్యాంగ పీఠికలోని 'ఆలోచన, భావవ్యక్తీకరణ, నమ్మకం, విశ్వాసం, ఆరాధన హక్కు', 'సమాజం వ్యక్తి గౌరవానికి హామీ ఇవ్వడం' అనే రెండు వ్యక్తీకరణలని ఆయన ఉదహరించారు. వాక్, భావ వ్యక్తీకరణ స్వాతంత్ర్యాన్ని సమకూర్చే 19(1)ఏ, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా సంచరించే హక్కును కల్పించే 19(1)డీ, వ్యక్తిగత స్వేచ్ఛకు హామీ ఇచ్చే 21వ అధికరణాన్ని ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. కేసులో వాదించిన న్యాయవాదులను న్యాయమూర్తి ఏఎం సప్రే ప్రశంసించారు.

21వ అధికరణంలోనే మూలాలు

వ్యక్తిగత గోప్యత అనేది రాజ్యాంగం సూచించే మౌలిక మానవ గౌరవం కిందకు వస్తుందని, 21వ అధికరణంలో తెలిపిన జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ నుంచి అది రక్షితహక్కుగా రూపుదిద్దుకుంటుందని జస్టిస్ డీవై చంద్రచూడ్ విడిగా రాసిన తీర్పులో వ్యాఖ్యానించారు. చీఫ్ జస్టిస్ జేఎస్ ఖేహర్, జస్టిస్‌లు ఆర్‌కే అగర్వాల్, ఎస్‌ఏ నజీర్‌ల తరపున ఆయన ఆ తీర్పును వెలువరించారు. స్వేచ్ఛకు సంబంధించిన ఇతర పార్శ్వాల నుంచి వ్యక్తిగత గోప్యత హక్కు రూపుదిద్దుకుంటుందని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. రాజ్యాంగంలోని మూడవ భాగంలో హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కుల్లో గుర్తించిన మానవ గౌరవంలో దానికి మూలాలున్నాయని వివరించారు. జస్టిస్ బోబడే, జస్టిస్ చలమేశ్వర్ కూడా విడివిడిగా తీర్పులను రాశారు. వైద్యసేవలను నిరాకరించడం లేదా జీవితానికి ముగింపు పలుకడం మహిళల విషయంలో అయితే గర్భస్రావం వంటివి వ్యక్తిగత గోప్యత పరిధిలోకి వస్తాయని జస్టిస్ చలమేశ్వర్ తన తీర్పులో పేర్కొన్నారు.

హేమాహేమీల వాదోపవాదాలు

గత నెలలో మూడువారాల వ్యవధిలో ఆరు రోజులపాటు వ్యక్తిగత గోప్యత కేసులో సుదీర్ఘ వాదోపవాదాలు జరిగాయి. హేమాహేమీలు ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్, అదనపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పిటిషనర్ల తరపున అరవింద్ దాతార్, కపిల్ సిబల్, గోపాల్ సుబ్రమణ్యం, శ్యాందివాన్, ఆనంద్ గ్రోవర్, సీఏ సుందరం, రాకేశ్ ద్వివేది వంటి సీనియర్ న్యాయవాదులు హాజరయ్యారు. ఆధార్ వ్యవస్థ వ్యక్తిగత గోప్యత హక్కుకు భంగం కలిగిస్తున్నదని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని ముగ్గురు సభ్యుల ధర్మాసనం గత జూలై 7న ప్రధాన న్యాయమూర్తికి సిఫారసు చేసింది. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం వ్యక్తిగత గోప్యత రాజ్యాంగ బద్ధతపై విస్తృత ధర్మాసనం వేయాలని జూలై 18న సిఫారసు చేసింది. దీంతో ఇదివరకు ఖడక్‌సింగ్, ఎంపీ శర్మ కేసుల్లో వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు కాదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను సమీక్షించేందుకు ప్రధాన న్యాయమూర్తి తొమ్మిది మంది సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 2న ఈ ధర్మాసనం తన విచారణ పూర్తయిందని, తీర్పును వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. ఈ కేసు విచారణ సందర్భంగా వ్యక్తిగత గోప్యత అనేది అస్పష్టమైన విషయమని, అది ప్రాథమిక హక్కు కిందకు రాదని ప్రభుత్వం వాదించింది. కాగా పిటిషనర్ల తరపు న్యాయవాదులు వ్యక్తిగత గోప్యత పౌరుల సహజాతమైన, విడదీయరాని హక్కు అని వాదించారు. సాంకేతిక చుట్టుముట్టిన ఈ రోజుల్లో వ్యక్తిగోప్యతను కాపాడుకోవడం కత్తిమీద సాములా మారిందని ధర్మాసనం విచారణ సమయంలో వ్యాఖ్యానించింది.

వివిధ రంగాలపై ప్రభావం!

న్యూఢిల్లీ: వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని సుప్రీంకోర్టు తేల్చిచెప్పడంతో ఆ ప్రభావం పలు రంగాలపై ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఆధార్‌తో సహా పలు కార్యక్రమాలను కేంద్రం పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. పలు సంస్థలు, ఏజెన్సీలకు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించడం ఇకపై కష్టతరంకానున్నది. వ్యక్తిగత విషయాల్లో ప్రభుత్వ జోక్యాన్ని కూడా ఈ తీర్పు అడ్డుకోనున్నది.



సంక్షేమ పథకాలు: 100 పైగా ఉన్న సంక్షేమ పథకాలకు ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయ విచారణ ముందు నిలబడవు.



ఇంటర్నెట్: ఫేస్‌బుక్, ట్విట్టర్, గూగుల్ వంటి సామాజిక మాధ్యమాలు వ్యక్తిగత సమాచారాన్ని భద్రపరిచే/ షేర్ చేసే విషయంలో నిబంధనలు కఠినతరం చేయాల్సి ఉంటుంది. 'ఐటీచట్టం-2000' సమాచారానికి రక్షణ కల్పిస్తున్నదే గానీ గోప్యతకు కల్పించడం లేదు.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ పరిస్థితి మారే అవకాశం ఉన్నది.

భద్రత: దర్యాప్తులో భాగంగా వ్యక్తిగత సంభాషణలను సేకరించేందుకు పోలీసులు, భద్రతాసంస్థలు, దర్యాప్తు ఏజెన్సీలకు ఇప్పటివరకు అనుమతి లభిస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం దీనిపై పునరాలోచించుకోవాల్సి ఉంటుంది.

ఆధార్: గత చట్టాల కంటే 'ఆధార్ చట్టం-2016' వ్యక్తిగత గోప్యతకు ఎక్కువ రక్షణ కల్పిస్తున్నా, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ చట్టం ప్రాధాన్యం కోల్పోనున్నది. వ్యక్తిగత సమాచారాన్ని ఏజెన్సీలకు అందించేముందు వ్యక్తుల సమ్మతిని తీసుకోవాలని ఆధార్ చట్టంలో ఉన్నా, సమ్మతి నిబంధనను తిరస్కరించే అధికారం జిల్లా జడ్జిలకు ఉంటుంది. ఇలాంటి మరికొన్ని నిబంధనలను సుప్రీంకోర్టు సమీక్షించనుంది.

ఎవరేమన్నారు?

సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం స్వాగతించింది. ప్రభుత్వ వైఖరిని తీర్పు ధ్రువీకరించింది. ఆమోదయోగ్యమైన ఆంక్షల విధింపునకు అనుమతి ఉన్నది.
– రవిశంకర్ ప్రసాద్, కేంద్ర న్యాయశాఖ మంత్రి

హద్దులేని ఆధిపత్యం, నిఘా ద్వారా సామాన్యుడి జీవితంలోకి తొంగి చూడాలని ప్రయత్నించే శక్తులకు ఎదురుదెబ్బ. **– సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు**

నియంతృత్వ శక్తులకు ఎదురుదెబ్బ. నిఘాతో పౌరులను అణచివేయాలనుకున్న సిద్ధాంతాలను తిరస్కరించింది. **– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు**

ఇది మంచి విధానం. గతతీర్పులను తోసిపుచ్చేందుకు సుప్రీంకోర్టు సంకోచించలేదు. దేశ పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు చాలా ప్రగతిదాయక తీర్పు ఇచ్చింది.
– సోలి సొరాబ్జీ, న్యాయ నిపుణుడు

ప్రభుత్వం ఎటువంటి గూఢచర్యానికి పాల్పడకుండా భారతీయులకు ఇక రక్షణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా. **– ఇందిరా జైసింగ్, సీనియర్ న్యాయవాది**

కేంద్ర వైఖరి అందరినీ తప్పుదారి పట్టించేలా ఉన్నది. **– కపిల్ సిబల్, న్యాయవాది.**

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు ప్రకటించడంతో డిజిటల్ సర్వీసులపై పౌరులకు నమ్మకం పెరుగుతుంది. డిజిటల్ రంగంలో అంతర్జాతీయ వనరులకు భారత్ సురక్షిత కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుంది. భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ప్రగతిపథంలో పయనించేందుకు కీలకంగా మారుతుంది.
– ఆర్. చంద్రశేఖర్, నాస్కామ్ అధ్యక్షుడు

విచారణ సాగిందిలా..

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ కేసుకు సంబంధించి అంతకుముందు అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కేసు విచారణ కూడా శరవేగంగా సాగింది.



తీర్పు వెలువరించిన న్యాయమూర్తులు (ఎడమ నుంచి వరుసగా): జస్టిస్‌లు చలమేశ్వర్, ఎస్ అబ్దుల్ నజీర్, సంజయ్ కిషన్ కౌల్, జేఎస్ ఖేహర్, డీవై చంద్రచూడ్, అభయ్ మనోహర్ సప్రే
వెనక వరుసలో ఎడమ నుంచి .. రోహింటన్ ఫాలి నారీమన్, ఆర్కే అగర్వాల్, ఎస్ఏ బోబ్డే

- **జూలై 7:** వ్యక్తిగత గోప్యతకు 'ఆధార్' భంగకరమంటూ దాఖలైన కేసులన్నింటిని ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారిస్తుందని, రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు విషయాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పరిశీలిస్తారని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది.
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఐదుగురు సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు.
- **జూలై 18:** వ్యక్తిగత గోప్యత అనేది రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కా.. కాదా.. అనే విషయాన్ని నిర్ధారించేందుకు తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని ఐదుగురు సభ్యుల ధర్మాసనం నిర్ణయించింది.
- **జూలై 19:** వ్యక్తిగత గోప్యత అనేది సంపూర్ణ హక్కేమీ కాదని, దాన్ని నియంత్రించవచ్చనే అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యక్తం చేసింది.
- **జూలై 19:** వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు కాదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది.
- **జూలై 26:** కర్ణాటక, పశ్చిమ బెంగాల్, పంజాబ్, పుదుచ్చేరి వంటి బీజేపీ పాలనలో లేని రాష్ర్టాలు వ్యక్తిగత గోప్యతకు అనుకూలంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి.
- వ్యక్తిగత గోప్యత కొన్ని పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కని కేంద్రం కోర్టుకు నివేదించింది.
- **జూలై 27:** వ్యక్తిగత గోప్యత స్వతంత్ర హక్కు కాదని, అదొక భావన మాత్రమేనని మహారాష్ట్ర ప్రభుత్వం వాదనలు వినిపించింది.
- **ఆగస్టు 1:** ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండే ప్రజల వ్యక్తిగత, ప్రైవేటు సమాచారాన్ని రక్షించేందుకు పటిష్ఠమైన మార్గదర్శకాలు ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది.
- **ఆగస్టు 2:** ప్రస్తుత సాంకేతిక యుగంలో వ్యక్తిగత గోప్యత భావనను రక్షించడమనేది ఓడిపోయే యుద్ధంగా తయారైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దీంతోపాటు ఈ కేసు తీర్పును రిజర్వు చేసింది.
- **ఆగస్టు 24:** రాజ్యాంగం ప్రకారం వ్యక్తిగత గోప్యత అనేది ప్రాథమిక హక్కేనని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

ఇతర కేసులపై ప్రభావం

వ్యక్తిగత గోప్యత హక్కుపై సుప్రీంకోర్టు తీర్పు ఇతర కేసులను సైతం ప్రభావితం చేయనున్నది. భారతదేశపు వాట్సప్ వినియోగదారుల వివరాలు ఫేస్‌బుక్‌కూ అందుబాటులో ఉండటం వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనేనని దాఖలైన కేసును తాజా తీర్పు ప్రభావితం చేయనున్నది. స్వలింగ సంపర్కంపై నిషేధం విధిస్తూ గతంలో సుప్రీం ఇచ్చిన తీర్పును సవాలు చేసే అవకాశం ఏర్పడింది.డీఎన్‌ఏ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం 2017 బిల్లును కూడా ప్రభావితం చేసే అవకాశమున్నది. ఓ డీఎన్‌ఏ డాటా బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని, ఫోరెన్సిక్ అవసరాల కోసం ఆ వివరాలను ఉపయోగించుకోవచ్చని సదరు బిల్లు ప్రతిపాదిస్తున్నది.

తండ్రి తీర్పును సరిదిద్దిన జస్టిస్ చంద్రచూడ్!

న్యూఢిల్లీ: వ్యక్తిగత గోప్యత హక్కుపై సుప్రీంకోర్టు గురువారం వెలువరించిన తీర్పులో ఓ అరుదైన పరిణామం చోటు చేసుకున్నది. ఈ తీర్పును ప్రకటించిన ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి గతంలో తన తండ్రి తీర్పును 'లోపభూయిష్టం' అని ప్రకటించారు. 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో, నాటి ప్రభుత్వం పౌరుల ప్రాథమిక హక్కులను రద్దు చేయడాన్ని సమర్థించిన ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనంలో జస్టిస్ వైవీ చంద్రచూడ్ సభ్యునిగా ఉన్నారు. గురువారం వ్యక్తిగత గోప్యత హక్కుపై తీర్పునిచ్చిన 9మంది సభ్యుల ధర్మాసనం 1975నాటి ధర్మాసనం తీర్పును రద్దు చేసింది. ఇందులో జస్టిస్ వైవీ చంద్రచూడ్ కుమారుడు డీవై చంద్రచూడ్ సభ్యుడు.

యుద్ధ వాతావరణం!

- **పంజాబ్, హర్యానాలో హై అలర్ట్**
- **15వేల పారామిలిటరీ దళాల మోహరింపు**
- **రంగంలోకి సైన్యం .. సిర్సాలో కర్ఫ్యూ**
- **నేడు డేరా చీఫ్‌పై కోర్టు తీర్పు**



భటిండాలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు



రాం రహీం అనుచరులతో నిండిన పంచ్‌కుల పార్క్

న్యూఢిల్లీ, ఆగస్టు 24: లైంగిక దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న డేరా సచ్చా సౌదా సంస్థ నాయకుడు గుర్మీత్ రామ్ రహీం సింగ్‌పై కోర్టు తీర్పు శుక్రవారం వెలువడనున్న నేపథ్యంలో పంజాబ్, హర్యానా రాష్ర్టాలు అప్రమత్తమయ్యాయి. డేరాసచ్చా సౌదా ప్రధాన కార్యాలయం ఉన్న పంచ్‌కులకు ఇప్పటికే రెండు లక్షల మందికి పైగా అభిమానులు చేరుకున్నారు. గుర్మీత్ అనుచరులు హింసకు దిగకుండా అదుపు చేసేందుకు ఉభయ రాష్ర్టాలు సన్నద్ధమయ్యాయి. పోలీసులకు అదనంగా ఇప్పటికే 15వేల పారా మిలిటరీ దళాలను మోహరించారు. ఒక్క పంచ్‌కులకే 177 కంపెనీల పారా మిలిటరీ దళాలను కేటాయించారు. సైన్యం కూడా గురువారం రాత్రి పంచ్‌కులకు చేరుకుంది. రెండు రాష్ర్టాల్లోను 72 గంటలపాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేయనున్నారు. సిర్సా పట్టణంతోపాటు మరో మూడు గ్రామాల్లో నిరవధిక కర్ఫ్యూ కొనసాగుతున్నది. పంజాబ్, హర్యానా రాష్ర్టాల్లో శుక్రవారం నాడు అన్ని కార్యాలయాలు, కార్పొరేషన్లు, ఏజెన్సీలు, ప్రభుత్వరంగ సంస్థలు మూతపడనున్నాయి. గురువారం నుంచి నాలుగురోజులపాటు పంజాబ్, హర్యానాలకు వచ్చే 29 రైళ్లను రద్దు చేశారు.

శాంతిని కాపాడండి : గుర్మీత్ పిలుపు

తన అనుచరులు శాంతిని కాపాడాలని డేరాసచ్చాసౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ పిలుపునిచ్చారు. 2002 నాటి లైంగిక దాడి కేసులో శుక్రవారం జరిగే కోర్టు విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని తెలిపారు. మరోవైపు శుక్రవారం నాడు ఈ కేసులో తీర్పు చెప్పనున్న సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జగ్దీప్‌సింగ్‌ను అతని సహచరులు సమర్థుడు, కఠినుడు, నిఖార్సయిన వ్యక్తిగా అభివర్ణించారు.

ఏడు కోట్ల మంది ఉన్నారు.. ఏమైనా జరుగొచ్చు!

కోర్టు తీర్పు నేపథ్యంలో పంచ్‌కులలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రెండు లక్షల మందికి పైగా గుర్మీత్‌సింగ్ భక్తులు బుధవారం రాత్రి నుంచే అక్కడ తిష్ట వేశారు. తాము ఏడు కోట్లమందిమి ఉన్నామని, తమ నాయకుడిని కోర్టు దోషిగా ప్రకటిస్తే 'ఏమైనా జరుగొచ్చు' అని వారిలో పలువురు వ్యాఖ్యానించారు.

100 వెనుకబడిన జిల్లాలపై దృష్టిపెట్టండి

- **ఉన్నతాధికారులకు ప్రధాని మోదీ సూచన**

న్యూఢిల్లీ, ఆగస్టు 24: అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కేంద్రప్రభుత్వంలోని వివిధ శాఖల సంయుక్త కార్యదర్శులు, అదనపు కార్యదర్శులతో మోదీ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ నిర్ణయాలు తీసుకునే ముందు సాధారణ, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సూచించారు. మంచి ఉద్దేశంతో, నిజాయితీతో తీసుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని మోదీ పేర్కొన్నారు. దేశంలో వెనుకబడిన 100 జిల్లాల అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం పుణెలోని భారతీయ ఆగ్రో ఇండస్ట్రీస్ ఫౌండేషన్ స్వర్ణోత్సవ వేడుకలనుద్దేశించి మోదీ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. గ్రామీణ భారతాన్ని అభివృద్ధి చేసేందుకు డిజిటల్ పల్లెలను సృష్టించాలని మోదీ కోరారు.

నేపాల్ అభివృద్ధికి సాయం : మోదీ

నేపాల్ సర్వతోముఖాభివృద్ధికి భారత్ సాయమందిస్తుందని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం భారత్‌కు వచ్చిన నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా గురువారం రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. నేపాల్ తమకు నమ్మకమైన నేస్తమని మోదీ తెలిపారు. భారత వ్యతిరేక శక్తులకు తమ గడ్డపై స్థానం కల్పించబోమని నేపాల్ ప్రధాని దేవ్‌బా స్పష్టంచేశారు. ఈ సందర్భంగా భారత్-నేపాల్ మధ్య ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి. ప్రధాని దేవ్‌బాకు ఇది తొలి విదేశీ పర్యటన.

కేంద్ర క్యాబినెట్‌లో మార్పులు!

మొదటిపేజీ తరువాయి

మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. గుజరాత్, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ర్టాల అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ర్టాలకు చెందిన కొత్తవారికి మంత్రివర్గంలో చోటు కల్పించే అవకాశాలున్నాయి. ఇక జేడీయూ, అన్నాడిఎంకేలకు కూడా స్థానం కల్పించాల్సి ఉన్నందున ఈ రెండు పార్టీలకు రెండు క్యాబినెట్, మూడు సహాయమంత్రి పదవులు కేటాయించవచ్చని అంటున్నారు. ప్రస్తుతం కీలకమైన రక్షణ, పట్టణాభివృద్ధి, పర్యావరణం, సమాచార-ప్రసార మంత్రిత్వశాఖలకు పూర్తిస్థాయి మంత్రులు లేకపోవడంతో ఇతర శాఖల మంత్రులు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఆ రెండు శాఖలపైనే విస్తృతచర్చ

కీలకమైన రక్షణ మంత్రిత్వశాఖ బాధ్యతలను సమర్థుడైన సీనియర్‌కు ఇవ్వాలని ప్రధాని, అమిత్‌షా భావిస్తున్నారు. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీనే పూర్తిస్థాయి రక్షణ మంత్రిగా నియమించి, ఆర్థికశాఖను పీయూష్ గోయల్‌కు అప్పజెప్పాలన్న చర్చ పార్టీలో జరిగింది. నితిన్ గడ్కరీకి ఆర్థికశాఖను అప్పగించాలన్న ఆలోచన కూడా ఉంది. రాజ్యసభ సభ్యుడైన వినయ్ సహస్రబుద్ధేను పూర్తిస్థాయిలో రక్షణమంత్రిగా నియమించాలన్న ప్రతిపాదన కూడా ఉంది.

కల్‌రాజ్ మిశ్రాకు గవర్నర్‌గిరి

ప్రస్తుత మంత్రివర్గంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రి కల్‌రాజ్ మిశ్రాకు ఉద్వాసన పలికి ఏదైనా రాష్ర్టానికి గవర్నర్‌గా పంపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బీహార్ నుంచి జేడీయూకు ఒక క్యాబినెట్, ఒక సహాయమంత్రి పదవిని ఇచ్చే అవకాశం ఉన్నందువల్ల ప్రస్తుతం ఆ రాష్ర్టానికి చెందిన రాధామోహన్‌సింగ్, రాజీవ్ ప్రతాప్‌రూడీ, ఉపేంద్రకుశ్వాహ తదితరుల్లో ఒకరిద్దరికి ఉద్వాసన తప్పకపోవచ్చు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి ఉద్వాసన పలికే అవకాశం ఉంది.

హిమాచల్ సీఎం అభ్యర్థిగా జేపీ నడ్డా?

హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా జేపీ నడ్డాను ప్రకటించి మంత్రివర్గం నుంచి తొలగించే అవకాశం ఉంది. అనురాగ్ ఠాకూర్ కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇక కర్ణాటక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రం నుంచి శోభా కరంద్లాజె, సురేష్ అంగాడీలను మంత్రివర్గంలోకి తీసుకోవచ్చునని తెలుస్తున్నది. అనారోగ్యం రీత్యా సుష్మా స్వరాజ్‌కు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ బాధ్యతలను నిర్వహించడం భారంగా మారిందని అభిప్రాయపడుతున్నందువల్ల ఆమెను కూడా తొలగించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం సహాయ మంత్రిగా ఉన్న మనోజ్‌సిన్హాకు పదోన్నతి కల్పించి రైల్వే మంత్రిత్వశాఖను అప్పగించే అవకాశాలు ఉన్నాయి. పీయూష్ గోయల్, ధర్మేంద్రప్రధాన్‌లకు సైతం క్యాబినెట్ హోదా లభించవచ్చని సమాచారం.

రాబోయే ఎన్నికలపైనే దృష్టి

ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావడం వల్ల సాధారణ ఎన్నికల్లో పార్టీ ఆశించినట్టుగా 350 స్థానాలను గెల్చుకోవడం లక్ష్యంగా మంత్రుల ఎంపిక జరుగుతున్నది. మంత్రివర్గ విస్తరణ మరో మూడు రోజుల్లో జరుగుతుందా లేక సెప్టెంబరు 2, 3 తేదీల్లో జరుగుతుందా అనేది అన్నాడీఎంకే జాబితా అందడంపై ఆధారపడి ఉంది. సెప్టెంబరు 3వ తేదీకల్లా మంత్రివర్గ మార్పులు ఖాయమని బీజేపీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.



వినాయక చవితి శుభాకాంక్షలు

నమస్తే తెలంగాణ

6

హైదరాబాద్

శుక్రవారం 25 ఆగస్టు 2017

మన్నికైన రోడ్లు వేద్దాం

- ఆధునిక టెక్నాలజీని ఉపయోగించండి
- రహదారుల అభివృద్ధిపై సమీక్షలో మంత్రి కే తారకరామారావు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ నగరంలో మన్నికైన రోడ్ల వేద్దామని, ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖల మంత్రి కే తారకరామారావు.. అధికారులను ఆదేశించారు. పాడైన రోడ్లను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించి, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మంత్రి కేటీఆర్ గురువారం ఖైరతాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ)లో మున్సిపల్ వ్యవహారాల శాఖ పరిధిలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో రోడ్ల అభివృద్ధిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మంచిగా పనులను చేసే కాంట్రాక్టర్లకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. సకాలంలో పనులుచేయని కాంట్రాక్టర్లకు జరిమానాలు విధించాలని, అవసరమైతే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని ఆదేశించారు. అనంతరం జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్ల నిర్వహణకు ఏడాది కాలానికి తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేయాలని, రోడ్ల పునరుద్ధరణకు స్వల్ప, మధ్య, దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు బాగా ఇబ్బందికరంగా మారిన ప్రాంతాలను గుర్తించి జాబితాను సిద్ధంచేయాలని, కారణాలను గుర్తించి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లు, టేబుల్ డ్రెయిన్లు, వైట్ టాపింగ్ రోడ్లు, మెకానికల్ స్వీపింగ్ తదితర పనులకు రోడ్ మ్యాప్‌ను సిద్ధంచేయాలని ఆదేశించారు. సహాయ ఇంజినీర్లను హేతుబద్ధీకరించి కనీసం ఒక్కో వార్డుకు ఒకరిని ఇన్‌చార్జిగా నియమించాలని, వారికి రోడ్ల, డ్రైయినేజ్ బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. పనుల కొలతలను ఆన్‌లైన్ రికార్డ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఐటీ విభాగాన్ని కమిషనర్ ఆదేశించారు.



గవర్నర్, సీఎం వినాయకచవితి శుభాకాంక్షలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రజలకు గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. హిందువులకు అత్యంత ప్రముఖమైన ఈ పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారని గవర్నర్ చెప్పారు. చవితి సంబురాల్లో యువత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. విఘ్నాలు తొలగించి తమను విజయపథంలో నడిపించడానికి వినాయకుడికి భక్తులంతా పూజలు నిర్వహిస్తారని చెప్పారు. కష్టాల్లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించాలని వినాయకుడిని ప్రార్థిస్తున్నానని గవర్నర్ తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా కొనసాగాలని, అన్ని పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందాలని సీఎం ఆకాంక్షించారు. మంత్రులు టీ హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి తదితరులు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.25 కోట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.25 కోట్లు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రణాళికాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీపీ ఆచార్య జీవో జారీ చేశారు.

కాంగ్రెస్ నాయకులను నిలదీయండి



- కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకే పెద్దపల్లిలో రభస
- రైతుల ఆత్మహత్యలు కొనసాగాలన్నదే ఆ పార్టీ ఉద్దేశమా?
- నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు కుట్రలుచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను తెలంగాణవాదులు, ప్రజలు, రైతులు నిలదీయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి టీ హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా పెద్దపల్లి సమావేశంలో కాంగ్రెస్ మాజీ మంత్రి శ్రీధర్ బాబు దాదాగిరీని, రౌడీయిజాన్ని ప్రతిపక్ష నేత జానారెడ్డి, శాసనమండలిలో ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ సమర్థించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో సాగునీరందక, వ్యవసాయంలో దిగుబడి రాక రైతుల ఆత్మహత్యలు కొనసాగాలని కాంగ్రెస్ నేతలు కోరుకుంటున్నారా? అని హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అన్నదాతల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేందుకు, తెలంగాణ రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం గ్రీన్‌ట్రిబ్యునల్, కోర్టుల్లో కేసులు వేస్తూ.. మరోవైపు ప్రజాభిప్రాయ సేకరణ (పబ్లిక్ హియరింగ్) ప్రక్రియను సైతం అడ్డుకుంటున్నారని మంత్రి ధ్వజమెత్తారు. ఇప్పటికే 11 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ సజావుగా ముగిసిందని తెలిపారు. అభిప్రాయ సేకరణలో తాము ప్రాజెక్టుకు సానుకూలమని ప్రతి రైతు చెప్పారని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని కోరారని మంత్రి చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలేమనుకుంటున్నారో తెలుసుకోవడమే ముఖ్యమని హరీశ్‌రావు తెలిపారు. రైతులు, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు స్వేచ్ఛగా తమ అభిప్రాయం వ్యక్తంచేసే వాతావరణం ప్రభుత్వం కల్పించినా.. ప్రధాన ప్రతిపక్షం చౌకబారు ప్రచారం కోసమే ఆటంకపరుస్తున్నదని మండిపడ్డారు. పెద్దపల్లి సభలో అభిప్రాయం వ్యక్తంచేసే అవకాశం ఉన్నా.. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు ప్రజాభిప్రాయ సేకరణను భగ్నం చేయడానికి ప్రయత్నించారన్నారు. 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో సభా ప్రాంగణంలోకి వచ్చి ప్రశాంతంగా కొనసాగుతున్న సభను అడ్డుకున్నందునే పోలీసులు అరెస్ట్ చేయాల్సి వచ్చిందని చెప్పారు. సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజాభిప్రాయ సేకరణ రాజకీయం చేయడానికి ప్రయత్నించారని మండిపడ్డారు. తమ అభిప్రాయాన్ని చెప్పాలనుకున్న వారందరికీ అవకాశం కల్పిస్తామని కలెక్టర్ పదేపదే చెప్పినా వినకుండా సభను అడ్డుకున్నారని తెలిపారు. సీపీఐ నాయకులు గుండా మల్లేశ్, కొందరు కాంగ్రెస్ నాయకులు కూడా తమ అభిప్రాయాలను అక్కడ వ్యక్తంచేశారని గుర్తుచేశారు. తెలంగాణ వికాస సమితి, తెలంగాణ జాగృతి, తెలంగాణ ఎన్జీవోలు, రైతు సంఘాలు, వృత్తి సంఘాల వారు విస్తృతంగా పాల్గొని ప్రాజెక్టుకు అనుకూలంగా తమ అభిప్రాయాలను వెల్లడించారని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలో భాగంగానే.. నిబంధనలకు విరుద్ధంగా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్నదని కేంద్ర ప్రభుత్వానికి మర్రి శశిధర్‌రెడ్డి ఫిర్యాదుచేశారని చెప్పారు.

నీరందకుండా చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

- పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్



టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ బాల్క సుమన్. చిత్రంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ సభలో కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్‌బాబు తీరును టీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. రైతులకు నీరందకుండా చేయాలన్నదే కాంగ్రెస్ నాయకుల లక్ష్యంగా కనిపిస్తున్నదని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ విమర్శించారు. గురువారం టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ డౌన్‌డౌన్ అని కాంగ్రెస్ నేతలు నినాదాలు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రుణమాఫీ చేసినందుకా? కోతలు లేకుండా కరెంటు ఇస్తున్నందుకా? ఎందుకు నినాదాలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులను సభకు హాజరైన రైతులు నిలదీశారని ఎంపీ తెలిపారు. తెలంగాణకు వ్యతిరేకంగా వ్యవహరించిన సీపీఎం, టీడీపీ నాయకులతో కలిసిపోయిన కోదండరాం ఎవరి ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారో అర్థమవుతుందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ఏకైక లక్ష్యంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వాతావరణం ఉంది కాబట్టే తమ నియోజకవర్గాల్లో కోదండరాం పర్యటించి తమను దూషించి ఆరోపణలు చేయగలిగారని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు మాట్లాడుతూ ఇక్కడి ప్రయోజనాలను పణంగా పెట్టి, గోదావరి నీళ్లు తెలంగాణకు రాకుండా చేయడానికి ఆంధ్ర నాయకులు ఇచ్చే ప్యాకేజీలకు అలవాటు పడి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేత పొన్నాల లక్ష్మయ్య ప్రాజెక్టుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.



గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కాళేశ్వరం ప్రాజెక్టుకు మద్దతు తెలుపుతూ తీర్మాన పత్రం అందజేస్తున్న రైతులు. చిత్రంలో ఎంపీ నగేశ్ ఉన్నారు.

కాళేశ్వరం కట్టాల్సిందే

- నిర్మల్ జిల్లాలో సబ్బండ వర్ణాల సంపూర్ణ మద్దతు
- ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్రలు
- కుర్చీలు విరగ్గొట్టిన కాంగ్రెస్ నేతలు
- సమర్థంగా తిప్పికొట్టిన రైతులు, నాయకులు

నిర్మల్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:

కాళేశ్వరం కట్టాల్సిందేనని, ఎస్సారెస్పీ నింపాల్సిందేనని నిర్మల్ జిల్లా ప్రజలు ముక్తకంఠంతో ప్రాజెక్టుకు తమ ఆమోదాన్ని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రివర్స్‌పంపింగ్ ద్వారా వరదకాలువతో ఎస్సారెస్పీ నింపడం వల్ల జిల్లా ఆయకట్టుకు మళ్లీ ప్రాణం వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు, ప్యాకేజీ-27, 28పై జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జిల్లా కలెక్టర్ ఇలంబరిది, జాయింట్ కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, పర్యావరణ ఇంజినీర్ భిక్షపతి నేతృత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. జిల్లా రైతులతో పాటు రైతు సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ నగేశ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో పర్యావరణానికి హానికలిగించే పరిస్థితులు లేవన్నారు. పూర్వ ఆదిలాబాద్ జిల్లాకు గోదావరి, పెన్‌గంగ, ప్రాణహిత నదులు సరిహద్దులుగా ఉన్నప్పటికీ సాగునీరు అందలేదన్నారు. 1400 టీఎంసీలు వృథాగా సముద్రం, ఆంధ్ర ప్రాంతానికి వెళ్తున్న ప్రదేశం వద్దనే కాళేశ్వరం నిర్మించి రివర్స్‌పంపింగ్‌తో ఎస్సారెస్పీకి నీరు మళ్లించడం గొప్ప విషయమన్నారు. ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ నిర్మాణ సమయంలో 58 గ్రామాలు ముంపునకు గురయ్యాయన్నారు. ఈ గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలు కూడా పనిచేయడం లేదని ఎస్సారెస్పీలో నీరు నింపితే పాత పథకాలతో పాటు కొత్త పథకాలు పనిచేస్తాయని చెప్పారు. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోవాలని కొందరు చూస్తున్నారని.. తమ ప్రభుత్వం మాత్రం రైతుల గురించి ఆలోచిస్తున్నదన్నారు. గోదావరి, ప్రాణహిత నదుల నీటిని సద్వినియోగం చేసుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కాళేశ్వరం పునర్జీవం పథకంతో తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని రిటైర్డ్ ఎస్ఈ దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయితే రైతులకు ప్రతి ఎకరానికి సాగునీరు అందడమే కాకుండా తాగునీటికి కూడా ఇబ్బంది ఉండదని చెప్పారు. కాళేశ్వరం నీళ్లతో శ్రీరాంసాగర్‌తోపాటు కడెం, సదర్‌మాట్, స్వర్ణ ప్రాజెక్టులు నింపితే జిల్లాలో 50వేల మంది మత్స్యకార్మికులకు ఏడాదంతా చేపలు పెంచుకునేందుకు మంచి అవకాశం దక్కుతుందని గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి యువరాజ్ అభిప్రాయపడ్డారు. ఏమాత్రం పర్యావరణానికి హానీ కలుగకుండా నిర్మించే కాళేశ్వరం పునర్నిర్మాణ పథకం పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని నీటిపారుదల నిపుణులు కే బాగేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖానాపూర్, కడెం, కుభీర్, మామడ, దిలావర్‌పూర్ మండలంలోని పలు గ్రామాలతో పాటు సారంగపూర్, కౌట్ల (బి), జామ్, బోర్గాం, చించోలి (బి), జౌళి గ్రామాల ప్రజలు ప్రాజెక్టుకు పూర్తి మద్దతు తెలుపుతూ తీర్మానాలు చేశారు. ఆ తీర్మాన కాపీలను అధికారులకు అందజేశారు.

ప్రజాభిప్రాయ సేకరణపై విపక్షాల కుతంత్రం

కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకొనేందుకు కుట్రపూరితంగా వచ్చిన కాంగ్రెస్, బీజేపీ నాయకులకు రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఈ సమావేశాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించిన రెండు పార్టీల నాయకులకు చివరికి చేదు అనుభవం మిగిలింది. సమావేశాన్ని ప్రారంభించిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఈప్రాజెక్టు పూర్వాపరాలను, ప్రయోజనాలను వివరించారు. అందరికీ మాట్లాడేందుకు, వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు అవకాశమిస్తామని చెప్పారు. అయితే ఈ సమావేశాన్ని అడ్డుకోవాలనే ముందస్తు వ్యూహంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేర్వేరుగా ర్యాలీగా వచ్చారు. కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ వేదిక వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అందరికీ మాట్లాడే అవకాశమిస్తామని కలెక్టర్ ఇలంబరిది పలుమార్లు సర్దిచెప్పినా పట్టించుకోకుండా నినాదాలు చేశారు. ఒక దశలో కాంగ్రెస్ నాయకులు వేదికవైపు దూసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకొని అందరినీ కూర్చోబెట్టారు. కొందరు రైతులు మాట్లాడుతుండగా మధ్య మధ్యలో నినాదాలు చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో టీఆర్ఎస్ నాయకులు, రైతులు ప్రభుత్వానికి అనుకూలంగా కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైతం కండువాలతో ర్యాలీగా వచ్చి.. కేసీఆర్ డౌన్ డౌన్ అని నినాదాలు చేస్తూ సమావేశ వేదిక వద్దకు దూసుకొచ్చారు. కలెక్టర్ వారికి కూడా సర్ది చెప్పేందుకు ప్రయత్నించారు. కానీ సభను భగ్నం చేయాలన్న వ్యూహంతోనే వారు వచ్చినట్టు కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ నేతలు పదే పదే నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించడంతో కలెక్టర్ వారిని బయటకు పంపాలని పోలీసులకు సూచించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు కుర్చీలు విరగ్గొట్టి ఇష్టమొచ్చినట్లు విసిరేశారు. బీజేపీ నాయకులు తాము చెప్పాల్సింది చెప్పి మధ్యలో నుంచే జారుకున్నారు.

విద్యుత్ సంస్థల్లో 9న ఎన్నికలు

28 ఏండ్ల తర్వాత నిర్వహణ.. సమైక్యరాష్ట్రంలో పట్టించుకోని వలసపాలకులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యుత్‌సంస్థల్లో 28 ఏండ్ల తర్వాత కార్మిక సంఘం ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 9న ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. అదేరోజు ఓట్లను లెక్కిస్తారు. అన్ని డివిజన్ల నుంచి తుది ఫలితాలను సేకరించి సెప్టెంబర్ 16న అధికారికంగా ప్రకటిస్తారు. ఎన్నికల షెడ్యూల్‌ను ఈ నెల 19న విడుదలచేశారు. విద్యుత్‌సంస్థల్లో 17,119 మంది కార్మికులకు మాస్టర్‌రోల్ ప్రకారం ఓటు హక్కు ఉంది. గుర్తింపు కార్మిక సంఘం కోసం నాలుగు విద్యుత్ కార్మిక సంఘాలు పోటీ పడుతున్నాయి. ప్రధానంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(1104), తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం(హెచ్-58), తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(327), తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (ఈ-1535)లు ఎన్నికల బరిలో ఉన్నాయి. యూనియన్ల నాయకులు డివిజన్లవారీగా తిరుగుతూ ప్రచారం ముమ్మరం చేశారు. విద్యుత్ కార్యాలయాలకు ప్రధాన అడ్డాఅయిన మింట్ కాంపౌండ్ వద్ద కార్మికసంఘాలు కటౌట్లు, బ్యానర్లు ఏర్పాటుచేశాయి.

కార్మికుల హక్కును గుర్తించిన తెలంగాణ సర్కారు

రెండేండ్లకు ఒకసారి జరగాల్సిన ఎన్నికలు చివరిసారిగా 1989లో జరిగాయి. సమైక్యరాష్ట్రంలో విద్యుత్ సంస్థల్లో కార్మిక సంఘం ఎన్నికలను నిర్వహించలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ మొదట విద్యుత్ సమస్యపైనే దృష్టి కేంద్రీకరించారు. విద్యుత్ సరఫరాలో ఉన్న హెచ్చుతగ్గులు, అడ్డగోలు కోతల వల్ల రైతులు నష్టపోవడంతోపాటు కార్మికులు ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంటు స్తంభాలపై ప్రాణాలు కోల్పోవడంపై అధ్యయనం చేశారు. కోతలకు చెక్ పెట్టడంతోపాటు అంతరాయాలు లేకుండా 24 గంటల సరఫరాకు శ్రీకారం చుట్టారు. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు లేకపోవడంతో ప్రమాదాలు తగ్గాయి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలు నిర్వహించాలని కార్మికశాఖకు విద్యుత్‌సంస్థలు లేఖ రాశాయి. ఎన్నికల నిర్వహణకు అయ్యేఖర్చును కార్మికశాఖకు విద్యుత్‌సంస్థలు చెల్లించాయి.

నేడు హైదరాబాద్‌కు నేపాల్ ప్రధాని

టీ హబ్‌ను సందర్శించనున్న షేర్ బహదుర్ దేవ్‌బా



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భారత్ పర్యటనలో భాగంగా నేపాల్ ప్రధాని షేర్ బహదుర్ దేవ్‌బా శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు రానున్నారు. గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్, టీ హబ్‌ను సందర్శిస్తారు. అక్కడి యువతతో భేటీ అవుతారు. అనంతరం ఫలక్‌నుమా ప్యాలెస్ చేరుకొని రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌తో సమావేశమవుతారు. ప్రధాని గౌరవార్థం గవర్నర్ ఇచ్చే విందులో దేవ్‌బా పాల్గొంటారు. ఈ నెల 26న ఉదయం తిరుపతికి నేపాల్ ప్రధాని బయలుదేరి వెళ్తారు.

సెప్టెంబర్ 17న టీటీసీ పరీక్ష

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ఈ ఏడాది మే-జూన్‌లో జరిగిన టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ (టీటీసీ) లోయర్‌గ్రేడ్ కోర్సుకు సంబంధించిన థియరీ పరీక్షలను సెప్టెంబర్ 17న నిర్వహించనున్నట్టు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఆర్ సురేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎడ్యుకేషనల్ సైకాలజీ, స్కూల్ అడ్మినిస్ట్రేషన్ పరీక్ష, మధ్యాహ్నం 2గంటల నుంచి 3 వరకు మెథడ్స్ ఆఫ్ టీచింగ్ (జనరల్) పరీక్ష, మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల వరకు మెథడ్స్ ఆఫ్ టీచింగ్ (స్పెషల్) పరీక్ష నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం www.bsetelangana.org అనే వెబ్‌సైట్‌ను సెప్టెంబర్ 8 నుంచి సంప్రదించాలని సూచించారు.

ఏపీ ఐపీఎస్ అధికారిపై వరకట్నం కేసు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఏపీలో పనిచేస్తున్న ఐపీఎస్ సీనియర్ అధికారి సునీల్‌కుమార్‌పై తెలంగాణ సీఐడీలో వరకట్నం కేసు నమోదైంది. సునీల్‌కుమార్, ఆయన భార్య అరుణ మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. పిల్లలు కూడా కొంతకాలంగా సునీల్‌కుమార్ వద్దే ఉంటున్నారు. దంపతులకు సంబంధించిన సివిల్ వివాదం కోర్టు విచారణలో ఉన్నది. ఈ క్రమంలోనే సునీల్‌కుమార్ తనను వేధింపులకు గురిచేస్తున్నారని సీఐడీలో గత నెలలో అరుణ ఫిర్యాదుచేశారు. దీంతో సీఐడీ పోలీసులు సునీల్‌కుమార్‌పై ఐపీసీ 498 ఏ, 506, డీపీ యాక్ట్ 3, 4 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నంద్యాలలో తీవ్ర ఉద్రిక్తత

- వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ
- కత్తిపట్టి నడిరోడ్డుపై వీరంగం సృష్టించిన టీడీపీ నేత



గురువారం నంద్యాలలో రోడ్డుపై కత్తిపట్టుకొని వీరంగం చేస్తున్న టీడీపీ నేత మధు

నంద్యాల: ఉపఎన్నిక పోలింగ్ జరిగి 24 గంటలు గడువకముందే కర్నూలు జిల్లా నంద్యాలలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గురువారం పట్టణంలోని సూరజ్ గ్రాండ్ హోటల్ సమీపంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణ రణరంగాన్ని తలపించింది. వైసీపీ కార్యకర్త భాషా కుటుంబాన్ని పరామర్శించి శిల్పా చక్రపాణిరెడ్డి తిరిగి వస్తుండగా.. టీడీపీ నేత అభిరుచి మధు ఎదురుపడ్డారు. ఈ క్రమంలో మధు కారుపై శిల్పా అనుచరులు రాళ్లదాడి చేశారు. ఈ క్రమంలో మధు గన్‌మెన్ గాలిలోకి కాల్పులు జరిపారు. ఈలోపు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఇరువర్గాలను చెదురగొట్టారు. అనంతరం టీడీపీ నేత అభిరుచి మధు వైసీపీ నేత శిల్పా చక్రపాణిరెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. నడిరోడ్డుపై కత్తిపట్టుకొని వీరంగం సృష్టించారు. పోలీసులు ఆయన నుంచి కత్తి లాక్కొని అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘటనాస్థలానికి చేరుకొని జరిగిన గొడవపై ఆరా తీశారు. బుధవారం సాయంత్రం వరకు ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ మరో గంటలో ముగుస్తుందనగా.. నంద్యాల పట్టణంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే.

శిల్పాపై కేసు నమోదు: తనపై వైసీపీ నేత శిల్పా చక్రపాణిరెడ్డి, ఆయన అనుచరులు హత్యాయత్నానికి పాల్పడ్డారని నంద్యాల రెండో పట్టణపోలీస్‌స్టేషన్‌లో టీడీపీ నేత అభిరుచి మధు ఫిర్యాదుచేశారు. దీంతో శిల్పా చక్రపాణిరెడ్డి సహా మరో ఎనిమిది మంది పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసుశాఖలో అందరికీ సమన్యాయం

పాత పద్ధతులకు స్వస్తి • పదోన్నతులు, సర్వీస్‌రూల్స్‌పై కొనసాగుతున్న కసరత్తు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దశాబ్దాలుగా పోలీసుశాఖలో అమలవుతున్న విధి విధానాలపై ప్రక్షాళన మొదలైంది. కొందరికే మేలుచేస్తున్న పాత పద్ధతులకు స్వస్తి పలికి, అందరికీ సమన్యాయం జరిగేవిధంగా కసరత్తు జరుగుతున్నది. ఏడాదికాలంగా ప్రధానంగా సర్వీస్‌రూల్స్, పదోన్నతుల అంశంపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టిసారించారు. ఈ రెండు అంశాల అధ్యయనానికి ప్రత్యేకంగా రెండు కమిటీలను కూడా ఏర్పాటుచేశారు. కమిటీలు ఇప్పటికే పలుధఫాలు సమావేశమైనా సమస్య ఇంకా కొలిక్కి రాలేదు. పదోన్నతుల పరిష్కారానికి దగ్గరలోనే ఉన్నామని, త్వరలోనే పదోన్నతులు ఉంటాయని, సర్వీస్‌రూల్స్ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రావడం లేదని అంటున్నారు పోలీసు ఉన్నతాధికారులు. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో (2014కు ముందు) పదోన్నతులు, సర్వీస్‌రూల్స్ విధివిధానాల్లో చాలా లొసుగులున్నాయని, పోలీసు అధికారులు, సిబ్బందికి సమన్యాయం లభించలేదనే విమర్శలున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వీటిపై దృష్టిసారించిన డీజీపీ అనురాగ్‌శర్మ అందరికీ సమన్యాయం జరిగేలా దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఈ రెండుఅంశాలపై అధ్యయనానికి వేసిన కమిటీలు ఏడాదిగా పనిచేస్తున్నాయి. పదోన్నతుల అంశంపై అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తున్నాయి. అయినా, పదోన్నతి పొందే వరుసలోఉన్న కొందరు తాము సూచించిన నిబంధనలు రూపొందించాలని, లేనిపక్షంలో కోర్టుకెళ్తామంటున్నారనే ప్రచారం సాగుతున్నది. ఈ క్రమంలో రెండు కమిటీలు ఒక్కోఅంశంపై క్షుణ్ణంగా అధ్యయనం చేయడంతోపాటు ఇబ్బందులు రాకుండా న్యాయసలహాలు తీసుకుంటున్నాయి. సర్వీస్‌రూల్స్ విషయంలో కూడా ఇదే తంతు కొనసాగుతున్నది.

దేశమంతటా ఆన్‌లైన్‌లో విత్తన ధ్రువీకరణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో మాదిరిగానే దేశమంతటా ఆన్‌లైన్ విత్తన ధ్రువీకరణ సేవలు అందించబోతున్నామని, ఈ దిశగా రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ అథారిటీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని వ్యవసాయశాఖ కార్యదర్శి సీ పార్థసారథి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ అథారిటీ ఆరో సాధారణ పాలకమండలి సమావేశం పార్థసారథి అధ్యక్షతన జరిగింది. సంస్థ డైరెక్టర్ డాక్టర్ కేశవులు పాల్గొన్నారు.

మూడుశాఖల్లో పదోన్నతులకు డీపీసీ సమావేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బీసీ సంక్షేమ, హోం, విద్యాశాఖల్లో అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, ముఖ్యకార్యదర్శి అధర్ సిన్హా గురువారం సచివాలయంలో డీపీసీ సమావేశం నిర్వహించారు. మూడుశాఖల్లో 13 మంది పదోన్నతికి అర్హులుగా ఉన్నట్టు కమిటీ నిర్ణయించింది. ఇందులో బీసీ సంక్షేమ శాఖలో ఒక డిప్యూటీ డైరెక్టర్, హోంశాఖలో ఐదుగురు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, జైళ్ల సూపరింటెండెంట్లు ఇద్దరు, జైళ్లశాఖ డిప్యూటీ ఐజీ, నలుగురు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ఉన్నారు.

30న వక్ఫ్‌బోర్డుకు అమెరికన్ అధికారుల బృందం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: అమెరికన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం అధికారులు ఈ నెల 30న తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయాన్ని సందర్శించనున్నారు. రాష్ట్రంలో ముస్లిం పెండ్లిళ్ల సమయంలో తెలంగాణ వక్ఫ్‌బోర్డు పాత్ర, వివాహాల తీరు తదితరాల గురించి తెలుసుకోనున్నట్టు సమాచారం.

నేడు ముంబైకి వెయిటింగ్ జాబితా హజ్ యాత్రికులు

వెయిటింగ్ జాబితాలో హజ్‌యాత్రకు ఎంపికైన రాష్ట్రానికి చెందిన 43 మంది శుక్రవారం ముంబైకి బయలుదేరనున్నారని రాష్ట్ర హజ్ కమిటీ స్పెషల్ ఆఫీసర్ ఎస్ఏ షుకూర్ తెలిపారు. 26న ముంబై నుంచి హజ్‌కు బయలుదేరుతారు.

రాజకీయ జోక్యంతోనే సీపీఎస్ రద్దు: జాక్టో

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు.. రాజకీయ జోక్యంతోనే సాధ్యమవుతుందని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ బీ భుజంగరావు, ఈ రఘునందన్, ఎం చెన్నయ్య, జీ వేణుగోపాలస్వామి చెప్పారు. గురువారం ఎస్టీయూ భవన్‌లో ఏర్పాటుచేసిన జాక్టో సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు.

సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న నిరసనలు: టీటీ జేఏసీ

సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న మధ్యాహ్నం టీచర్లంతా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపాలని పీఆర్టీయూ టీఎస్ తీర్మానించిం ది. గురువారం టీటీ జేఏసీ సమావేశంలో సంఘం అధ్యక్షుడు పీ సరోత్తంరెడ్డి, సభ్యులు చెన్నకేశవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎల్లాల లక్ష్మారెడ్డి, ఎం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మహాగణపతిం భజే..

- నేడు ఖైరతాబాద్ గణేశుడికి గవర్నర్ దంపతుల పూజలు
- 75 అడుగుల కండువా, యజ్ఞోపవీతం సమర్పణ
- నేటి నుంచి దర్శనమివ్వనున్న అనంత మహాగణపతి

ఖైరతాబాద్: ఖైరతాబాద్‌లో కొలువుదీరిన శ్రీ చండీ కుమార అనంత మహాగణపతి శుక్రవారం నుంచి భక్తులకు దర్శనమివ్వనున్నారు. అరవై అడుగుల ఎత్తు, 27 అడుగుల వెడల్పుతో నిర్మించిన ఈ భారీ గణనాథుడికి శుక్రవారం వినాయకచవితి సందర్భంగా ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు. ఉదయం 5 గంటల నుంచే అనంత రూపునికి పూజలు ప్రారంభమవుతాయి. 7 గంటలకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తయారు చేయించిన 75 అడుగుల భారీ చేనేత కండువా, యజ్ఞోపవీతంతో ప్రదర్శన నిర్వహిస్తారు. రాజ్‌దూత్ హోటల్ వద్ద ఈ ప్రదర్శనను హోంశాఖ కార్యదర్శి అనిల్ రాజేంద్ర ప్రారంభిస్తారు. అదే సమయంలో టీసీ కమిషన్ ప్రెసిడెంట్ బీసీ రాములు భారీ గరిక మాలను అలంకరిస్తారు. 7:15 గంటలకు 75 అడుగుల కండువాను వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సీ పార్థసారథి, హెచ్ఎండీఏ కమిషనర్ టీ చిరంజీవులు యజ్ఞోపవీతం (జంధ్యం)ను స్వామివారికి సమర్పిస్తారు. బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వీ శ్రీధర్ మహాగణపతితోపాటు ప్రతిష్ఠించిన మహాశూల శివుడికి యజ్ఞోపవీతం, సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ చేతుల మీదుగా కండువా, కుమారస్వామికి నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే మనోహర్ యజ్ఞోపవీతం, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్ రామచంద్రం కండువా, చండీమాత, మహిషాసురమర్దిని అమ్మవార్లకు జీహెచ్ఎంసీ నార్త్ జోన్ కమిషనర్ జే శంకరయ్య, గాంధీ దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ జీ నరసింహారావు నేత పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. 9:30 గంటలకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి 20 అడుగుల భారీ అగరుబత్తిని వెలిగిస్తారు. 9:45 గంటలకు గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ దంపతులు గణపతి ప్రాంగణానికి చేరుకొని తొలి పూజ, గణపతి హోమం నిర్వహిస్తారు.

కేబీఆర్ ఫ్లైఓవర్లకు గ్రీన్ సిగ్నల్!

అనుమతించిన రాష్ట్ర వన్యప్రాణి మండలి.. నాలుగు వంతెనల నిర్మాణానికి తొలిగిన అడ్డంకులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి ప్రణాళిక(ఎస్ఆర్డీపీ)లో భాగంగా కేబీఆర్ పార్కు చుట్టూ నాలుగు ఫ్లైఓవర్ల నిర్మాణం చేపడుకు రాష్ట్ర వన్యప్రాణి మండలి బుధవారం ఆమోదం తెలిపింది. ప్రతిపాదిత 3-28 మీటర్ల ఎకో సెన్సిటివ్ జోన్‌ను ఉల్లంఘించకుండా నిర్మాణాలు చేపట్టవచ్చని పేర్కొంటూ రాష్ట్ర వన్యప్రాణి మండలి బుధవారం జీహెచ్ఎంసీకి లేఖ రాసింది. ఈ నేపథ్యంలో పనులు చేపట్టేందుకు అనుమతివ్వాలని కోరుతూ అధికారులు మున్సిపల్ వ్యవహారాలశాఖకు లేఖ రాశారు. మరోవైపు ఈ పనులకు న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా కోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పార్కు చుట్టూ ఆరు ఫ్లైఓవర్లు నిర్మించాలని ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి చేసింది. అయితే చెట్లు నరుకాల్సి వస్తుండడంతో ఎకోసెన్సిటివ్ జోన్ అంశం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న పరిధిని 3-28 మీటర్లకు కుదించాలని రాష్ట్ర వన్యప్రాణి మండలి గతంలో కేంద్ర వన్యప్రాణి మండలికి లేఖ రాసింది. పార్కుకు ఇబ్బంది కలుగకుండా రోడ్లకు సమాంతరంగా నిర్మించనున్న నాలుగు ఫ్లైఓవర్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరగా, ఈ అధికారాన్ని రాష్ట్ర మండలికే అప్పగిస్తూ కేంద్ర మండలి నిర్ణయించింది. ఈ మేరకు కేబీఆర్ పార్కు ఎంట్రెన్స్ జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్, అగ్రసేన్ జంక్షన్, జూబ్లీహిల్స్ రోడ్ నం-45 జంక్షన్‌లో నిర్మించనున్న సింగిల్ లెవల్ ఫ్లైఓవర్లకు రాష్ట్ర వన్యప్రాణి మండలి అనుమతి ఇచ్చింది. నవంబర్‌లో నగరంలో అంతర్జాతీయ సదస్సు జరుగనున్నది. ఇప్పుడే పనులు చేపడితే సదస్సుకు వచ్చే వీవీఐపీలకు ఇబ్బంది కలిగే అవకాశమున్నందున నవంబర్ తర్వాతే పనులు చేపట్టనున్నట్లు ఓ అధికారి తెలిపారు.

ఎకో సెన్సిటివ్ ఖరారుకు మరింత సమయం

సాధారణంగా ఎకోసెన్సిటివ్ జోన్ పరిధిని కేంద్ర వన్యప్రాణి మండలి నిర్ణయిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి ఏడాది సమయం పట్టే అవకాశం ఉన్నదని అధికారులు చెప్తున్నారు. ముందుగా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నోటిఫికేషన్ జారీచేసి ప్రజాభిప్రాయం తీసుకోవాలి. ఆ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలి. అక్కడి నుంచి కేంద్రానికి చేరుతుంది. కేంద్ర అటవీ పర్యావరణశాఖ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుంది.



అక్రమాల కట్టడికి పక్కా వ్యూహం

- నిర్మాణాల్లో నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు
- పాత పద్ధతులకు స్వస్తి పలుకుతున్న హెచ్ఎండీఏ
- అన్ని శాఖల సమన్వయంపై దృష్టి

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఆకాశాన్ని తాకే బహుళ అంతస్తుల భవనాలు.. కార్పొరేట్ హంగులతో కళకళలాడే విల్లాలు.. కండ్లు చెదిరే గేటెడ్ కమ్యూనిటీలు.. ఉమ్మడి రాష్ట్రంలో గ్రేటర్ శివారులో ఇష్టారాజ్యంగా వెలిసిన నిర్మాణాలివి. వెతికి చూస్తే ఇందులో సగానికి పైగా అక్రమ నిర్మాణాలే. లోతుగా పరిశీలిస్తే వీటి వెనుక భారీ అవినీతి తంతు ఉన్నట్టు తేలింది. ఇటీవల హెచ్ఎండీఏ కూల్చివేతల ప్రక్రియలో ఈ విషయం తేటతెల్లమైంది. నిజాంపేట బండారి లే అవుట్ మొదలు నగర శివారులోని కోకాపేట, బౌరంపేట విల్లాల వరకు అక్రమ నిర్మాణాలు ఉన్నట్టు స్పష్టమైంది. అక్రమాలపై ఉక్కుపాదం మోపడంతోపాటు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంపొందించేందుకు అనధికారిక భవనాలు, లే అవుట్లపై హెచ్ఎండీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టారు. ఈ క్రమంలో కండ్లు బైర్లు కమ్మే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. స్థానిక అధికారుల అండదండలతో హెచ్ఎండీఏ అనుమతి తీసుకోకుండానే నిర్మాణాలు చేపట్టారని, కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, అంతర్గత రోడ్లు సరిగా లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారని, రోడ్లు, సెట్‌బ్యాక్ తదితర అంశాల్లోనూ కనీస నిబంధనలు పాటించలేదని తేలింది. ఈ నేపథ్యంలో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు అధికారులు పక్కాపుడు చర్యలకు సిద్ధమయ్యారు. ఇప్పుడున్న విధానాలకు స్వస్తి పలుకనున్నారు. ఇకపై జలమండలి, విద్యుత్, రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖ అధికారులను భాగస్వాములను చేస్తూ సరికొత్త కార్యాచరణ రూపొందించారు. అక్రమాలకు పాల్పడినట్టు తేలితే నిర్మాణదారుడితోపాటు, గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లపైనా చర్యలు తీసుకునేలా నిబంధనలు రూపొందిస్తున్నారు.

ప్రభుత్వ శాఖల దిగేకున్న

హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ హైదరాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట, సంగారెడ్డి, మేడ్చల్, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని దాదాపు 60 మండలాలు 864 గ్రామాల్లో 7,257 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నది. నగరానికి చుట్టు పక్కల ఉన్న పంచాయతీలు, మండలాల్లో చాలా సంస్థలు అక్రమ లే అవుట్లు వేసి మోసం చేస్తున్నాయి. అపార్ట్‌మెంట్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అధికారం గ్రామ పంచాయతీకి లేదు. వెయ్యి చదరపు గజాల లోపు ఇండిపెండెంట్ స్థలంలో సొంతంగా ఇల్లు కట్టుకునేవారికి అనుమతి ఇచ్చే అధికారం ఉన్నది. లే అవుట్లు కచ్చితంగా హెచ్ఎండీఏ అనుమతి పొందిన తర్వాతే పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ అనుమతి ఇస్తారు. 2008లో హెచ్ఎండీఏ ఏర్పడినప్పుడు రూపొందించిన నిబంధనల ప్రకారం జీ+2 వరకు మాత్రమే ఇంటి నిర్మాణానికి గ్రామ పంచాయతీ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ సర్పంచ్‌లు, తాజా, మాజీ కార్యదర్శులు కొందరు లంచాలు దండుకుంటూ పాత తేదీలతో అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇవేవీ అధికారికంగా రికార్డుల్లోకి ఎక్కడం లేదు. జీహెచ్ఎంసీకి ఆనుకొని ఉన్న గ్రామ పంచాయతీల్లో ఈ తరహా దందా నడుస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వీటి కట్టడికి హెచ్ఎండీఏ సరికొత్త చర్యలకు ఉపక్రమించింది. హెచ్ఎండీఏ అనుమతి లేకుండా వెలుస్తున్న నిర్మాణాలపై ఉక్కుపాదం మోపడంతోపాటు, అక్రమ నిర్మాణం చేపట్టాలంటేనే భయం పుట్టేలా కమిషనర్ చిరంజీవులు, డైరెక్టర్ పురుషోత్తంరెడ్డి కార్యాచరణను రూపొందిస్తున్నారు. దీని ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమమని తేలితే నిర్మాణదారుడికి వెంటనే నోటీసులు జారీ చేస్తారు. హెచ్ఎండీఏ వెబ్‌సైట్‌లో నోటీసుల వివరాలను పొందుపరుస్తారు. తర్వాత ఆ అక్రమ నిర్మాణానికి కరెంట్ సరఫరా, నీటి సరఫరాను నిలిపివేస్తారు. ఈ మేరకు సంబంధిత శాఖలను సైతం అప్రమత్తం చేశారు. ఒకవేళ లే అవుట్‌లో నిబంధనల ఉల్లంఘనలు జరిగితే అందులో ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరుపవద్దని రిజిస్ట్రేషన్ శాఖను కోరుతారు. ఇతర జిల్లాల పరిధిలోకి వచ్చే చోట జిల్లా ముఖ్య అధికారి (డీపీవో)ని భాగస్వామిగా చేయనున్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



ప్రణాళికాబద్ధమైన నగరాన్ని తీర్చిదిద్దే క్రమంలో హెచ్ఎండీఏ అనుమతి పొందిన స్థలంలో మాత్రమే నిర్మాణాలు జరుగాలన్నది మా ఉద్దేశం. ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకొని, నిబంధనల మేరకు భవనాలు నిర్మించేలా చూస్తున్నాం. అక్రమాలకు పాల్పడినట్టు తేలితే నిర్మాణదారుడితోపాటు, గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లపైనా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.

- చిరంజీవులు, కమిషనర్



ఢిల్లీలోని పీఎంవోలో మినీ జెట్టింగ్ యంత్రాల పనితీరును వివరిస్తున్న జలమండలి ఎండీ దానకిశోర్

మినీ జెట్టింగ్‌ల వినియోగం భేష్

- 'స్వచ్ఛ' యంత్రాలకు పీఎంవో కితాబు
- హైదరాబాద్ జలమండలి పనితీరుపై సంతృప్తి


హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా సీవరేజీ నిర్వహణ కోసం జలమండలి చేపట్టిన మానవ రహిత పారిశుద్ధ్య పనులపై ప్రధానమంత్రి కార్యాలయ అధికారులు సంతృప్తి వ్యక్తంచేశారు. ఇరుకైన వీధుల్లో కూడా సివరేజీ క్లీనింగ్‌ను సులభతరం చేయడమే కాకుండా కార్మికుల భద్రతకు పూర్తి భరోసానిస్తూ ప్రవేశపెట్టిన మినీ ఎయిర్‌టెక్(జెట్టింగ్) యంత్రాల వినియోగం భేషంటూ కితాబిచ్చారు. మినీ జెట్టింగ్ యంత్రాల వినియోగం పట్ల ఆకర్షితులైన పీఎంవో అధికారులు వీటి పనితీరును తెలుసుకునేందుకు హైదరాబాద్ జలమండలి ఎండీ దానకిశోర్‌ను ఢిల్లీకి ఆహ్వానించారు. గురువారం ఢిల్లీలోని పీఎంవో అధికారులను ఎండీ దానకిశోర్ కలిసి మినీ జెట్టింగ్ తీరుతెన్నులు, ప్రజాసమస్యల పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మినీ జెట్టింగ్ యంత్రాలను వినియోగించడం ద్వారా చాలా వరకు ఫిర్యాదులు తగ్గుముఖం పట్టినట్టు ఎండీ వివరించారు. ఇరుకైన వీధుల్లో సైతం మురుగునీటి పైపులైన్‌ను శుభ్రం చేస్తున్నట్టు వివరించారు. తద్వారా డ్రైనేజీలు ఉప్పొంగడం వంటి సమస్యలు చాలా వరకు తగ్గాయన్నారు. మినీ జెట్టింగ్ యంత్రాల రాకతో కార్మికులు మ్యాన్‌హోళ్లలోకి దిగకుండా అరికట్టామని, మినీ జెట్టింగ్ యంత్రాలు వినియోగించకముందు నెలకు 15,414 ఫిర్యాదులు రాగా, మినీ జెట్టింగ్‌లను ప్రవేశపెట్టిన తర్వాత 11,744 ఫిర్యాదులు వస్తున్నట్టు తెలిపారు. వాణిజ్య సముదాయాల్లో సిల్ట్ చాంబర్ల నిర్మాణం, డ్రైనేజీలో ఎలాంటి చెత్త రాకుండా నివారణ, పారిశుద్ధ్య పనులు చేపట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్మికులకు శిక్షణ ఇచ్చామన్నారు. జలమండలి సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నప్పుడు వారి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి జల్‌యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. కార్యక్రమంలో కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి డీకే మిశ్రా, కమిషనర్ సమీర్‌శర్మ, పీఎంవో కార్యాలయ సీనియర్ అధికారి దేబా శ్రీముఖర్జీ, గురుగావ్, ఘజియాబాద్, ఫరీదాబాద్ మున్సిపల్ కమిషనర్లు, జలమండలి టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ పీఎస్ సూర్యనారాయణ, రెవెన్యూ డైరెక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఢిల్లీ జల్‌బోర్డ్ అధికారులు పాల్గొన్నారు.

హైటెక్‌సిటీ సమీపంలో ఆర్‌యూబీ

410 మీటర్ల పొడవు, నాలుగు లేన్లతో బ్రిడ్జి నిర్మాణం


నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం..కూకట్‌పల్లి-హైటెక్‌సిటీ మధ్య తీరనున్న ట్రాఫిక్ సమస్య

కొండాపూర్: నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న ప్రణాళికలతో ముందుకెళ్తున్నది. రోడ్ల విస్తరణ, యూ టర్న్‌ల తొలగింపు, సిగ్నల్ ఫ్రీ రోడ్లు.. ఇలా సరికొత్త ఆలోచనలతో ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నది. నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ కేంద్రాలతో పాటు వ్యాపార సముదాయాలు అధికంగా ఉన్న మాదాపూర్, హైటెక్‌సిటీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. ఇక్కడికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండడంతో మాదాపూర్ ఐటీ కేంద్రాలకు చేరుకునే అన్ని రోడ్లలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. కూకట్‌పల్లి, మూసాపేట్, హఫీజ్‌పేట్‌ల నుంచి హైటెక్‌సిటీకి వచ్చే ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉన్నది. హైటెక్‌సిటీ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ), రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) ఇరుకుగా ఉండడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. దీనిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్‌యూబీ నిర్మాణానికి ప్రతిపాదించగా, రైల్వేశాఖ ఆమోదించింది.



హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ సమీపంలో నిర్మించనున్న ఆర్‌యూబీ నమూనా చిత్రం

మూడు నెలల్లో పనులు ప్రారంభం



ఆర్‌యూబీకి సంబంధించిన జనరల్ అలైన్‌మెంట్ డ్రాయింగ్‌ను రైల్వే శాఖకు పంపగా, ఆమోదం లభించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డిపాజిట్‌గా రూ.28 లక్షలు చెల్లించాం. ఆర్‌యూబీకి త్వరలో టెండర్లు పిలుస్తాం. రానున్న మూడు నెలల వ్యవధిలో నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

- రవీందర్, ప్రాజెక్ట్ ఈఈ

రూ.43.5 కోట్ల వ్యయం

హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ సమీపంలో ఇప్పటికే ఉన్న రెండు చిన్న ఆర్‌యూబీల మధ్య భాగంలో కొత్తగా ఆర్‌యూబీ నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. రూ.43.5 కోట్లతో 400 మీటర్ల పొడవు, 18 మీటర్ల వెడల్పుతో నాలుగు లేన్లుగా దీనిని నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పటికే రైల్వే శాఖకు డెంటేజ్ చార్జీల కింద రూ.28 లక్షలను డిపాజిట్ చేశారు. ఆర్‌యూబీ నిర్మాణంలో రైల్వేట్రాక్ పైభాగంలో 40మీటర్ల పనులను రైల్వేశాఖనే పూర్తి చేస్తుంది. ఈ నిర్మాణానికి రూ.14.5 కోట్లను రైల్వేశాఖకు అందించనున్నారు. మిగతా 370 మీటర్ల పనులను జీహెచ్ఎంసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. మరో రెండు మూడు నెలల్లో ఆర్‌యూబీ నిర్మాణ పనులకు టెండర్లు పిలువనున్నట్టు ఓ అధికారి తెలిపారు.

ట్రాఫిక్ చిక్కులు తీరినట్టే

ఐటీ ఉద్యోగులు కూకట్‌పల్లి, నిజాంపేట్, ప్రగతినగర్, మూసాపేట్, బాలానగర్, జేఎన్టీయూ, మియాపూర్, గంగారం, హఫీజ్‌పేట్, చందానగర్ ప్రాంతాల్లో అధికంగా నివసిస్తున్నారు. వీరంతా ఐటీ కారిడార్‌లోని తమ కార్యాలయాలకు వెళ్లాలంటే హైటెక్‌సిటీ రైల్వే స్టేషన్ దగ్గరున్న ఇరుకైన ఆర్‌యూబీలతో పాటు ఆర్‌వోబీ నుంచి ప్రయాణించాల్సిందే. అన్ని ప్రాంతాల నుంచి ఉద్యోగులు ఏకకాలంలో అక్కడికి చేరుతుండడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. గంటల తరబడి ట్రాఫిక్‌లోనే ఇరుక్కుపోతున్నారు. కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌యూబీ అందుబాటులోకి వస్తే ఈ సమస్య తీరుతుంది.

ఎల్లుండి నుంచి జాతీయ ఉద్యాన ప్రదర్శన

- 31 వరకు హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లో నిర్వహణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారిగా ఐదురోజులపాటు 'తెలంగాణ ఉద్యాన మహోత్సవం-2017' నిర్వహణకు హైదరాబాద్ ముస్తాబైంది. పండ్లు, కూరగాయలు, పూలసాగులో ఆధునిక పోకడలు, సాంకేతిక పద్ధతుల వినియోగం, విలువ జోడింపు, మార్కెటింగ్ అంశాలపై రైతులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, నగరవాసులకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శన దోహదం చేయనున్నది. నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించనున్న ఉద్యాన మహోత్సవం-2017ను వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రారంభించనున్నారు. ఐదురోజులపాటు జరిగే ఈ ప్రదర్శన ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుంది. ఇందులో ఉద్యానశాఖ 110 స్టాళ్లను ఏర్పాటుచేస్తున్నది. హరిత తెలంగాణ, ఆదాయం రెట్టింపుపై రైతులకు అవగాహన కల్పించడమే ఉద్యాన మహోత్సవం ఉద్దేశమని ఉద్యానశాఖ కమిషనర్ ఎల్ వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. రకరకాల పూలు, పండ్లు, కూరగాయలతో పాటు ఆపిల్‌బెర్రీ వంటి కొత్త పంటల సాగు విధానాలు, కొత్త టెక్నాలజీని ప్రదర్శనకు ఉంచుతున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉద్యానపంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం పాలీహౌస్ సాగుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 95 శాతం సబ్సిడీ అందిస్తున్నట్టు చెప్పారు. ఉద్యానసాగులో సూక్ష్మసేద్యానికి ప్రాధాన్యం కల్పిస్తూ 100 శాతం సబ్సిడీతో ఎస్సీ, ఎస్టీ రైతులకు స్ప్రింక్లర్లు అందిస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం నాబార్డ్ ద్వారా రూ.827 కోట్లు తొలివిడుత ప్రాజెక్టు నిర్వహణకు ఖర్చు చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో 6.36 లక్షల హెక్టార్లలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పూలతోటలు సాగవుతున్నట్టు చెప్పారు.



దుబాయ్ షేక్‌ల వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ పద్మజ

పెండ్లి పేరుతో మోసం.. ఇద్దరు దుబాయ్ షేక్‌ల రిమాండ్

రాజేంద్రనగర్: పెండ్లి పేరుతో మహిళలు, యువతులను మోసం చేస్తున్న ఇద్దరు షేక్‌లతోపాటు ఓ బ్రోకర్, పెండ్లి చేసిన వ్యక్తిని నగరంలోని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లి ఠాణాలో శంషాబాద్ జోన్ డీసీపీ పీవీ పద్మజ వివరాలు వెల్లడించారు. దుబాయ్‌కి చెందిన సలీం ఓబేద్ సయిద్ షమలన్ అజీబ్(52), అతని సోదరుడు ఇబ్రహీం ఓబేద్ సయిద్ షమలన్ అజీబ్(48) భారత్‌కు చెందిన మహిళలు, యువతులను పెండ్లి చేసుకొని దుబాయ్‌కి తీసుకెళ్లాలని పథకం వేశారు. ఈ మేరకు పేద కుటుంబాలను టార్గెట్ చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్ పాతబస్తీ సమీపంలోని బండ్లగూడ అన్మోల్ గార్డెన్ ప్రాంతానికి చెందిన మ్యారేజ్ బ్రోకర్ మహ్మద్ షఫీ(51)ని ఈనెల 10న సంప్రదించారు. మైలార్‌దేవ్‌పల్లి అక్బర్‌హిల్స్‌కు చెందిన మహ్మద్ ఖలీం కూతురు నాజియా బేగం(30) భర్తను కోల్పోవడంతో మరో పెండ్లికి సిద్ధంగా ఉన్నదని తెలుసుకొన్న బ్రోకర్ మహ్మద్ షఫీ.. ఈ విషయాన్ని దుబాయ్ షేక్ సలీంకు చెప్పి ఆమెను చూపించాడు. ఇద్దరి మధ్య ఒప్పందం కుదురడంతో నాజియా బేగంకు రూ.40వేలు, మ్యారేజ్ బ్రోకర్‌కు రూ.30 వేలు ఇచ్చేలా మాట్లాడుకున్నారు. మ్యారేజ్ బ్రోకర్ మహ్మద్ షఫీ వెంటనే నాజియా బేగం తండ్రి మహ్మద్ ఖలీంతో కలిసి పహాడీషరీఫ్ ఎర్రకుంట ప్రాంతానికి చెందిన ఖాజీ (పెండ్లి చేసే వ్యక్తి)ని సంప్రదించి ఈ నెల 16న దుబాయ్ షేక్ సలీంకు నాజియాబేగంకు పెండ్లి చేశారు. తర్వాత దంపతులు హైదరాబాద్‌లోనే ఓ ఇంటిని అద్దెకు తీసుకొని ఉంటున్నారు. సలీం ఈ విషయాన్ని తన సోదరుడైన ఇబ్రహీంకు చెప్పి హైదరాబాద్‌కు రమ్మన్నాడు. అయితే మైనర్ బాలికలుంటేనే తాను పెండ్లి చేసుకుంటానని ఇబ్రహీం చెప్పాడు. ఈ విషయాన్ని మ్యారేజ్ బ్రోకర్‌కు చెప్పడంతో కొందరు బాలికల ఫొటోలను ఇంటర్‌నెట్ ద్వారా పంపించాడు. దీంతో ఇబ్రహీం ఆ బాలికలను చూసుకునేందుకు ఇటీవలే హైదరాబాద్ వచ్చాడు. ఇదే సమయంలో కొందరు దుబాయ్ షేక్‌లు పెండ్లి పేరుతో బాలికలను తీసుకెళ్లేందుకు నగరానికి వచ్చారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి దుబాయ్ షేక్‌లు సలీం, ఇబ్రహీం, మ్యారేజ్ బ్రోకర్ మహ్మద్ షఫీ, ఖాజీ (పెండ్లి చేసిన వ్యక్తి) మహ్మద్ హబీబ్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. పేద మహిళలు, మైనర్ బాలికలను పెండ్లి పేరుతో దుబాయ్ తీసుకెళ్లి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని విచారణలో గుర్తించినట్టు డీసీపీ తెలిపారు. సమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్, ఎస్సై నాగాచారి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఓబీసీ క్యాటగిరీలో ఉప వర్గీకరణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ తెలిపారు. ఈ విధానం ఇప్పటికే తెలంగాణలో అమలవుతున్నదన్నారు. ఈ నిర్ణయంతో బీసీల్లోని అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని గురువారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. క్రీమీలేయర్ పరిధిని రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచడాన్ని ఆయన స్వాగతించారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

ఫుడ్ఇన్‌స్పెక్టర్ బాపూజీకి మరిన్ని అక్రమాస్తులు!

- అవసరమైతే కస్టడీకి తీసుకుంటాం: ఏసీబీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆదాయానికి మించి ఆస్తులు ఉన్న కేసులో అరెస్టయిన ఆదిలాబాద్ ఫుడ్ఇన్‌స్పెక్టర్ బాపూజీ వద్ద మరిన్ని అక్రమాస్తులు ఉన్నట్టు ఏసీబీ దృష్టికి వచ్చింది. ఇందుకు సంబంధించిన కొన్ని ఆధారాలు కూడా లభించాయని, వాటిని పరిశీలించాల్సి ఉన్నదని అధికారులు చెప్తున్నారు. అవసరమైతే కోర్టు అనుమతితో బాపూజీని కస్టడీకి తీసుకొని విచారిస్తామని పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసాలపై దాడులు చేసి అక్రమాస్తులను గుర్తించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బాపూజీని అరెస్ట్ చేసి న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.




విజయవాడ కనకదుర్గమ్మకు గోల్కొండ పట్టువస్త్రాలు

మెహిదీపట్నం: చారిత్రాత్మక గోల్కొండ కోట జగదాంబిక ఆలయం తరపున బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏపీలోని విజయవాడ ఇంద్రకిలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మకు గురువారం పట్టువస్త్రాలను సమర్పించారు. గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ బాతుక శేఖర్‌యాదవ్, టీఆర్ఎస్ నాయకులు శేఖర్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, చిరుతో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

'మీ ఇంట్లో పాత పుస్తకాలు ఉన్నాయా? అయితే వాటిని వృథాగా ఉంచకుండా జీహెచ్ఎంసీ నిర్ధారించిన ప్రదేశాల్లో ఉంచండి. పుస్తకాలు కొనుగోలు చేయలేని ఎంతోమంది విద్యార్థులకు అవి ఉపయోగపడుతాయి' అనే నినాదంతో జేఎన్టీయూ మాసాబ్‌ట్యాంక్ బస్టాప్ వద్ద ఏర్పాటుచేసిన 'వాల్ ఆఫ్ కైండ్‌నెస్' నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. తమ ఇంట్లో ఏమైనా అవసరంలేని పుస్తకాలు ఉంటే ఇక్కడ వదిలేయాలని కోరుతూ రాసిన వాల్ రైటింగ్ పలువురిని ఆకర్షిస్తున్నది. నగరంలోని వేల మంది నిరుపేద విద్యార్థులకు అందించేందుకు మీ పుస్తకాలు ఎంతగానో ఉపయోపడతాయని అందులో పేర్కొన్నారు.

- హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ





రాష్ట్రంలో కవులకు సముచిత గౌరవం

- మాతృభాష ఔన్నత్యాన్ని చాటిచెప్పిన కవి రామానుజరావు
- గ్రంథావళి పుస్తకావిష్కరణలో కేంద్రమంత్రి దత్తాత్రేయ

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: కవులకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చి సత్కరిస్తున్నదని కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ ప్రశంసించారు. సాహిత్యపరంగా ఉన్నతభావాలున్న వ్యక్తి, దేశభక్తుడు, విమర్శకుడు దేవులపల్లి రామానుజరావు శతజయంతిని అధికారికంగా నిర్వహించడం కవులకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర భాషా, సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో దేవులపల్లి రామానుజరావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రంథావళి అనే పుస్తకాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ధనిక కుటుంబం నుంచి వచ్చి మాతృభాష ఔన్నత్యాన్ని చాటిచెప్పిన కవి రామానుజరావు అని దత్తాత్రేయ తెలిపారు. తెలంగాణ భాషను అభివృద్ధి చేయాలంటే రాష్ట్రప్రభుత్వం ఉత్తర, ప్రత్యుత్తరాలను తెలుగు భాషలోనే జరుపాలని, తెలుగు ఉపాధ్యాయ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని కోరారు. రామానుజరావు అలుపెరుగని యోధుడని, ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతిగా వ్యవహరించారని ప్రభుత్వ కార్యదర్శి అనితా రాజేంద్ర తెలిపారు. పట్టుదలకు మారుపేరని, నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటడం ఆయన వ్యక్తిత్వమని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి అన్నారు. సాహిత్య అకాడమీ ఏర్పాటుకు కృషిచేసిన వారిలో మొదటి వ్యక్తి రామానుజరావు అని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఎల్లూరి శివారెడ్డి పేర్కొన్నారు. గోదావరి పరీవాహక ప్రాంతమైన వరంగల్‌లో పుట్టిన అచ్చమైన తెలుగుబిడ్డ, తెలుగుభాషా ఔన్నత్వాన్ని కాపాడిన ఆణిముత్యం రామానుజరావు అని శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, ఆకాశవాణి, దూరదర్శన్ ప్రసార మాధ్యమం డైరెక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత రామానుజరావు కుటుంబసభ్యులకు శాలువాతో ఆత్మీయ సత్కారం చేశారు.



గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో దేవులపల్లి రామానుజరావు శతజయంతి సందర్భంగా గ్రంథావళి అనే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఎల్లూరి శివారెడ్డి తదితరులు



'నేనుసైతం'కు మంత్రి కేటీఆర్ ప్రశంసలు

పర్యావరణానికి ముప్పు కలిగించని విధంగా మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠాంచాలనే విస్తృత ప్రచారం చేపట్టిన 'నేనుసైతం' వ్యవస్థాపకులు మహ్మద్ సుభాని, సలీమా దంపతులను మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో అభినందించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మట్టి వినాయక విగ్రహ వేషధారణతో చేపట్టిన ప్రదర్శన చైతన్యం కలిగించిందని మంత్రి పేర్కొన్నారు.

- మహబూబాబాద్, నమస్తేతెలంగాణ

బియ్యం వ్యాపారిపై పీడీ కేసు

- దేవరకొండవాసి చంద్రశేఖర్ అరెస్టు
- త్వరలో మరిన్ని కేసులు, అరెస్టులు
- పౌరసరఫరాలశాఖ కమిషనర్ వెల్లడి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పౌరసరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్ ఉక్కుపాదం మోపుతున్నారు. అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దింపారు. ఇప్పటికే ఇద్దరు వ్యాపారులపై పీడీ కేసులు, మరికొందరిపై 6ఏ, క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. తాజాగా కమిషనర్ సిఫారసు మేరకు బియ్యాన్ని పక్కదారి పట్టించిన నల్లగొండ జిల్లా దేవరకొండ హనుమాన్‌నగర్‌కు చెందిన చంద్రశేఖర్ (50)పై కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ గురువారం పీడీ కేసు నమోదుచేశారు. బియ్యం అక్రమ రవాణాలో ఆరితేరిన చంద్రశేఖర్‌పై 2014లో తొలి కేసు నమోదైంది. ఇప్పటివరకు 6ఏ కేసులు 16, క్రిమినల్ కేసులు 5, మూడు బైండోవర్ కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతుండటంతో పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ విభాగం చంద్రశేఖర్ కదలికలపై నిఘాపెట్టింది. ఈ ఏడాది ఏప్రిల్ 6న చంద్రశేఖర్ బొలెరో వాహనాన్ని తనిఖీచేసి 16.40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకోగా దేవరకొండ తహసీల్దార్ 6ఏ కేసు నమోదుచేశారు. మే 21న చంద్రశేఖర్ ఇంటిపై దాడిచేసి 4.5 క్వింటాళ్లు, కల్వకుర్తి రోడ్డులో ఉన్న మహాలక్ష్మి గార్డెన్‌పై దాడి చేసి 18 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకుని, రెండు 6ఏ కేసులను నమోదు చేశారు. జూన్ 9న మరోసారి చంద్రశేఖర్ ఇల్లు, గార్డెన్‌పై దాడిచేసి 51.5 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు.



చంద్రశేఖర్

వేట కొనసాగిస్తాం: కమిషనర్ సీవీ ఆనంద్

రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చేసే వ్యాపారులపై వేట కొనసాగిస్తామని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్ స్పష్టంచేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో సూర్యాపేటలో బియ్యం వ్యాపారి మిర్యాల నరసింహారావుపై, ఖమ్మం జిల్లా మల్లాయగూడెం వ్యాపారి సత్యనారాయణపైనా పీడీ కేసులు నమోదయ్యాయని గుర్తుచేశారు. గురువారం చంద్రశేఖర్‌పైనా పీడీ కేసు నమోదైందని చెప్పారు. ఆర్నెళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 444 ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలను నిర్వహించి 6ఏ కేసులు 97, 25 క్రిమినల్ కేసులు నమోదు చేసి రూ.4.26 కోట్ల విలువ చేసే నిత్యావసర సరుకులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దీంతో ప్రభుత్వానికి దాదాపు రూ.25 కోట్లు ఆదా అయ్యాయని వివరించారు.

ఆర్టీసీ ఆస్తుల పంపకాలపై 15న భేటీ

- ఉద్యోగుల విభజన, పద్దులకు ఏపీఎస్ఆర్టీసీ బోర్డు ఆమోదం
- ఆర్టీసీలో దాదాపుగా కొల్కికి వచ్చిన విభజన ప్రక్రియ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఆర్టీసీ ఆస్తుల పంపకాల విషయం త్వరలో తేలనున్నది. ఈ విషయంలో తుది నిర్ణయం తీసుకోవడానికి సెప్టెంబర్ 15న టీఎస్ఆర్టీసీ, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు సమావేశం కానున్నారు. ఉద్యోగుల విభజన మార్గదర్శకాలకు ఏపీఎస్ ఆర్టీసీ బోర్డు ఆమోదం తెలుపడంతో ఆర్టీసీలో ప్రధాన సమస్యను పరిష్కరించేందుకు మార్గం సుగమమైంది. ఏపీలోని విజయవాడ ఆర్టీసీహౌస్‌లో గురువారం ఏపీఎస్ ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. ఎజెండాలో చేర్చిన మూడు అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. రెండు అంశాలకు బోర్డు ఆమోదం తెలిపింది. అందులో 2013 ఏప్రిల్ ఒకటి నుంచి 2014 జూన్ ఒకటి నాటికి సంబంధించిన 14 నెలల పద్దులకు బోర్డు ఆమోదం తెలిపింది. రెండో అంశమైన ఉద్యోగుల విభజనకు ప్రతిపాదించిన మార్గదర్శకాలు బోర్డు ఆమోదం పొందాయి. 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకున్న ప్రాంతాన్ని స్థానికతగా పరిగణించి, దాని ఆధారంగా ఉద్యోగుల విభజన, దంపతుల(స్పౌస్) విషయంలో పరస్పర బదిలీలను ఆప్షన్ల ద్వారా విభజించేందుకు బోర్డు అంగీకారం తెలిపింది. మూడో అంశమైన ఆర్టీసీ ఆస్తుల పంపకాల విషయంలో నిర్ణయం వాయిదాపడింది. ఈ అంశం చర్చకు వచ్చిన సమయంలో సమయాభావం వల్ల తమ వైపు నుంచి పూర్తిస్థాయిలో ఆస్తుల పరిశీలన జరుగలేదని, మరికొంత సమయం కావాలని టీఎస్ ఆర్టీసీ అధికారులు బోర్డుకు విజ్ఞప్తిచేశారు. దీంతో సెప్టెంబర్ 15న ఇరు రాష్ట్రాల అధికారులు విజయవాడలో సమావేశం కావాలని బోర్డు నిర్ణయం తీసుకున్నది. ఏపీఎస్ ఆర్టీసీ బోర్డు వైస్ చైర్మన్, ఎండీ మాలకొండయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్రం తరపున ఏఎస్ఆర్టీయూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనందరావు, సీఐఆర్టీ డైరెక్టర్ రాజేంద్రపాటిల్, ఆ రాష్ట్ర రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి సుమిత్రా దావ్రా, ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, టీఎస్ఆర్టీసీ తరపున తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, కార్మికశాఖ కార్యదర్శి గోయెల్, టీఎస్ఆర్టీసీ ఎండీ జీవీ రమణారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేణు పాల్గొన్నారు.



గురువారం విజయవాడలో ఆర్టీసీ ఉమ్మడి ఆస్తుల విభజనపై భేటీ అయిన ఇరు రాష్ట్రాల ఆర్టీసీ అధికారులు

విజయవాడలో టీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్

విజయవాడలోని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ బస్‌స్టేషన్(పీఎన్‌బీఎస్)లో టీఎస్ఆర్టీసీ రిజర్వేషన్, ఎంక్వయిరీ కేంద్రాన్ని సంస్థ ఎండీ జీవీ రమణారావు గురువారం ప్రారంభించారు. విజయవాడ వైపు నుంచి వచ్చే టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకోవడానికి, బస్సుల సమాచారం తెలుసుకునేందుకు ఈ కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్టు టీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము

రెవెన్యూ (భూసేకరణ) శాఖ ఫారం-సి నోటిఫికేషన్

(భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం-2016, (చట్టము నం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) ప్రకారం మరియు 10A మినహాయింపు అనుసరించి (రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నెం. G1/2762/2017 తేది: 21.08.2017
రెవెన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నెం.B/68/2017 తేది: 01.08.2017
గెజిట్ నెం.104 తేది: 21.08.2017

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట పరచిన సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మండలములోని పెద్దగుండవెల్లి గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.176-30 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ - మల్లన్న సాగర్ - ప్యాకేజ్-12 ప్రధాన కాలువ నిర్మాణ నిమిత్తం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినైనది.

కావున సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలములోని, పెద్దగుండవెల్లి గ్రామంలో ఉన్న విస్తీర్ణం ఎ.176-30 గుంటలు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం నోటిఫికేషన్ జారి చేయనైనది.

షెడ్యూల్

గ్రామము: పెద్దగుండవెల్లి మండలము: దుబ్బాక జిల్లా: సిద్దిపేట

1	2	3	4	5	6 భూమి పట్టాదారు / అనుభవదారు / అనుశ్తిదారు పేరు మరియు చిరునామా	7	8	9	10	11
1	329	[illegible]	[illegible]	1-12	పట్టాదారు బృందావన్ అగ్రోస్ ప్రై లిమిటెడ్ రమేష్ రెడ్డి	328	327	329	326	
2	305	[illegible]	[illegible]	2-14	పట్టాదారు కొండి తిరుపతి రెడ్డి / నర్సరెడ్డి	VB	307 309	304	306	[illegible]
3	305	[illegible]	[illegible]	2-14	పట్టాదారు కొండి దేవేందర్ / నర్సరెడ్డి	VB	307 309	304	306	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

[illegible]

DIPR RO No.860/LA/PP/2017-18



గురువారం నాంపల్లి రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తదితరులు

రైళ్లలో భద్రతకే ప్రాధాన్యం

- దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్
- త్వరలో ఖాళీ పోస్టుల భర్తీకి బోర్డు నిర్ణయం

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రైళ్లు, స్టేషన్లలో భద్రతకే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్టు దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. గురువారం నాంపల్లి రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్‌లో వరుస రైలు ప్రమాదాల నేపథ్యంలో జోన్లవారీగా సీనియర్ అధికారులు రైళ్లు, స్టేషన్లలో భద్రతాపరమైన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నిర్వహణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా పాడైతే తక్షణమే సరిచేయాలని సూచించారు. సేఫ్టీక్యాటగిరీలో అవసరమైన ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ కోసం రైల్వేబోర్డు నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ట్రాక్ మెయింటనెన్స్ , మెకానికల్ స్టాఫ్ రోల్‌ఇన్, స్టేషన్‌లోని సిగ్నలింగ్ క్యాబిన్‌తోపాటు కోచ్ డిపోను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వేమేనేజర్ అమిత్‌వర్ధన్ పాల్గొన్నారు.దక్షిణ మధ్య రైల్వేలో ఖాళీగా ఉన్న వికలాంగుల ఉద్యోగాలను భర్తీ చేయాలని అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రావు జీఎం వినోద్‌కుమార్‌కు విజ్ఞప్తిచేశారు.

ఆస్ట్రేలియాకు టీఎస్ఎండీసీ బృందం

- 'ది మైనింగ్ – 2017'కు హాజరుకానున్న శేరి సుభాష్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో జరిగే 'ది మైనింగ్– 2017' రిసోర్సెస్ కన్వెన్షన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి నేతృత్వంలోని బృందం హాజరుకానున్నది. ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే సదస్సులో మైనింగ్ కన్వెన్షన్, తవ్వకాలు, సర్వే, మార్కెటింగ్, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి కోసం ఖనిజాల వాడకం, తవ్వకాల వంటి అంశాల్లో వివిధ దేశాల్లో విజయవంతమైన సాంకేతికత పద్ధతులను ప్రదర్శించనున్నారు. ఆయా దేశాల్లో అవలంబిస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని రాష్ట్రంలో అమలుచేయడానికి ఉన్న అవకాశాలపై నిపుణులతో రాష్ట్ర బృందం చర్చించనున్నది. శేరి సుభాష్‌రెడ్డి వెంట టీఎస్ఎండీసీ ఎండీ మల్సూర్, మైనింగ్‌శాఖ డైరెక్టర్ సుశీల్‌కుమార్ వెళ్లనున్నారు. సదస్సుతోపాటు ఈ నెల 31న సిడ్నీలో జరిగే ఆసియా ఫసిఫిక్ ఇంటర్నేషనల్ మైనింగ్ ఎగ్జిబిషన్‌కు కూడా హాజరుకానున్నారు. 27న హైదరాబాద్ నుంచి బృందం బయలుదేరి వెళ్లనున్నది.


15 ఆలయాలకు పాలకమండళ్ల నియామకం


హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని మరో 15 ఆలయాలకు పాలకమండళ్లను నియమిస్తూ దేవాదాయశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. జయశంకర్– భూపాలపల్లి జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి, మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి, పెద్దపల్లి జిల్లా ఓదెల మండలకేంద్రంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం, నిజామాబాద్ పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి వంటి ఆలయాలకు పాలకమండళ్లను నియమించారు. జంటనగరాల్లోని సికింద్రాబాద్ ద్వారకానగర్ శ్రీహనుమాన్ దేవాలయం, హైదరాబాద్ పోచమ్మ బస్తీ శ్రీ హనుమాన్ శివసాయి బాబా ఆలయం, మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా మారుతీనగర్ శ్రీఆంజనేయస్వామి దేవస్థానం, ఈసీఐఎల్ క్రాస్‌రోడ్ కమలానగర్ శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి దేవాలయం, కామారెడ్డి జిల్లా మాచారెడ్డి శ్రీ వీరహనుమాన్, వేంకటేశ్వరస్వామి, చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి, నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం అంక్సాపూర్ శ్రీ సంతమల్లన్న ఆలయం, మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ శ్రీ బాలాజీ దేవాలయం, వరంగల్ రూరల్ జిల్లా పరకాల మండలం మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయస్వామి దేవస్థానం, సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం షేర్‌ఖాన్‌పల్లి శ్రీపలుగు మీది నల్లపోచమ్మ ఆలయం, రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాలకు పాలక మండలి సభ్యులను నియమిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది.

'జూబ్లీహిల్స్ క్లబ్ అక్రమాలపై విచారణకు ఆదేశించండి'

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ (జూబ్లీ క్లబ్)లో సభ్యత్వాలు, నిర్మాణాల విషయంలో జరిగిన అక్రమాలపై విచారణకు విచారణాధికారిని నియమించాలని కోరుతూ సిటీ సివిల్ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగం, జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు తీసుకోకుండా 1.20 లక్షల చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి రూ.30 కోట్లు ఖర్చు చేసినట్లుగా చూపుతున్నారని ఆరోపిస్తూ న్యాయవాది శివప్రసాద్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.


SATHYA JYOTHI FILMS
టి. జి. త్యాగరాజన్
సమర్పించు
వినాయక చవితి శుభాకాంక్షలతో..
VAMSADHARA CREATIONS
నవీన్ ఏంటినేని (నాని)
SUPER HIT
అజిత్ కుమార్ IN
వివేకం
శివ
సంగీతం అనిరుధ్
నిర్మాతలు సెంధిల్ త్యాగరాజన్ & అర్జున్ త్యాగరాజన్
DOP VETRI EDITOR RUBEN ART MILAN STUNT GANESH, KALOYAN CHOREOGRAPHY KALYAN LYRICS RAMAJOGAYYA SHASTRY, BHASKAR BATLA, YOGI B
DIALOGUES RAJESH CO-PRODUCED BY G SARAVANAN COSTUME DESIGN ANU VARDAN EXECUTIVE PRODUCER RAAHUL
PRODUCTION EXECUTIVES NIRMAL, R.ANBAZHAGAN STILLS SITTRARASU CO-WRITER ADI NARAYANA CO-DIRECTOR RAJA SEKAR PRO SURESH CHANDRA
PUBLICITY DESIGN GOPI PRASANNAA SOUND DESIGN UDAY KUMAR DUBBING KUMAR VFX HARI MAKE-UP SAKTHI TRAINER YOUSUF
SONY MUSIC
RELEASE BY VAMSADHARA CREATIONS
AK 25 YEARS


SMT.ANITHA PRESENTS
SRI VENKATESHWARA CREATIONS
వినాయక చవితి శుభాకాంక్షలు
A 'DIL' RAJU PRODUCTION
SEKHAR KAMMULA'S
ఫిదా
RAJU SHIRISH
HARSHITH REDDY
6TH WEEK
తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER


RELEASING WORLDWIDE
TODAY
BHADRAKALI PICTURES
A SANDEEP VANGA FILM
ARJUN
REDDY
MUSIC RADHAN PRODUCER PRANAY VANGA DOP RAJ THOTA
ASIAN


వినాయక చవితి శుభాకాంక్షలు
70mm ENTERTAINMENTS
సూపర్ హిట్టు బొమ్మ
ఆనందో బ్రహ్మ
2nd WEEK
(భయానికి నవ్వొంటే భయం)
Produced by Vijay Chilla & Shashi Devireddy Written & Directed by Mahi V Raghav
DOP Anish Tharun Kumar Music K Editor Shravan Katikaneni
Art Sabbani Ramakrishna & Monika Nigotre Sabbani Sound Design Sync Cinema VFX Eva Motion Studios
/70mmEntertainments /70mmEntertainments /70mmEntertains /70mmEntertains
HILARIOUS HIT

గులాబీ పురుగు-రక్షణ చర్యలు



రాష్ట్రంలో సాగవుతున్న పత్తిలో 94 శాతం బీటీ సంకర రకాలే. వీటిని నష్టపరుస్తున్న వాటిలో గులాబీ రంగు పురుగు ప్రధానమైంది. సకాలంలో నివారణ చర్యలు చేపట్టకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దీనివల్ల నాణ్యత, దిగుబడి, మార్కెట్ విలువ తగ్గుతుంది. కాబట్టి రైతులు దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలి. సకాలంలో నివారించాలి.

పురుగు నష్ట లక్షణాలు

ఈ పురుగు 150 నుంచి 200 వరకు గుడ్లు పెడుతుంది. వాటి నుంచి వెలువడే పిల్ల పురుగులు పూమొగ్గలపై దాడి చేస్తాయి. అలాగే కాయలను తొలిచి అందులోకి వెళ్లి గింజలను తింటూ గుడ్డి పత్తిగా మారుస్తుంది.

తక్షణమే చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు

పత్తి చేనులో, చుట్టూ ఉన్న తుత్తురుబెండ, కలుపు మొక్క లు లేకుండా చూసుకోవాలి. పత్తి పంటకు దగ్గర బెండ తోట లేకుండా చూడాలి.

పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబీ పురుగు పంటను ఆశిస్తుంది. లింగాకర్షక బుట్టలో అమర్చి తదనుగుణంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. బుట్టలో పెట్టే రబ్బర్‌ల్యూర్‌ను ప్రతి 21 రోజులకు మార్చాలి. గులాబీ రంగు పురుగు ఆశించిన గుడ్డిపువ్వులు, కాయలను ఏరి నాశనం చేయాలి.

సస్య పద్ధతులు: రెండు, మూడేండ్లకు విధిగా పంట మార్పిడిని పాటించాలి. నీటి వసతి ఉన్నా కూడా ఆరు నెలలకు మించి పంట సాగు చేయరాదు.

పత్తి మోళ్లను ఇంటి వద్ద చెరుకు కోసం నిల్వ చేయరాదు.

నిపుణులు సూచించిన విధంగా తక్కువ కాలపరిమితి కలిగిన రకాలను సకాలంలో విత్తుకోవాలి.

– గూడూరి కొండల్ రెడ్డి, హుజూరాబాద్, 9394704141

నష్టపరిమితి స్థాయి దాటితే...

ఎకరాలకు 4 నుంచి 8 లింగాకర్షక బుట్టలను అమర్చాలి. వరుసగా మూడు రోజులు బుట్టల్లో 8 పురుగులు పడితే ఆ పంటకు పురుగు బెడద ప్రారంభమైనట్టు నిర్ధారిస్తారు. అలాగే పంటలో 10 శాతం గుడ్డిపువ్వులు, 10 శాతం పురుగు ఆశించిన కాయలు ఉంటే ఆ పంటకు గులాబీ రంగు పురుగు ఉనికి ఉన్నట్టు చెప్పవచ్చు. అలాగే పురుగు ఉధృతి నష్టపరిమితి స్థాయి దాటితేనే రసాయన మందులను పిచికారీ చేయాలి. 5 శాతం వేపగింజల కషాయం లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. క్వినాల్‌ఫాస్ 2 మి.లీ, థయోడికార్బ్ 1.5 గ్రాములు, ప్రొఫెనోఫాస్ 2 మి.లీ, క్లోరిఫైరిపాస్ 2.5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు లేదా 60 మి.లీటర్లు స్పైనోసాడ్ పిచికారీ చేయాలి. ఈ మందులను 45 రోజుల నుంచి 120 రోజుల దశలో ఉన్నప్పుడు మాత్రమే వాడాలి. 120 రోజుల తర్వాత సైపర్‌మెత్రిన్ 25 శాతం ఈసీ, లామ్డాసైహాలోతిన్ లీటరు నీటికి ఒక మి.లీ లీటరు కలిపి పిచికారీ చేయాలి. ఈ రెండు సింథటిక్ పైరిథ్రాయిడ్ మందులు కావడం వల్ల ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే వాడాలి. ఎక్కువసార్లు పిచికారీ చేస్తే రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుంది.

– దామోదర్‌రెడ్డి, ఏడీఏ

యాప్‌తో నేరుగా అమ్మకాలు

సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ రైతులు తమ ఉత్పత్తులను నేరుగా అమ్ముకోవడానికి రైతునేస్తం వారు మొట్టమొదటిసారిగా సేంద్రియ యాప్‌ను రూపొందించారు.సేంద్రియ రైతులు తమ ఉత్పత్తులను ఈ యాప్‌లో నమోదు చేసుకొని నేరుగా ఎటువంటి దళారీలు లేకుండా లాభసాటి ధరకు అమ్ముకోవచ్చు. రైతు తన పంటను నేరుగా వినియోగదారుడికి అమ్ముకోవం ద్వారా తాను పండించిన పంటకు తానే ధర నిర్ణయించే వెసులుబాటు కల్పించింది రైతునేస్తం.

ఈ యాప్ తమకు బాగా ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ యాప్‌లో సహజ/సేంద్రియ సాగుకు సంబంధించిన విధానాలను, రైతుల విజయగాథలను, వ్యవసాయ వార్తలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచటం జరుగుతున్నది. అలాగే ప్రశ్నలు, సమాధానాల ద్వారా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంలో వచ్చే సందేహాలను తోటి రైతుల ద్వారా నివృత్తి చేసుకునే అవకాశం కల్పించారు. యాండ్రాయిడ్ మొబైల్‌లోని 'ప్లే స్టోర్' ద్వారా 'Rythu Nestham' అని టైప్ చేసి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు లేదా https://play.google.com/store/apps/details?id=rutherford.apps.raitunestam లింక్ టైప్ చేసి కూడా 'Rythu Nestham' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు వై.వేంకటేశ్వరరావు, 9490559999, 9849005182 నంబర్ల ద్వారా సంప్రదించండి.

– వై.వేంకటేశ్వరరావు, చైర్మన్ 'రైతు నేస్తం ఫౌండేషన్'



జీవాల్లో వ్యాధులు-నివారణ

వర్షాకాలంలో జీవుల సంరక్షణ, ఈ కాలంలో వాటికి సోకే వ్యాధులు, వాటి నివారణ ఎట్లా అన్నది తెలుసుకుందాం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'గొర్రెల పంపిణీ' పథకంతో పల్లెల్లో జీవాల సంఖ్య పెరిగింది. అయితే ప్రస్తుత సీజన్‌లో గొర్రెలకు పలు వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నది. కొత్త నీరు తాగడం వల్ల జీవాలు వ్యాధుల బారిన పడుతాయి. అలాగే కొత్తగా మొలిచిన గడ్డిలోనూ వ్యాధి కారక సూక్ష్మజీవులు ఉంటాయి. వ్యాధులను సకాలంలో గుర్తించకపోవడం, సరైన వైద్యం అందించకపోవడం వంటి కారణాల వల్ల మరణాలు సంభవిస్తాయి.

అనారోగ్యానికి గురైన గొర్రెల లక్షణాలు:

- మందలో చురుగ్గా నడువ లేవు. • కళ్లు, ముక్కు నుంచి స్రవాలు కారుతాయి. •శరీరంపై వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయి.
- ఎక్కువసార్లు మూత్రం పోయడం, రంగు మారడం.
- చర్మం గరుకుగా ఉంటుంది. మెరుపు కోల్పోతుంది. •శరీర ఉష్ణోగ్రత ఎక్కువ లేదా తక్కువ ఉంటుంది. శ్వాసవేగం తగ్గుతుంది.
- మేత సరిగ్గా తినవు. నెమరు వేయడం మందగిస్తుంది. పొట్టలో కదలికలు తగ్గుతాయి. • పెంటికలో మార్పు గొర్రె అనారోగ్యానికి అద్దం పడుతుంది.

వ్యాధులు:

నీలి నాలుక వ్యాధి: దీనిని బ్లూటంగ్, మూతివాపు, పూతరోగం అని కూడా అంటరు. దోమలు ఎక్కువగా ఉండే జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి ఎక్కువ. ఫిబ్రవరి, మార్చి నెలల్లో కూడా వ్యాపిస్తుంది. ఎక్కువగా గొర్రెల్లో సోకుతుంది. జ్వరం 105 డిగ్రీల నుంచి 107 డిగ్రీల వరకు ఉంటుంది. మూతి, పెదవులు, చిగుళ్లు, నాలు క, ముఖం వాచి ఎర్రబడుతుంది. నోటి నుంచి నురగతో కూడిన చొంగ, కళ్లు, ముక్కు వాచి స్రవాలు కారుతాయి. దుర్వాసన వస్తుంది. చీము పట్టి నడువలేక కుంటుతాయి. నివారణకు నీటి నాలుక వ్యాధి టీకాలు వేయించాలి.

గొంతు వాపు వ్యాధి:కలుషితమైన మేత తినడం, నీరు తాగడం వల్ల విస్తరిస్తుంది. వ్యాధి సోకిన జీవాల్లో జ్వరం 106 నుంచి 107 డిగ్రీలు ఉంటుంది. తల, గొంతు, చాతి కింది ప్రాంతాల్లో వాపు కనిపిస్తుంది. నోటి నుంచి చొంగ ముక్కు నుంచి చీమిడి కారుతుంది. శ్వాసకష్టమై గురక శబ్దం చేస్తూ 24 నుంచి 36 గంటల్లో మరణిస్తుంది.

చిటుకు రోగం:చిటుకు రోగాన్ని గడ్డి రోగం/ ముచ్చవ్యాధి/ పాడు రోగంగా వ్యవహరిస్తారు. ఏడాది వయసున్న గొర్రెలకు ఎక్కువగా సోకుతుంది. తొలకరిలో పెరిగిన పచ్చికను అతిగా మేయడం వల్ల శరీరంలో 'ఎప్సిలాన్' అనే విష పదార్థం విడుదల కావడం వల్ల అస్వస్థతకు గురవుతాయి. వ్యాధి సోకినప్పుడు హఠాత్తుగా గాలిలోకి చెంగున ఎగిరి కింద పడి అకస్మాత్తుగా ఎక్కువ సంఖ్యలో జీవాలు మరణిస్తారు.జ్వరం, పండ్లు కొరుకుడు, వణుకుడు, బిగుసుకుపోవుడు, కాళ్ళతో పొట్టను తన్నుకునుడు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

నివారణ :తొలకరిలో జీవాలు కడుపునిండా మేత మేయకుండా చూడాలి. కొత్త పచ్చికను 3-4 గంటలు మాత్రమే మేసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. గొర్రెపిల్లలు అత్యధికంగా పాలు తాగకుండా చూడాలి. తొలకరి వర్షాలకు మొలిచి వాడిపోయిన లేతగడ్డిని తినకుండా చూడాలి.

పీపీఆర్ వ్యాధి:దీన్నే పారుడు రోగంగా వ్యవహరిస్తారు. ఇది వైరస్ ద్వారా సోకుతుంది. కొత్తగా కొనుగోలు చేసిన గొర్రెలు, వలస జీవుల ద్వారా వ్యాపిస్తుంది. అధిక జ్వరం అంటే 106 నుంచి 108 డిగ్రీల వరకు ఉంటుంది. విరేచనాలు (నలుపులరంగు) మ్యూకస్‌తో పాటు 2-3 రోజుల తర్వాత కనబడుతాయి. ఈ వ్యాధి నివారణ ఏటా జనవరి మాసంలో టీకాలు వేయించాలి.

మశూచి వ్యాధి: దీన్ని షీప్‌పాక్స్, అమ్మతల్లి బొబ్బ, అమ్మోరు వ్యాధులుగా వ్యవహరిస్తారు. గాలి, నీరు, స్పర్శ ద్వారా సోకుతుంది. ఇది 2-3 వారాల్లో మందలో 80 శాతం విస్తరిస్తుంది. 50 శాతం గొర్రెలు మరణిస్తాయి. జ్వరం 106 నుంచి 108 డిగ్రీల వరకు ఉంటుంది. వెంట్రుకలు లేని ప్రాంతాల్లో అంటే తొడ కింది భాగాల్లో తోక కింద, పెదవులు. ముక్కు రంధ్రాలు, జననేంద్రియాలు, పొదుగుపై ఎర్రని దద్దుర్లు, పొక్కులు ఏర్పడుతాయి. అది చీము పట్టి నల్లబడుతాయి. కళ్ల నుంచి నీరు, నోటి నుంచి చొంగ, ముక్కు నుంచి చీమిడి కారుతుంది. ఈ వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి.

జీవాల్లో నట్టలు: జీవాలకు సంబంధించి అంతరపరాన్న జీవుల్లో కార్జపు జలగలు, బద్దె పురుగులు నత్త గుల్లలు ముఖ్యమైనవి. ఇవి కాలేయం, జీర్ణాశయపు అరలు, చిన్న పేగు తదితర భాగాల్లో చేరి అక్కడే అంటిపెట్టుకొని రక్తాన్ని పీల్చడం వల్ల జీవాలు రక్తహీనతకు గురవుతాయి. తద్వారా వ్యాధి నిరోధకశక్తి తగ్గిపోవడం వల్ల బలహీనంగా మారి వ్యాధులకు గురవుతాయి.

కార్జపు జలగలు: ఈ రకం నట్టల ప్రభావం 'మురుగు నీరు నిలువ' ఉండే ప్రదేశాల్లో అధికం. గొర్రెలు నిల్వ ఉండే నీటిని తాగడం ద్వారా కార్జపు జలగలు కడుపులోకి వెళ్లి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కార్జం నిండా పరాన్న జీవులుండి వీటివల్ల రక్తహీనత ఏర్పడి ఒక్కొక్కసారి ఏ లక్షణాలు కనిపించకుండానే జీవాలు నీరసించి చనిపోయే ప్రమాదం ఉంది.

గొర్రెల్లో టీకాలు -నియమావళి

సంఖ్య	వ్యాధి పేరు	టీకా వేయించే మాసం
1.	పి.పి.ఆర్ వ్యాధి (PPR)	జనవరి
2.	గొంతు వాపు వ్యాధి (HS)-I	జనవరి
3.	చిటక రోగం (ET)	మే
4.	గొంతు వాపు వ్యాధి(HS)-II	జూన్
5.	నీలి నాలుక వ్యాధి (BT)	జూలై
6.	దొమ్మవ్యాధి (ఆంత్రాక్సు)	సెప్టెంబర్
7.	మశూచి వ్యాధి	నవంబర్

బద్దె పురుగులు:జీవాలు పచ్చిక బయళ్లలో దుమ్ము కలిగిన గడ్డిని మేయడం ద్వారా దానిపై ఉండే బద్దెపురుగులు కడుపులోకి వెళ్లి వ్యాధులకు కారణమవుతాయి. ఇవి చిన్నపేగుల్లోకి చేరుకుని వృద్ధి చెంది వ్యాధులను తీవ్రం చేస్తాయి. వీటిని నివారించకపోతే జీవాలు మరణిస్తాయి.

నత్త గుల్లలు :ఈ రకమైన నట్టల వల్ల జీవాలు రక్తహీనతతో, బలహీనమై, బరువు తగ్గి విరేచనాలు అయి నీరసించిపోతాయి. నివారించకపోతే మరణిస్తాయి. పొట్ట జలగను వ్యాప్తి చేయడంలో నత్తగుల్లల ప్రభావం అధికం. ఇవి పచ్చిగడ్డిపై అటూ ఇటూ తిరుగుతూ ఉంటాయి. గొర్రెలు గడ్డిని మేయడం ద్వారా ఇవి (చనిపోయిన తర్వాత వాటి అవశేషాల ద్వారా జీవాల కడుపులో వృద్ధి చెందుతాయి) వాటి కడుపులోకి చేరి వ్యాధులకు కారణమవుతాయి. దీనిద్వారా విరేచనాలతో పాటు దవడ కింది వాపు (బాటిల్ జా) హైపోప్రొటనీమియ కనిపిస్తుంది.

నట్టలున్న జీవాల్లో లక్షణాలు: శరీరంలో నట్టలు ఎక్కువగా ఉన్నప్పుడు జీవాలు వ్యాధుల బారిన పడుతాయి. బక్కచిక్కడం ద్వారా గణనీయంగా బరువు తగ్గడం, పలుచగా పారుకోవడం, దుర్వాసనతో ఉండటం. పేడలో నట్టలు పడుతాయి. పొట్ట కిందికి జారి ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

నట్టల వ్యాధి నిర్ధారణ జీవాలు నట్టల బారిన పడిన లక్షణాలు కనిపిస్తే వాటి పేడను సేకరించి జిల్లా కేంద్రంలో ఉన్న 'బహుళార్థ పశు వైద్యశాల'లోని పశు వ్యాధి నిర్ధారణ కేంద్రానికి తీసుకువెళ్తే పరీక్షలు నిర్వహిస్తారు. ఏ రకమైన నట్టలు ఉండటం ఏ రకమైన నష్టాలున్నాయో గుర్తించి మందులు సూచిస్తారు.

నివారణ చర్యలు: జీవాల ప్రతి కిలో శరీర బరువుకు కింద సూచించిన మోతాదు ప్రకారం మందులు వాడాలి. కార్జపు జలగల నివారణకు ట్రైకోజెండజోల్ 12 మి.గ్రా/ రెఫాక్సనైడ్ 7.5 మి.గ్రా/ ఆక్సిక్లోజనైడ్ 10-15 మి.గ్రా/ క్లోసంటాల్ 10 మి.గ్రా ఫైన్ జెండజోల్ 5 మి.గ్రా ప్రకారం ఇవ్వాలి.

- పొట్ట జలగల నివారణకు నిక్లోసమైడ్ 100 మి.గ్రా/ ఆక్సీక్లోజనైడ్ 15 మి.గ్రా
- బద్దె పురుగుల నివారణకు ప్రాజిక్వింటాల్ 5 మి.గ్రా/ నిక్లోసమైడ్ 100 మి.గ్రా
- గుండ్రటి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ 5 మి.గ్రా/ పైపరిజన్ అడిపెట్‌పొడర్ 100 మి. గ్రా ఇవ్వాలి.

ఉచితంగా నట్టల నివారణ:

పశు సంవర్ధన శాఖ ఏడాదికి రెండు సార్లు జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు తాపుతుంది. గొర్రెల పెంపకందారులు ఈ సమయంలో మందులు తాపిస్తే నట్టలు బయటపడి జీవాలు ఆరోగ్యంగా ఉంటాయి. మేత బాగా తిని బరువు తూగుతాయి. ప్రస్తుతం జీవాల్లో నట్టల నివారణ మందులు తాపే కార్యక్రమం జరుగుతున్నది.

వ్యాధి సోకిన జీవాల చికిత్స-సూచనలు

సన్నజీవాలకు వ్యాధి తట్టుకొనే శక్తి తక్కువ. కాబట్టి వ్యాధి సోకిందని అనుమానం కల్గిన వెంటనే చికిత్స ప్రారంభించాలి. సన్నజీవాల్లో చికిత్స ఎంత త్వరగా ప్రారంభిస్తే కోలుకునే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయని గమనించాలి.

వ్యాధి సోకిన జీవాల్ని మంద నుంచి వేరు చేసి, ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించడం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది.

వ్యాధి సోకినప్పుడు యాంటిబయోటిక్ ఇంజక్షన్లు పశువైద్యుని సలహా ప్రకారం 3.5 రోజుల మధ్య ఆపకుండా వాడాలి.

నోటి పుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రం చేసి, బొరోగ్లిజరిన్ మిశ్రమాన్ని నోటిలో, నోటిచుట్టూ పూయాలి.

కాలిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రం చేసి జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి.

ముఖంపై కాళ్లపైన పండ్లకు ఈగ, దోమ వాలకుండా వేపనూనె లేదా నిమ్మెంట్ టాపిక్యూర్ వంటివి పూయాలి.

యాంటిబయోటిక్ మందులన్ని విచక్షణరహితంగా వాడకూడదు. ఒక యాంటిబయోటిక్ వాడటం ప్రారంభిస్తే 3-5 రోజులు వాడకుండా మధ్యలో మానేసి, వేరే యాంటిబయోటిక్ వైపు దృష్టి పెట్టకూడదు.

పొటాషియం పర్మాంగనేట్ ద్రావణాన్ని ఎక్కువ మోతాదులో, చిక్కగా తయారుచేసి వాడితే ప్రయోజనం ఉంటుందనే అపోహ విడనాడాలి. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి. కాబట్టి కచ్చితంగా 1 శాతం ద్రావణాన్ని మాత్రమే తయారు చేసుకొని వాడాలి.

విరోచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

డాక్టర్ కాటం శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్
పశువైద్య ప్రాథమిక కేంద్రం (మునిగడప) సిద్దిపేట
94915 47148



బెండలో సస్య రక్షణ

బెండతోటలో రసం పీల్చే పురుగులతో అపా ర నష్టం కలుగుతుంది. కాబట్టి రసం పీల్చే పురుగులైన తెల్లదోమ, దీపపు పురుగులు, పేనుబంక, ఎర్రనల్లిలను నివారించడానికి నిపుణులు సమ గ్ర యాజమాన్యం గురించి వివరించారు.

తెల్లదోమ: ఈ పురుగులు చిన్నపరిమాణంలో ఉండి మొక్కల అడుగు భాగంలో ఉంటాయి. వర్షాభావ పరిస్థితుల్లో, వేసవి కాలంలో వీటి ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు 30-32 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉన్నప్పుడు వాతావరణం మబ్బులుగా ఉండి వర్షపు జల్లులు పడుతున్నప్పుడు ఈ పురుగు ఉధృతమవుతుంది. వీటి పిల్ల పురుగులు తేనెమంచు అనే జిగటను ఆకులపై విసర్జిస్తాయి. దీనిపై క్లాడోస్పోరియం అనే బూజు తెగులు వ్యాపించి నల్లని మసి ఏర్పడుతుంది. తద్వారా కిరణజన్య సంయోగ క్రియకు అంతరాయం ఏర్పడుతుంది. దీనితో మొక్కకు ఆహార పదార్థాలు తయారుగాక నీరసించిపోతాయి. తెల్లదోమ రసాన్ని పీల్చి నష్టపరుచడమేకాక పరోక్షంగా పల్లాకు తెగులు లేదా శంఖురోగం తెగులు సోకిన బెండ మొక్కలపై వాలి మొక్కల నుంచి రసంతో పాటు వైరస్ కణాలను పీల్చుకుంటుంది. ఆరోగ్యంగా ఉన్నమొక్కపై వాలినప్పుడు ఆ మొక్కలకు తెగులు సోకుతుంది. తెగులు ఆశించిన ఆకుల ఈనెలు పసుపు రంగుకు మారుతాయి. తొలిదశలో అంటే 20 రోజుల లోపు వయస్సు ఉన్న మొక్కలను ఆశించినప్పుడు పంట నష్టం అధికంగా ఉంటుంది.

దీపపు పురుగులు: వీటి పిల్ల, పెద్ద పురుగులు ఆకుల్లోని రసాన్ని పీల్చి నష్ట పరుస్తాయి. ఇవి ఉధృతంగా ఉన్నప్పుడు ఆకులు పసుపు రంగుకు మారి కిందకు ముడుచుకుంటాయి.

పేనుబంక: వీటి పిల్ల, పెద్ద పురుగులు మొక్కల నుంచి రసాన్ని పీల్చి బలహీన పరుస్తాయి. ఈ పురుగులు ఎక్కువగా లేత ఆకులపై, కొమ్మలపై, పూమొగ్గపై ఆశించి లాలాజలాన్ని లోనికి చొప్పిస్తాయి. వీటి ఉధృతి ఎక్కువైనప్పుడు ఆకులు పాలిపోయి ఎండిపోతాయి. పూత బాగా తగ్గుతుంది. తద్వారా దిగుబడి తగ్గుతుంది. ఇవి విసర్జించిన తేనెలాంటి తియ్యని ద్రవపదార్థంపై నల్లని బూజు ఏర్పడుతుంది. ఈ బూజు వల్ల నల్లని మసి పూత ఏర్పడి మొక్కలలో ఆహారపదార్థాన్ని తయారు చేసుకునే శక్తి తగ్గుతుంది.



ఎర్రనల్లి: టెట్రనిక్ అనే ఎర్రనల్లులు బెండ పంటను ఆశించి నష్టం కలుగజేస్తాయి. ఇవి చిన్న పరిమాణంలో ఉండి ఆకుల అడుగు భాగంలో ఉండి నష్ట పరుస్తాయి. తల్లి నల్లి నాలుగు జతల కాళ్ళను కలిగి ఉండి ఎరుపు గుండ్రంగా ఉండే గుడ్లను వంద వరకు పెడుతుంది. ఆడ నల్లులు మగ నల్లుల కంటే పెద్దగా ఉండి ముదురు రంగులో ఉంటాయి. వీటి జీవిత చక్రం 5-12 రోజు ల్లో పూర్తవుతుంది. వీటి ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఆకు అంతటా వ్యాపించి ఆకు కణాలకు రంధ్రం చేసి రసాన్ని పీల్చుతాయి. దీనివల్ల ఆకులు పెలుసుగా తెల్లగా మారుతాయి. ఎర్రనల్లి వల్ల బెండలో 30-80శాతం నష్టం వస్తుంది.

మొవ్వు లేదా కాయ తొలిచేపురుగులు: వీటి ద్వారా దిగుబడి బాగా తగ్గుతుంది. వీటి నివారణకు పురుగు ఆశించిన కొమ్మలను ఆశించిన ప్రాంతం నుంచి అంగుళం కిందికి తుంచాలి. లీటరు నీటికి 2 మి. లీల క్వినాల్‌ఫాస్ లేదా ప్రొఫినోఫాస్‌ను కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి.

సమగ్ర సస్యరక్షణ చర్యలు:రసాయన మందుల మీదనే ఆధారపడకుండా సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి. యాజమాన్య, యాంత్రిక, జీవ నియంత్రణ పద్ధతులను తప్పని సరిగా అవలంబించాలి. వివిధ రకాలైన పురుగుమందులను తట్టుకునే శక్తిని చీడపురుగులు పెంచుకుంటాయని రైతులు గమనించి ఆఖరి అస్త్రంగా మాత్రమే రసాయన సస్యరక్షణ చేపట్టాలి.

పంటమార్పిడి పరిశుభ్రత: పత్తివేసిన పొలంలో బెండను సాగు చేస్తే తెల్లదోమ, ఎర్రనల్లి, పచ్చ దీపపు పురుగులు, పేనుబంక వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పత్తి తర్వాత బెండను సాగు చేయకూడదు. పొలంలో ఏటా బెండను కానీ లేదా పత్తి, గోగు వంటి పంటలను పండించరాదు. కలుపు మొక్కలైన తుత్తురబెండకు తెల్లదోమ ఆశిస్తుంది. అందువల్ల బెండ తోటలలోను పొలం చుట్టూ పక్కల తుత్తురబెండ కలుపు మొక్కలు లేకుండా నిర్మూలించాలి.

విత్తనం ఎంపిక- విత్తనశుద్ధి

ఆరోగ్యవంతమైన చీడ, పీడలు సోకని కాయల నుంచి మాత్రమే విత్తనాలను సేకరించాలి. విత్తనాలు విత్తే అరగంట ముందు కిలో విత్తనానికి 5 గ్రాములు ఇమిడాక్లోప్రిడ్ మందును విత్తనంపై సమాన మందంలో పడేటట్లు కలుపుకుని విత్తుకోవాలి. దీనివల్ల విత్తిన దగ్గరి నుంచి 30 రోజుల వరకు బెండలో రసం పీల్చు పురుగులను నియంత్రించవచ్చు.

పసుపురంగు జిగురు ఎరలను ఏర్పాటు:

తెల్లదోమ పసుపురంగుకు ఎక్కువగా ఆకర్షితమవుతాయి. అందువల్ల తెల్లదోమ నిఘా నివారణ నిమిత్తం పసుపు రంగు జిగురు ఎరలను ఏర్పాటు చేసుకోవాలి. దీనికిగాను దీర్ఘచతురస్త్రాకారంలో ఉండే పసుపురంగు జిగురు పళ్ళాలను ఆకాశంవైపు ఉండేటట్లు సమాంతరంగా ఏర్పాటు చేసుకోవాలి. లేదా 15 సెంటీమీటర్ల పొడవుతో గుండ్రంగా ఉండే డబ్బాలను ఎంపిక చేసుకుని ఆ డబ్బాల పైభాగాన్ని పసుపుపచ్చరంగు వేయాలి. పసుపు రంగుపై గ్రీజు లేదా ఆముదాన్ని పూసి ఆ డబ్బాల ముందు భాగం కిందికి వచ్చేటట్లు కర్రలను కట్టాలి. తెల్లదోమ ఉధృతంగా ఉన్నప్పుడు ఎకరాకు 20-30 పసుపురంగు జిగురు ఎరలను ఏర్పాటు చేయడం వల్ల నిఘాతోపాటు నివారణ చేయవచ్చు. పసుపురంగుకు ఆకర్షితమైన తెల్లదోమలు డబ్బాలకు పూసిన జిగురుకు అంటుకుని చనిపోతాయి. లీటరు నీటికి 2.5 మి.లీల వేపనూనెను పిచికారీ చేస్తే తెల్లదోమలు మొక్కల నుంచి దూరంగా పోతూ పసుపుచ్చ రంగు ఎరలకు ఆకర్షితమవుతాయి.

రసాయన మందుల వాడకం: అవశేషాలు తక్కువగా మిగిలే పురుగు మందులనే తప్పని సరిగా వాడాలి. ఎందుకంటే బెండను రోజు విడిచి రోజు కోయాలి. కావున ఇందుకు గాను తెల్లదోమ, దీపపు పురుగులు, పేనుబంక నివారణకు డైమిథోయేట్ 2 మి.లీల లేదా 1.5 గ్రాముల ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఎర్రనల్లి నివారణకు లీటరు నీటికి నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లేదా డైకోఫాల్ 3 మి.లీలను కలిపి పిచికారీ చేయాలి.

– నట్టె కోటేశ్వరరావు, గరిడేపల్లి
99899 4494

సమగ్ర పద్ధతులతో మంచి ఫలితాలు

బెండ సాగులో పంటల మార్పిడి, విత్తనశుద్ధి, ఎరలను ఏర్పాటు చేసుకోవాలి. సహజ శత్రువులను ప్రోత్సహించడం వంటి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించాలి. దీనివల్ల నాణ్యమైన దిగుబడులను పొంది మంచి ఫలితాలను సాధించవచ్చు.

–ముదిరెడ్డి రంగారెడ్డి, కేవీకే శాస్త్రవేత్త, గడ్డిపల్లి

నర్సరీల్లో నారు పెంపకం నిబంధనలు

ఈ ఏడాది పత్తితో పాటు మిర్చి తోటలు కూడా పెద్దమొత్తంలో సాగు చేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. మన దగ్గర (తెలంగాణ) పండిన మిర్చికి ఇతర రాష్ట్రలలో మంచి డిమాండ్ ఉంటుంది. ప్రధానంగా వరంగల్ జిల్లాలో పండించే (లబ్బ మిర్చి) మిర్చి ఉత్తర భారత దేశంలోని పలు రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. మరి అలాంటి మిరప సాగులో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితల్లో రైతులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు, పురుగుల మందులు వాడుతున్నారు. దీంతో నేల నిస్సారమై దిగుబడి గణనీయంగా తగ్గుతున్నది. మనం పండించే పంటల్లో పురుగు మందుల అవశేషాలు ఎక్కువగా ఉండటం వల్ల విషపూరితంగా తయారవుతున్నాయి. దీనివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. దీన్ని నివారించడానికి రైతులందరూ ఆయా మండలల్లోని వ్యవసాయ అధికారులను సంప్రదించి సమగ్ర సస్యరక్షణ, సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి. మన రాష్ట్రం నుంచి ఎగుమతి చేసే మిరపను మూడు రకాలుగా విభజించారు. 1)తేజ, 2)వండర్ హాట్, 3) బర్డ్స్ ఐ చిల్లి వంటి ఎక్కువ కారం ఉన్న రకాలు. వీటితోపాటు ఎల్‌సీఏ-



334, ఎసీఎ-341, 273, సూపర్ వంటి మధ్యస్థ రకాలూ, దేవనూరు డెల్యూస్, బ్యాడిగి, వరంగల్ చపట వంటి తక్కువ కారంగల రకాలు కూడారాష్ట్రంలో సాగులో ఉన్నాయి. ఇవి ప్రాంతాన్ని బట్టి ఎంచుకుని సాగుచేయడం వల్ల మేలైన దిగుబడి పొందవచ్చు.

నాసిరకం నారు అమ్మకాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. దీనిలో భాగంగా నర్సరీల నిర్వహణకు సంబంధించి కొన్ని నిబంధనలు రూపొందించింది. కూర మిరపకాయ నారు 33నుంచి 36 రోజుల వయసు మాత్రమే కలిగి ఉండాలి. టమాట నారు 3 నుంచి 4 వారాలు, వంకాయ 30 నుంచి 35, బొప్పాయి నారు 30 నుంచి 40, మిర్చి నారు 40 నుంచి 45 , బంతినారు 30 రోజుల వయస్సు కలిగి ఉండాలి. వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పుష్పాలు, ఔషధ, సుగంధ ద్రవ్యాల పంటలకు నాణ్యమైన మొక్కల తయారీకి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజును కూడా నిర్ధారించింది. పండ్ల మొక్కల ఉత్పత్తికి రూ.5వేలు, కూరగాయలు, పుష్పాలు, ఔషధ, సుగంధ ద్రవ్యాల నాణ్యమైన మొక్కల తయారీకి రెండు లక్షల మొక్కల ఉత్పత్తికి రూ.వెయ్యి, నాలుగు లక్షల వరకూ పెంపకానికి రూ. వెయ్యి, నాలుగు లక్షలకు పైబడి ఉత్పత్తికి రూ.2,500 చెల్లించాల్సి ఉంటుంది. ఏయే రైతులు ఎంత మేరకు నారు కొన్నారో, పూర్తి వివరాలు నర్సరీల నిర్వాహకుల వద్ద ఉండాలి అనే నిబంధన ఉన్నది. పూర్తి వివరాలకు ఆయా జిల్లాల్లోని ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చు.

– నాగరాజు చంద్రగిరి, 94940 99789

'రైతుబడి'కి ఆహ్వానం

'రైతుబడి' రైతుల కరదీపిక, వేదిక. రైతులంతా తమవైన అనుభవాలను విజయగాథలను 'రైతుబడి' ద్వారా సోదర రైతు మిత్రులతో పంచుకోవచ్చు. తద్వారా సోదర రైతులకు సాగులో మెళకువలను నేర్పినవారవుతారు. నూతన సాగు పద్ధతులు, సాగు పరికరాల గురించి రైతుబడిలో రాయండి. పది మందికి మార్గం చూపించండి.

రచనలు పంపవలసిన చిరునామా:
8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్ నం-10, బంజారాహిల్స్ హైదరాబాద్-500034.
raithubadi@ntdaily.news,
Fax-040-23291118

గురుకుల తెలుగు పేపర్- 2 గ్రాండ్ టెస్ట్

1. జనవాణి పత్రికలో వ్యవహార భాషను మొదట ప్రవేశపెట్టింది?
1) గిడుగు రాంమూర్తి 2) తాపీ ధర్మారావు
3) పింగళి లక్ష్మీకాంతం 4) గురజాడ అప్పారావు

2. 'ఎన్ని తరాలీ సలామీ' అనే కవిత రాసిందెవరు?
1) సికిందర్ 2) గఫార్
3) ఖాదర్ 4) స్కైబాబా

3. 'వరలక్ష్మీత్రిశతి' పేరుతో 300 పద్యాలు రాసిందెవరు?
1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
3) అడవి బాపిరాజు 4) రాయప్రోలు

4. 'నిరుద్ధ భారతం' కావ్యం రచించిందెవరు?
1) సుద్దాల హన్మంతు
2) ప్రజాకవి కాళోజీ
3) గరిమెళ్ల సత్యనారాయణ
4) మంగిపూడి వెంకటేశ్వరశర్మ

5. కిందివాటిలో పర్షియన్ పదం ఏది?
1) మేజా 2) బాతు 3) గసగసాలు 4) గోబీ

6. తిక్కన వాడిన 'తాసు' అనే పదం ఏ భాషా పదం?
1) టర్కీ 2) ఉర్దూ 3) ఒరియా 4) కన్నడ

7. బుర్రకథకు ప్రాణంపోసిన కళాకారుడు?
1) గద్దర్ 2) నజీర్
3) నాజర్ 4) నరసయ్య

8. నగ్నముని దిగంబర కవిత్వంలోకి రాకముందు ప్రచురించిన కవితా సంపుటి ఏది?
1) తొడవిరిగిన తరం 2) కాస్మిక్ జాతి కోసం
3) జైల్లో సముద్రం 4) ఉదయించని ఉదయాలు

9. కిందివారిలో అనుభూతివాద కవిత్వానికి చెందినవారు?
1) ఇస్మాయిల్ 2) మోహన్ ప్రసాద్
3) కొత్తపల్లి శ్రీమన్నారాయణ 4) పైవారందరూ

10. 'టమాటో' అనే పదం ఏ భాష నుంచి దిగుమతి అయ్యింది?
1) పోర్చుగీస్ 2) డచ్చి
3) ఫ్రెంచి 4) ఇటలీ

11. డింగ్‌డాంగ్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిందెవరు?
1) అరిస్టాటిల్ 2) సర్ విలియంజోన్స్
3) జస్పర్సన్ 4) మాక్స్‌ముల్లర్

12. సుగాత్రి-శాలిచుల కథ గల ప్రబంధం ఏది?
1) వసు చరిత్ర 2) కళా పూర్ణోదయం
3) మనుచరిత్ర 4) పాండురంగ మహత్యం

13. 'మన లిపి పుట్టు పుర్వోత్తరాలు' గ్రంథకర్త?
1) బూదరాజు రాధాకృష్ణ 2) భద్రిరాజు కృష్ణమూర్తి
3) తిరుమల రామచంద్ర 4) చేకూరి రామారావు

14. జానపదగేయాలను మొదటసేకరించిప్రచురించిన ఆంగ్లేయుడు?
1) రిచర్డ్ ఎం డార్సన్ 2) జేపీ బోయల్
3) సీపీ బౌన్ 4) డబ్ల్యూజే థామ్స్

15. జానపద సాహిత్యంలో పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా పొందిన తొలి తెలుగువాడు?
1) బిరుదరాజు రామరాజు
2) నేదునూరి గంగాధరం
3) నండూరి రామోహ్మనరావు
4) ఎల్లోరా

16. ధర్మాంగదుని కథ ఉన్న బతుకమ్మ పాట?
1) శ్రీలక్ష్మి నీ మహిమలు గౌరమ్మ చిత్రమై తోచునమ్మ
2) శ్రీలక్ష్మి దేవియు చందమామ సృష్టి బతుకమ్మయో చందమామ
3) శ్రీరాముని తల్లి ఉయ్యాలో ప్రేమతో శాంతనూ ఉయ్యాలో
4) శ్రీగౌరి నీపూజ ఉయ్యాలో చేయబూనితినమ్మ ఉయ్యాలో

17. పోరంకి దక్షిణామూర్తి తెలంగాణ మాండలికంలో రాసిన రచన?
1) రంగవల్లి 2) మూగజీవాలు
3) ముత్యాల పందిరి 4) జల్లికట్టు పాపయ్య

18. సంస్కృత, ప్రాకృత పదాలను ఏమాత్రం మార్పు లేకుండా తెచ్చుకొని ఆయా భాషా ప్రత్యయాలను చేర్చగా ఏర్పడే పదాలు?
1) తద్భవం 2) గ్రామ్యం
3) అన్యదేశం 4) తత్సమాలు

19. వర్ణమాలలోని అంతస్థాలలోని 'ర' దేనికి చెందింది?
1) తాలవ్యం 2) తాడితం
3) కంపిత ధ్వని 4) దంత్యం

20. ద్రుతం అనే సంజ్ఞ గల అక్షరం ఏది?
1) 'క' కారం 2) 'వ' కారం
3) 'న' కారం 4) 'చి' కారం

21. 'మిసిమి' అనే పదానికి అర్థం?
1) నల్లని 2) ముఖం 3) కాంతి 4) పైవన్నీ

22. నీరు అనేది?
1) తత్సవం 2) ఆచ్ఛికం
3) తద్భవం 4) అన్యదేశం

23. జానపద సాహిత్యంపై ఎల్లోరా రాసిన గ్రంథం?
1) సరాగాలు 2) రాగసుధ
3) జానపద సుధానిధి 4) జానపదం

24. కిందివాటిలో పొడుపు కథల లక్ష్యం కానిదేది?
1) సంక్షిప్తత 2) నిగూఢత
3) అర్థరహిత 4) కథాత్మకత

25. కేతిగాడు, బంగారక్క పాత్రలు గల కళారూపం?
1) హరికథ 2) బుర్రకథ
3) తోలు బొమ్మలాట 4) వీధి భాగవతం

26. సయ్యద్ గఫార్ రాసిన 'జన్ను వాంగ్మూలం' కవిత ఏ సంకలనం లోనిది?
1) పదునెక్కుతున్న పాట 2) ఎరుపెక్కుతున్న పాట
3) జల్‌జలా 4) చిక్కనౌతున్న పాట

27. విన్నకోట రవీందర్ రాసిన 'జ్ఞాపకం' కవిత దేనికి చెందింది?
1) భావకవిత్వం 2) మైనార్టీవాదం
3) స్మృతి కవిత్వం 4) అనుభూతివాద కవిత్వం

28. కిందివాటిలో సర్వభక్తిని పొందిన పదం?
1) కస్తూరి 2) ఉవిద 3) అరదం 4)గోధుమ

29. వ్యాకరణ విరుద్ధములైన పదాలను ఏమంటారు?
1) దేశ్యం 2) తత్సమం 3) తద్భవం 4) గ్రామ్యం

30. జానపద విజ్ఞానాన్ని మొదటిసారిగా స్థూలంగా నాలుగు శీర్షి కల కింద విభజించినవారు?
1) అలెన్ డండెస్ 2) రిచర్డ్ యం డార్సన్
3) జేపీ బోయల్ 4) ఎమర్సన్

31. అయ్యో పాలింకిపోవడానికి మందులు ఉన్నట్లు మనసింకిపోవడానికి మందులు ఉంటే బాగుండు అన్నదెవరు?
1) పాటిబండ్ల రజని 2) జయప్రభ
3) ఓల్గా 4) విమల

32. కిందివాటిలో అర్థ సంకోచం జరిగిన పదం?
1) నీక్షా 2) సుల్తాన్ 3) చీర 4) కైంకర్యం

33. రతుజనీన విధానం, జీవకారుణ్యం, త్యాగబుద్ధి గురించి కావ్యం రాసిన తెలంగాణ కవి?
1) దువ్వూరి రామిరెడ్డి
2) గంగుల శాయిరెడ్డి
3) కట్టమంచి రామలింగారెడ్డి
4) వేముగంటి నరసింహాచార్యులు

34. శ్రీనాథుడు కాశీఖండాన్ని ఎవరికి అంకితం ఇచ్చాడు?
1) బెండపూడి అన్నయామాత్యుడు
2) ముమ్మడి శాంతయ్య
3) వీరభద్రారెడ్డి
4) మామిడి సింగన

35. తెలుగులో మాండలిక భాష అని వ్యవహరించెందవరు?
1) వేదం వెంకటరాయ శాస్త్రి 2) పీఎస్ సుబ్రహ్మణ్యం
3) భద్రిరాజు సుబ్రహ్మణ్యం
4) భద్రిరాజు కృష్ణమూర్తి

36. మిన్నేరు, మున్నేరు, సెలయేరు అనేవి?
1) విప్లవ సంపుటాలు
2) అభ్యుదయ కవితా సంపుటాలు
3) స్త్రీవాద సంపుటాలు
4) జానపద సంపుటాలు

37. కిందివాటిలో ద్వ్యంతాలు ఏవి?
1) క, ఖ, గ, ఘ 2) త, థ, ద, ధ
3) ప, ఫ, చ, ఛ 4) చ, ఛ, జ, ఝ

38. దిగంబర కవులు జంగాలచిట్టిచే ఆవిష్కరించిన కవితా సంపుటి ఎన్నోది?
1) ఒకటి 2) రెండు 3) మూడు 4) నాలుగు

39. 'భాష ప్రకృతి సిద్ధమైనదని' భావించింది?
1) సోక్రటీస్ 2) రూసో 3) ప్లాటో 4) అరిస్టాటిల్

40. ఇంజక్షన్‌ను సూదిమందు అనడం ఏ ప్రతి దేయత్వం?
1) వ్యవహార భాషణం 2) మాండలిక భాషణం
3) బాలభాషణం 4) విచిత్ర ప్రతిదేయత్వం

41. 'మా ఊర్లో సముద్రమంత చెరువు ఉన్నది' వాక్యంలో అలంకారం?
1) ఉత్ప్రేక్ష 2) రూపకం 3) ఉపమ 4) అతిశయోక్తి

42. 'గర్వోన్నతి' ఏ సంధి?
1) యణాదేశ 2) విసర్గ 3) గుణ 4) అత్వ

43. 'బూగ' అనే తెలంగాణ పదానికి అర్థం?
1) పెద్ద గిన్నె 2) పళ్లెం 3) తూనీగ 4) చెరువు

44. 'రాముడు వచ్చెను'లో రాముడు?
1) కర్మ 2) కర్త 3) ఉద్దేశ్యం 4)విధేయం

45. తెలుగు జానపద గేయగాథలు రాసిందెవరు?
1) నేదునూరి గంగాధరం
2) నాయిని కృష్ణ కుమారి
3) బి.రామరాజు
4) శ్రీహరి ఆదిశేషరావు

46. పాల్కుర్కి సోమన రాసిన అనుభవసారం ఈ ఛందస్సులో ఉంటుంది?
1) కందం, సీసం 2) ఆటవెలది, తేటగీతి
3) ద్విపద 4) మద్యారూఢ

47. సంస్కృతం, లాటిన్, గ్రీకు ఒకే మూలం నుంచి పుట్టాయని మొదట చెప్పిందెవరు?
1) సర్ విలియం జోన్స్ 2) రాబిన్‌సన్
3) అరిస్టాటిల్ 4) సోక్రటీస్

48. మద్యారూఢ పద్యాలు కనిపించే శాసనం?
1) యుద్ధమల్లుని బెజవాడ శాసనం
2) పోతలూరు శాసనం
3) కందుకూరు శాసనం
4) విరియాల కామసాని శాసనం

49. 'క్షేమము' అనే పదానికి వికృత పదం ఏది?
1) క్షామము 2) సేమం 3) షేమం 4) శేమము

50. 'వీరు వీరుల్ పరార్దుల్ తెల్గుజోదుల్ భళా!' అనే పాదంలో ఉన్న అలంకారం ఏది?
1) వృత్యానుప్రాసం 2) యమకానుప్రాసం
3) లాటానుప్రాసం 4) ఛేకానుప్రాసం

51. ఇతిహాసాన్ని పరిక్రయా పురాకల్పమని రెండు రకాలుగా విభజించిందెవరు?
1) జయదేవుడు 2) క్షేమేంద్రుడు
3) మహిమభట్టు 4) రాజశేఖరుడు

52. 'రెంజిమ్' ఎవరి కలం పేరు?
1) పాణిగ్రాహి 2) ఎండ్లూరి సుధాకర్
3) కేజీ సత్యమూర్తి 4) దామెర రాములు

53. భాష ఎలా పుట్టిందనే విషయంలో మొదట వచ్చిన సిద్ధాంతం ?
1) బౌబౌ సిద్ధాంతం 2) డింగ్‌డాంగ్ సిద్ధాంతం
3) పూపూ సిద్ధాంతం 4) యె-హె-హు సిద్ధాంతం

54. చంద్రుడు చందురుగా మారే ధ్వనిమార్పు?
1) లోప దీర్ఘత 2) వర్ణ సమీకరణం
3) ద్విత్వం 4) స్వరభక్తి

55. 'చేతులు కడుక్కో' అనేది ఏ వాక్యం?
1) ఆశ్చర్యార్థక వాక్యం 2) విధ్యర్థక వాక్యం
3) ప్రశ్నార్థక వాక్యం 4) ప్రార్థనార్థక వాక్యం

56. 'జమికిక' వీరి ప్రధాన వాద్యం?
1) వీరముష్టివారు 2) శారదకాండ్రు
3) పిచ్చకుంట్లవారు 4) బవనీలు

57. తొలి తెలుగు ఛందోలక్షణ గ్రంథం 'కవిజనాశ్రయం' ఎవరు రచించారు?
1) మల్లియ రేచన 2) అద్దంకి గంగాధరకవి
3) నన్నయ 4) తిక్కన

58. ప్రబంధ లక్షణాలు గల తొలి ప్రబంధం ఏది?
1) మనుచరిత్ర – అల్లసాని పెద్దన
2) విజయ విలాసం – చేమకూర వెంకటకవి
3) కుమార సంభవం – నన్నెచోళుడు
4) వసుచరిత్ర–రామరాజు భూషణుడు

59. మార్కండేయ పురాణంలో హరిశ్చంద్రుని భార్య పేరేమి?
1) చంద్రమతి 2) చంద్రముఖి
3) శైభ్య 4) ద్రియ

60. కనపర్తి వరలక్ష్మమ్మ రాసిన 'శారదలేఖలు' పత్రికలో అచ్చయ్యాయి?
1) ప్రమదావనం 2) గృహలక్ష్మి
3) స్వర్గసీమ 4) భారతి

61. గ్రాంథికవాదాన్ని బలపరిచి 'గ్రామ్యవాద విమర్శనం' రాసింది ?
1) మల్లాది సూర్యనారాయణ శాస్త్రి
2) పింగళి లక్ష్మీకాంతం
3) పురాణపండ మల్లయ్య శాస్త్రి
4) కొమర్రాజు లక్ష్మణరావు

62. బొమ్మల రూపంలో ఉండే ఈజిప్షియన్ లిపి ఏది?
1) హైరోగ్లిఫిక్ లిపి 2) క్రీటు లిపి
3) క్యూనిఫారం లిపి 4) సెమిటి లిపి

63. ఒక భాష తన నుంచి ఇతర భాషలకు పదాలను ఇచ్చినట్లయితే ఏమంటారు?
1) ఆదానం 2) ప్రదానం
3) గ్రామ్యం 4) ఆగ్రామ్యం

64. 'స్కంధము' అనే పదానికి నానార్థాలు ఏవి?
1) మేఘం, ఏనుగు, కఠినం, గొప్పది, గట్టి
2) బతుకు, నీళ్లు, గాలి, ప్రాణం
3) బంగారం, ఉమ్మెత్త, సంపెంగ
4) కొమ్మ, ప్రకరణం, సమూహం, శరీరం

65. 'తేజ' అనే పదానికి పర్యాయపదాలు?
1) గుర్రం, అశ్వం, తురగం
2) ఏనుగు, గజము, కరి
3) కాకి, మౌకలి, ధ్వాంక్షం
4) బంగారం, హేమం, సువర్ణం

66. యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి గల పదసము దాయము?
1) పదబంధము 2) మహాకావ్యం
3) వాక్యం 4) లఘుకావ్యం

67. సుగ్రీవ విజయం యక్షగానంలో 'దుందుభి' ఎవరు?
1) సుగ్రీవుని కుమారుడు 2) ఒక నది
3) మాయావి కుమారుడు 4) వాలి కుమారుడు

68. జైమినీ భారతంలో లేని ఇతివృత్తం ఏది?
1) ఉద్దాలక మహర్షి కథ
2) పంచక పురోహితుని కథ
3) ప్రమీలార్జునీయ కథ
4) చంద్రహాస చరిత్ర

69. 'గొంగడి' ఏ భాషాపదం నుంచి తెలుగులోకి వచ్చింది?
1) మళయాలం 2) మరాఠీ
3) సంస్కృతం 4) ప్రాకృతం

70. 'పరివర్తనాత్మక వ్యాకరణ' ప్రతిపాదకుడెవరు?
1) చామ్‌స్కీ 2) జేఆర్ ఫర్త్
3) వెస్టిన్ 4) ఫ్రాంజ్‌బోస్

71. పీఠిక అనే ప్రక్రియకు గల పేర్లు?
1) ప్రస్తావన 2) ఆముఖం
3) పై రెండూ 4) ఏదీకాదు

72. శాసనభాషపై విస్తృత పరిశోధన చేసిందెవరు?
1) భద్రిరాజు కృష్ణమూర్తి 2) బూదరాజు రాధాకృష్ణ
3) బుదాటి రాధాకృష్ణ 4) వేదం వెంకటరాయశాస్త్రి

73. రేడియో, టీవీ, సినిమా, వార్త పత్రికల్లో ఉపయోగించే భాష ?
1) వ్యవహారిక భాష 2) ప్రామాణిక భాష
3) గ్రాంథిక భాష 4) నిర్దేశిత భాష

74. ప్రాచీనకాలంలో పరిమితార్థం ఉండి తర్వాతి కాలంలో విస్తృతార్థం వస్తే దాన్నేమంటారు?
1) అర్థ వ్యాకోచం 2) అర్థాపకర్ష
3) అర్థ సంకోచం 4) సభ్యోక్తి

75. 'కాకోదరం' అంటే ఏమిటి?
1) లావుపొట్ట గలవాడు 2) కాకి
3) అన్నదమ్ములు 4) పాము

76. జానపద గేయాలను సేకరించడంలో తన జీవితకాలాన్ని పూర్తిగా వినియోగించినవాడు?
1) చింతాదీక్షితులు 2) నేదనూరి గంగాధరం
3) బిరుదురాజు రామరాజు 4) శ్రీహరి ఆదిశేషువు

77. బడి పిల్లలు, కాలేజీ పిల్లలపై ప్రభావం చూపిస్తున్న భాష?
1) ప్రామాణిక భాష 2) ప్రసార మాధ్యమాల భాష
3) వ్యవహారిక భాష 4) గ్రాంథిక భాష

78. ఆంధ్రప్రదేశ్ అధికారా భాషా సంఘానికి అధ్యక్షులుగా పనిచేసిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) నాయిని కృష్ణకుమారి
3) పాకాల యశోదారెడ్డి
4) యుద్ధనపూడి సులోచనారాణి

79. 'అర్థపరిణామం' అనే విషయంపై కృషిచేసిన భాషావేత్త ఎవరు?
1) జీఎన్.రెడ్డి 2) కొలుకలూరి ఇనాక్
3) భద్రిరాజు కృష్ణమూర్తి 4) నాయిని కృష్ణకుమారి

80. 'ఓలి' అనే పదానికి ప్రకృతి పదం ఏది?
1) ఆహారం 2) హోళి 3) బరిమ 4) ఆళి

81. ఒకసారి సంధి జరిగి, మరోసారి సంధి జరగకపోవడాన్ని వ్యాకరణ పరిభాషలో ఏమంటారు?
1) నిత్యం 2) వైకల్పికం 3) బహుళం 4) నిషేధం

82. సంస్కృతంలో పొడుపు కథను ఏమంటారు?
1) ప్రవేశిక 2) ప్రవళిక 3) ప్రహేళిక 4) పైవన్నీ

83. కిందివాటిలో ఆవుపులి కథ ఇతివృత్తం కలది?
1) కొఱవి గోపరాజు – సింహాసన ద్వాత్రింశిక
2) అనంతామాత్యుడు – భోజరాజీయం
3) జక్కన – విక్రమార్క చరిత్ర
4) గౌరన–నవనాథ చరిత్ర

84. యాదృచ్ఛిక భావ వినిమయానికి ఉపయోగపడే భాష ఏది?
1) పాఠశాల భాష 2) పరిసరాల్లో భాష
3) ప్రామాణిక భాష 4) వైయుక్తిక భాష

85. 'ఇంతితై వటుడింతై దానింతైనభో వీధిపై' అనే పద్యం ఏ సందర్భంలోనిది?
1) బలి చక్రవర్తి వామనుడికి దానం చేసే సందర్భం
2) బలిచక్రవర్తిని దానమడిగిన వామనుడు వినువీధుల పైకి వ్యాపించిన సందర్భం
3) బలిచక్రవర్తిని దానమీయవద్దని శుక్రాచార్యుడు వారించిన సందర్భం
4) ఏది ఏమైనా దానం చేసి తీరుతామని బలిచక్రవర్తి శుక్రాచార్యుడితో అన్న సందర్భం

86. 'పొడుస్తున్న పొద్దు మీద' అనే తెలంగాణ ఉద్యమ పాట రాసింది?
1) విమలక్క 2) గద్దర్
3) దేశపతి శ్రీనివాస్ 4) గోరేటి వెంకన్న

87. తెలుగురాని ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా భాషా ప్రయోగశాలను నిర్వహిస్తున్నదెవరు?
1) తెలుగు అకాడమీ
2) అధికార భాషా సంఘం
3) అఖిల భారత తెలుగు సంఘం
4) తెలుగు భాషావాదుల సంఘం

88. 'కరణం' అంటే ఏమిటి?
1) ముఖ యంత్రంలో కదలలేని భాగం
2) శ్వాసనాళం
3) ముఖ యంత్రంలో కదలే భాగం
4) నాదతంత్రులు

89. చెర్విరాల భాగయ్య రచించిన 'కిరాతార్జున చరిత్రం' అనేది ఏ ప్రక్రియ?
1) కథాకావ్యం 2) ప్రబంధం
3) యక్షగానం 4) వచన కవిత

90. సామల సదాశివ ఏ రచనకు 2011లో కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించింది?
1) అమ్జద్ రుబాయిలు 2) యాది
3) సంగీత శిఖరాలు 4) స్వర లయలు

91. గారడి చేస్తుండ్రు పాట ఎవరు రాశారు?
1) సిధారెడ్డి 2) కేసీఆర్
3) అభినయ శ్రీనివాస్ 4) గిద్దె రామనర్సయ్య

92. కిందివారిలో దాశరథి శతకం రచించిదెవరు?
1) త్యాగయ్య 2) క్షేత్రయ్య
3) రామదాసు 4) శ్యామయ్య

93. కిందివాటిలో రేవతిదేవి రచన ఏది?
1) శిక్ష 2) పెద్దవనీ చెప్తా
3) అనురాగ దగ్ధ సమాధి 4) మూగవోయిన గొంతు

94. విజయరాఘవ నాయకుడిచే కనకాభిషేకం చేయించుకున్న విదుషీమణి?
1) రంగాజమ్మ 2) ముద్దు పళని
3) మధురవాణి 4) రామభద్రాంబ

95. చేమకూర వెంకటకవి బిరుదు ఏది?
1) వేదాంతచార్య 2) శ్లేషయమక చక్రవర్తి
3) కవికుల సార్వభౌమ 4) భవ్య భారత

96. 'మన వేమన' అనే గ్రంథాన్ని ఎవరు రచించారు?
1) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
2) కట్టమంచి రామలింగారెడ్డి
3) ఎన్.గోపి 4) దువ్వూరి రామారెడ్డి

97. మతాల సరిహద్దులను చెరిపిన స్నేహం గురించి కేశవస్వామి కథ?
1) షరీఫా 2) కేవలం మనుషులం
3) అదృష్టం 4) రూహీఆసా

98. ముక్కంటి ఏ సమాసం?
1) బహువ్రీహి 2) ద్విగు
3) విశేషణ పూర్వపద 4) ఏదీకాదు

99. కిందివాటిలో అవధాన ప్రక్రియకు సంబంధించింది?
1) నిషిదాక్షరి 2) పుష్పగణనం
3) చక్రవాళం 4) సమస్యాపూరాణం

100. 'రహస్యద్వారం' హైకుల సంపుటిని రచించిన కవి?
1) ఇస్మాయిల్ 2) పెన్నా శివరామకృష్ణ
3) బీవీవీ ప్రసాద్ 4) గాలి సాసరరెడ్డి

దివిజక్ష్మారుహ ధేనురత్న ఘనభూ! తిన్ ప్రస్ఫురద్రత్న సా
నువు నీవిల్లు, నిధీశ్వరుండు సఖు, ౘడ! ర్ణోరాశి కన్యావిభుం
డు విశేషార్చకుఁడింక నీకెన ఘనుం! డున్ గల్గునే నీవు చూ
చి విచారింపవు లేమి నెవ్వఁడుడుపున్! శ్రీకాళహస్తీశ్వరా!

101. 'ఈ పద్యంలో అర్ణోరాశి కన్యావిభుండు' అని అన్నాడు. అంటే ?
1) బ్రహ్మ 2) శివుడు 3) విష్ణువు 4) కుబేరుడు

102. ఈ పద్యం ఏ ఛందస్సుకు సంబంధించింది?
1) శార్దూలం 2) ఉత్పలమాల
3) చంపకమాల 4) మత్తేభం

103. 'నెల్లూరి కేశవస్వామి ఉత్తమ కథలు' సంపుటికి పీఠిక రాసిన వారెవరు?
1) ఆదిరాజు వీరభద్రరావు 2) గూడూరి సీతారం
3) ఇరువంటి కృష్ణమూర్తి 4) సలంద్ర లక్ష్మీనారాయణ

104. 'కీర్తింతురెద్దానికీర్తి గంధర్వులు గాంధర్వమున యక్షగాన సరణి' అని శ్రీనాథుడు ఏ రచనలో పేర్కొన్నాడు?
1) శివరాత్రి మహత్యం 2) హరవిలాసం
3) భీమేశ్వర పురాణం 4) కాశీఖండం

105. సువ్వీసువ్వీ సువ్వాలమ్మ అనే కీర్తనను రాసిందెవరు?
1) సినారే 2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) అన్నమయ్య 4) త్యాగయ్య

106. అద్దంకి గంగాధర కవి-తపతీ సంవరణోపాఖ్యానాన్ని ఎవరికి అంకితం చేశాడు?
1) ఇబ్రహీంకుతుబ్‌షా 2) కులికుతుబ్‌షా
3) అమీన్ ఖాన్ 4) కందుకూరి రుద్రకవి

107. అచ్చ తెలుగు కావ్యం యయాతి చరిత్ర రచించిదెవరు?
1) పొన్నగంటి తెలగన 2) కూచిమంచి తిమ్మన
3) మరిగంటి సింగరాచార్యులు 4) కందుకూరి రుద్రకవి

108. మరిగంటి సింగనాచార్యులు రచించిన కావ్యం?
1) సీతాకల్యాణం 2) రామకృష్ణ విజయం
3) శ్రీరంగ శతకం 4) పైవన్నీ

109. 'కాలరేఖలు' నవల రాసిందెవరు?
1) నిఖిలేశ్వర్ 2) అంపశయ్య నవీన్
3) కొలకలూరి ఇనాక్ 4) ఆరుద్ర

110. తెలుగు భాషకు ప్రాచీన హోదా లభించడానికి కారణమైన తెలంగాణ శాసనం ఏది?
1) జీవవల్లభుని కందపద్యాల శాసనం
2) విరియాక కామసాని గూడురు శాసనం
3) ఆత్మకూరు ఆటవెలది శాసనం 4) ఏదీకాదు

111. కిందివాటిలో 1910కి సంబంధించింది ఏది?
1) రాయప్రోలు తొలి కవిత –లలిత
2) వ్యవహారిక భాషోద్యమం–గిడుగు
3) దిద్దుబాటు ఆంధ్రభారతిలో అచ్చయింది
4) అన్నీ సరైనవే

112. తొలి తెలుగు రామాయణం ఏది?
1) మొల్ల రామాయణం 2) భాస్కర రామాయణం
3) రంగనాథ రామాయణం 4) నిర్యోష్ఠ రామాయణం

113. సైదం అనే తెలంగాణ పదానికి అర్థం ఏమిటి?
1) జాగ్రత్త 2) జలుబు 3) గోధుమ పిండి 4) నిజం

114. తెలంగాణ భీష్ముడిగా ప్రసిద్ధి చెందినవాడెవరు?
1) దాశరథి 2) ఆదిరాజు వీరభద్రరావు
3) నెల్లూరి కేశవస్వామి 4) వట్టికోల ఆళ్వారుస్వామి

115. మహాప్రస్థానానికి పీఠిక రాసిందెవరు?
1) గురజాడ 2) దువ్వూరి 3) చలం 4) సినారె

116. తొలి తెలుగు సాంఘిక పద్యనాటకం?
1) మంజరి మధుకరీయం 2) కన్యాశుల్కం
3) రామరాజు చరి 4) నందక రాజ్యం

117. నాటిక ప్రదర్శన కాలపరిమితి ఎంత?
1) 20 నిమిషాల నుంచి 1 గంట వరకు
2) 20 నిమిషాల నుంచి 45 నిమిషాల వరకు
3) 10 నిమిషాల నుంచి 30 నిమిషాల వరకు
4) 45 నిమిషాల నుంచి 1 గంట వరకు

118. కనపర్తి వరలక్ష్మమ్మ రాసిన శారద లేఖలు ఏ పత్రికలో అచ్చయ్యాయి?
1) ప్రమదావనం 2) గృహలక్ష్మి
3) స్వర్గసీమ 4) భారతి

119. పీఠిక అనే ప్రక్రియకు గల పేర్లు?
1) ప్రస్తావన 2) ఆముఖం 3) పైరెండూ 4) ఏదీకాదు

120. 'చెయ్యెతి జైకొట్టు తెలుగోడా' గేయం రాసిందెవరు?
1) గద్దర్ 2) సుద్దాల హన్మంతు
3) వేమని శ్రీకృష్ణ 4) రాయప్రోలు

121. కింది వాటిలో జానపద సాహిత్యానికి చెందినవి?
1) బతుకమ్మ పాటలు 2) సామెతలు
3) పొడుపు కథలు 4) పైవన్నీ

122. 'మావూరి ముచ్చట్లు' కథల సంపుటి ఎవరిది?
1) నాయిని కృష్ణకుమారి 2) మాచిరెడ్డి సులోచన
3) పాకాల యశోదారెడ్డి 4) మాలతీ చందూర్

123. అడవి బాపిరాజుగారి ఊహా ప్రేయసి?
1) ఊర్వశి 2) సౌధామిని
3) హృదయేశ్వరి 4) శశికళ

124. కింది వాటిలో పతంజలి రాసినది ఏది?
1) అష్టాధ్యాయి 2) మహాభాష్యం
3) కాతంత్ర వ్యాకరణం 4) రూపమాల

125. తెలుగులో తొలి రాజకవి ఎవరు?
1) నన్నె చోడుడు 2) పాల్కురికి సోమన
3) శ్రీపతి పండితుడు 4) శ్రీనాథుడు

126. మనుచరిత్ర ఎన్ని అశ్వాసాల కావ్యం?
1) 5 2) 4 3) 6 4) 8

127. 'వటుని కాళ్లు గడుగ వర హేమ ఘటమున జలముదెచ్చె భర్త సన్నయెఱిగి' ఇది ఏ పద్యపాదం?
1) ఆటవెలది 2) తేటగీతి
3) కందము 4) ఉత్పలమాల

128. 'ఆంధ్రకవితా గురుడని' మార్కండేయ పురాణంలో మారన ఎవరిని కొనియాడాడు?
1) పాల్కురికి సోమన 2) నన్నయ
3) పండితారాధ్యుడు 4) శ్రీనాథుడు

129. ముకురాల రామారెడ్డి రాసిన గేయ సంపుటి?
1) మేఘదూత 2) హృదయశైలి
3) విడిజోడు 4) వేడిగాలి

130. 'అన్నీ అధ్యయనం చెయ్' అనే విప్లవ కవిత రాసిందెవరు?
1) అనిశెట్టి ప్రభాకర్ 2) చెరబండరాజు
3) సతీష్‌చందర్ 4) నందిని సిధారెడ్డి

131. 'కాశీఖండం, శివరాత్రి మహత్యం' ఈ రెండింటిలోనూ ఉన్న పద్యం?
1) కమల నయన 2) కంటికి నిద్రవచ్చునే
3) అరుణగభస్తి బింబం 4) ఉన్న ఊరును కన్న తల్లియు

132. వ్యవహారిక భాష ప్రారంభమైన ఏడాది?
1) 1911 2) 1910 3) 1912 4) 1909

133. గాంధీజీ మరణవార్త విని ఉద్వేగపూరితంగా 'క్షమామూర్తి' పేరుతో కవిత రాసిందెవరు?
1) వట్టికోట అళ్వారుస్వామి 2) శ్రీశ్రీ
3) దాశరథి కృష్ణమాచార్యులు 4) కాళోజీ

134. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
1) యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ 2) దాశరథి కృష్ణమాచార్య
3) సి. నారాయణరెడ్డి 4) శ్రీశ్రీ

135. మద్యారూఢ పద్యాలు కనిపించే శాసనం ఏది?
1) విరియాన కామసాని శాసనం
2) పోతలూరు శాసనం 3) కందుకూరి శాసనం
4) యుద్ధమల్లుని బెజవాడ శాసనం

136. 'చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా' గేయం రాసిందెవరు?
1) గద్దర్ 2) సుద్దాల హన్మంతు
3) వేముల శ్రీకృష్ణ 4) రాయప్రోలు

137. కాసె సర్వప్ప రాసిన చారిత్రక గ్రంథం ఏది?
1) రామరాజీయం 2) సిద్దేశ్వర చరిత్ర
3) చిత్రభారతం 4) వరదరాజు స్తుతి

138. కింది వాటిలో దాశరథి రాసిన 'నవమి' ఏ సంకలనం?
1) రేడియో నాటికల సంకలనం
2) లలిత గీతాల సంపుటి
3) విప్లవ గీతాల సంపుటి 4) కథల సంపుటి

139. 'అక్క మహాదేవి చరిత్ర' యక్షగానం రాసినది ఎవరు?
1) ముద్దు పళని 2) రంగాజమ్మ
3) తరిగొండ వెంగమాంబ 4) బాల పాపాంబ

140. ఇతిహాసమైన రామాయణానికిగల పేరు?
1) సీతయాశ్చరితం మహత్ 2) పౌలస్త్య వధ
3) సుగ్రీవ విజయం 4) 1, 2

141. 'అతీతార్థ ప్రాధాననాథితిహాస:' అని చెప్పినవాడు?
1) రాజశేఖరుడు 2) అభినవ సప్తుడు
3) భోజుడు 4) ఆనందవర్ధనుడు

142. దాశరథి రచించిన 'ఆ చల్లని సముద్రగర్భం' ఏ కవితా సంపుటిలోనిది?
1) రుద్రవీణ 2) అగ్నిధార
3) నేత్ర పర్వం 4) కవితాపుష్పకం

143. పురాణం పంచ లక్షణం అని చెప్పినది ఎవరు?
1) మమ్మాటుడు 2) అభినవగుప్తుడు
3) అమరసింహుడు 4) ఉద్భటుడు

144. ద్వ్యర్థి కావ్యమైన 'నైషద పారిజాతీయం' ఎవరు రచించారు?
1) రామరాజ భూషణుడు 2) నంది తిమ్మన
3) కృపాధ్వరి 4) శ్రీనాథుడు

145. కింది వాటిలో పద్య ప్రక్రియ కానిది?
1) కావ్యం 2) ఆశువు
3) పురాణం 4) యక్షగానం

146. కింది వాటిలో పంచ సంధులు కలిగివుండే ప్రక్రియ ఏది?
1) యక్షగానం 2) ప్రబంధం
3) నాటకం 4) బుర్రకథ

147. వ్యాస చంద్రిక అనే వ్యాస సంకలనం ఎవరిది?
1) కందుకూరి వీరేశలింగం 2) గురజాడ అప్పారావు
3) సామినేని నరసింహం 4) కుందుర్తి

148. 'ఏకాంశ వ్యగ్రమై స్వయం సమగ్రమైన కథాత్మక వచన ప్రక్రియ' కథానిక అని అన్నది ఎవరు?
1) కొడాడ రామచంద్రశాస్త్రి 2) పోరంకి దక్షిణ మూర్తి
3) మాదిరాజు రంగారావు 4) జాషువా

149. 'జీవన యానం' ఎవరి ఆత్మకథ?
1) దాశారథి కృష్ణమాచార్య 2) తిరువాల రామచంద్ర
3) దాశరథి రంగాచార్య 4) కాళోజీ

150. తొలి విషాదాంత నాటకం 'విషాద సారంగధర' రచించిన వారు?
1) ధర్మవరం కృష్ణమాచార్యులు
2) కొరాడ రామచంద్ర శాస్త్రి
3) కొక్కొండ వెంకటరత్నం పంతులు
4) తాపీ ధర్మారావు

నెమ్మాని శ్రీదేవి
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
జెడ్‌పీహెచ్‌ఎస్, పల్లెర్ల,
ఆత్మకూర్ (ఎం),
యాదాద్రి భువనగిరి జిల్లా



జవాబులు

1.2	2.1	3.2	4.4	5.3
6.2	7.3	8.4	9.4	10.1
11.4	12.2	13.3	14.2	15.1
16.2	17.3	18.4	19.2	20.3
21.3	22.3	23.1	24.3	25.3
26.1	27.4	28.3	29.4	30.2
31.1	32.3	33.2	34.3	35.1
36.4	37.2	38.2	39.3	40.3
41.4	42.3	43.3	44.3	45.2
46.1	47.1	48.1	49.2	50.4
51.4	52.3	53.1	54.4	55.2
56.4	57.1	58.3	59.3	60.2
61.3	62.1	63.2	64.4	65.1
66.3	67.3	68.2	69.2	70.1
71.3	72.2	73.2	74.1	75.4
76.2	77.2	78.3	79.1	80.4
81.2	82.3	83.2	84.2	85.2
86.2	87.1	88.3	89.3	90.4
91.2	92.3	93.3	94.1	95.2
96.3	97.2	98.1	99.3	100.2
101.3	102.4	103.2	104.3	105.3
106.1	107.1	108.4	109.2	110.1
111.4	112.3	113.3	114.2	115.3
116.4	117.1	118.2	119.3	120.3
121.4	122.3	123.4	124.2	125.1
126.3	127.1	128.2	129.2	130.1
131.4	132.2	133.3	134.2	135.4
136.3	137.2	138.1	139.4	140.4
141.3	142.2	143.3	144.3	145.4
146.3	147.2	148.2	149.3	150.1


మా చిత్రానికి ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు
వినాయక చవితి శుభాకాంక్షలు
మీ
మిర్యాల రవీందర్ రెడ్డి
MIRYALA SATHYANARAYANA REDDY PRESENTS
DWARAKA CREATIONS
జయ జానకి నాయక
విజయవంతమైన
3
వారం
MIRYALA RAVINDER REDDY BOYAPATI SREENU
DEVI SRI PRASAD
CHITYALA SAIKUMAR REDDY
M.RATHNAM RISHI PUNJABI SAHI SURESH KOTAGIRI VENKATESWARA RAO RAM-LAXMAN PREM RAKSHITH VAMSI SHEKAR


UV creations
వినాయకచవితి
శుభాకాంక్షలు
మహానుభావుడు
vamsi-pramod maruthi
thaman ss nizar shafi skn
kotagiri venkateswara rao n sundeep raveendar
venkat satya g


V CREATIONS
KALAIPPULI S. THANU
RAGHUVARAN IS BACK
WUNDERBAR FILMS PVT.LTD
FROM TODAY
DHANUSH
KAJOL
IN
విఐపి 2
STORY - DIALOGUES
DHANUSH
SCREENPLAY - DIRECTION
SOUNDARYA RAJINIKANTH
SAMEER THAHIR SEAN ROLDAN ANIRUDH PRASANNA GK ARVIND ASHOK KUMAR
SATHEES KUMAR ANL ARASU MALINI BANERJI POORNIMA RAMASWAMY TAPAS NAYAK
HARIHARA SUTHAN BOSCO CAESAR, BASKAR S.VINOD S.P. CHOKALINGAM PULAGAM CHINNARAYANA
ADDITIONAL DIALOGUES SAMRAT LYRICS CHANDRABOSE & ANANTHA SRIRAM
CO- PRODUCED BY D. PARANTHAMAN A.K.NATARAJ
PRODUCED BY KALAIPPULI S. THANU & DHANUSH



సెన్సెక్స్	నిఫ్టీ
31,596	9,857
↗ 28	↗ 5

బంగారం ధరలు

ముంబై

24 క్యారెట్లు	29,060
22 క్యారెట్లు	28,910
వెండి (కిలో)	38,710

ముడి చమురు (బ్రెంట్)

↘ 51.85

ఈపీఎఫ్‌వోలో పేపర్ రహిత సేవలు

వచ్చే ఏడాది నుంచి అమల్లోకి..



న్యూఢిల్లీ, ఆగస్టు 24: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) కూడా పేపర్ రహిత సేవలు అందించడానికి సిద్ధమైంది. వచ్చే ఏడాది ఆగస్టు నుంచి అన్ని రకాల సేవలను ఆన్‌లైన్‌లోనే అందించనున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన డిజిటల్ ఇండియాలో భాగంగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో ఐదు కోట్ల మంది సభ్యులకు మేలు కలుగనున్నది. అధికారిక గుర్తింపు పొందిన సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ఈపీఎఫ్, పెన్షన్, బీమా సేవలు అందిస్తున్న ఈపీఎఫ్‌వో బాడీ ఇప్పటికే ఈపీఎఫ్ విత్‌డ్రాలను ఆన్‌లైన్ ద్వారా చేసుకునే అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ ద్వారా అన్ని రకాల సేవలు అందనుండటంతో ఉద్యోగుల అవినీతి, వేధింపులు తగ్గే అవకాశం ఉంది. వచ్చే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ఈపీఎఫ్‌వోలో పేపర్ రహిత సేవలకు శ్రీకారం చుట్టనున్నట్లు సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వీపీ జాయ్ తెలిపారు. పేపర్ రహిత సేవలు అందుబాటులోకి వస్తే ఉద్యోగులు కార్యాలయాల చుట్టు తిరగాల్సిన అవసరం లేదు. అలాగే ఈపీఎఫ్‌వో సభ్యులకు గృహ పథకం అందించేదానిపై చర్చలు జరుగుతున్నాయని ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఈపీఎఫ్‌వో వద్ద రూ.10 లక్షల కోట్ల కార్పస్ ఫండ్ ఉంది.

కోడిగుడ్ల ధరలు

	నెక్	హెచ్ఎల్ఎఫ్‌పి
హైదరాబాద్	355-00	355-00
రంగారెడ్డి	355-00	355-00
మెదక్	355-00	355-00
కరీంనగర్	357-00	---
వరంగల్	357-00	---
రిటైల్ ప్రైస్	4-15	4-15

చికెన్ ధరలు

ఫారం ధర	82.00
రిటైల్ లైవ్	97.00
డ్రెస్డ్	136.00
స్కిన్‌లెస్	160.00

బీవోఐ డిపాజిట్లపై వడ్డీరేట్ల తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 24: డిపాజిట్లపై వడ్డీరేట్ల తగ్గింపు జాబితాలోకి తాజాగా ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ ఇండియా(బీవోఐ) చేరింది. రూ.50 లక్షల లోపు డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేటును అరశాతం కోత విధించడంతో 3.5 శాతానికి చేరుకుంది. రూ.50 లక్షలు అపై డిపాజిట్లపై మాత్రం 4 శాతం వడ్డీరేటును యథాతథంగా కొనసాగిస్తున్నట్లు బ్యాంక్ ప్రకటించింది. గురువారం నుంచి డిపాజిట్లపై రెండు రకాల వడ్డీరేట్లను ప్రవేశపెడుతున్నట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. జూలై 31న దేశంలో అతిపెద్ద ఆర్థిక సేవల సంస్థ ఎస్బీఐ..డిపాజిట్లపై వడ్డీరేటును 4 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గించింది. ఇప్పటికే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్ణాటక బ్యాంకులు వడ్డీరేట్లలో కోత పెట్టాయి.

ఎయిర్ ఇండియా సీఎండీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బన్సల్



న్యూఢిల్లీ, ఆగస్టు 24: ప్రభుత్వరంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా మధ్యంతర చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి రాజీవ్ బన్సల్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..సంస్థను లాభాల బాట పట్టించేందుకు కృషి చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సంస్థకు రూ.50 వేల కోట్ల అప్పు ఉంది. అలాగే 2015-16 ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా లాభాలను ప్రకటించింది. ఇతర విమానయాన సంస్థలకు పోటీగా కంపెనీ పనితీరును మెరుగు పరుచడానికి కృషి చేయనున్నట్లు, ముఖ్యంగా వినియోగదారులు సంతృప్తే మా ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. రైల్వే బోర్డు చైర్మన్‌గా నియమితులైన లోహాని స్థానంలో బన్సల్ నియమితులైన విషయం తెలిసిందే. జాతీయ సంస్థకు బాధ్యతలు స్వీకరించడం గర్వంగా ఉందని, అందివచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. అదనపు కార్యదర్శి, ఆర్థిక సలహాదారుడిగా పెట్రోలియం మంత్రిత్వ శాఖకు సేవలు అందిస్తున్న బన్సల్‌ను బుధవారం ఎయిర్ ఇండియా సీఎండీగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఐఐటీ ఢిల్లీలో సివిల్ ఇంజినీరింగ్ చేసిన బన్సల్..ఇక్ఫై హైదరాబాద్‌లో ఫైనాన్స్‌లో డిప్లొమా చేశారు.

అమ్మకానికి ఎయిర్ ఇండియా 27 ఆస్తులు

ప్రభుత్వరంగ సంస్థ ఎయిర్ ఇండియా..నిధుల సేకరణలో భాగంగా పలు ఆస్తులను అమ్మకానికి పెట్టింది. సుమారు రూ.500 కోట్ల నిధులను సేకరించే ఉద్దేశంలో భాగంగా దాదాపు 27 నివాస వాణిజ్య స్థలాలను విక్రయానికి పెట్టింది. సంస్థలో పెట్టుబడులు ఉపసంహరణలో భాగంగా ఇది కూడా ఒక భాగమేనని కంపెనీ వర్గాలు వెల్లడించారు. వచ్చే నెల 6తో బిడ్డింగ్ దాఖలు గడువు ముగియనున్నదని పేర్కొంది. ముంబై, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, తిరువనంతపురం, అహ్మదాబాద్, పుణె, గోవా, లక్నో, గ్వాలియర్‌లలో ఉన్న ఆస్తులను అమ్మకానికి పెట్టింది. వీటిని విక్రయించడం ద్వారా రూ.500 కోట్ల నిధులు రావాచ్చునని సంస్థ భావిస్తున్నది. ఇప్పటికే ముంబైలోని నాలుగు స్థలాలను ఎస్బీఐకి రూ.90 కోట్ల విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నది. కంపెనీలో వాటా విక్రయించడానికి కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే పచ్చజెండా ఊపింది. ఇందుకోసం కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. మార్చి నాటికి కంపెనీకి రూ.48,876.81 కోట్ల అప్పు ఉంది.

ట్రయింఫ్ నుంచి సరికొత్త బైకు

ధర రూ.8.10 లక్షలు



న్యూఢిల్లీ, ఆగస్టు 24: బ్రిటన్‌కు చెందిన లగ్జరీ బైకుల తయారీ సంస్థ ట్రయింఫ్ మోటార్‌సైకిల్..స్ట్రీట్ స్క్రాంబ్లర్‌లో సరికొత్త వెర్షన్‌ను దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఢిల్లీ షోరూంలో ఈ బైకు రూ.8.10 లక్షలకు లభించనున్నది. 900 సీసీ ఇంజిన్‌తో రూపొందించిన ఈ బైకులో ఐదు గేర్లు, భద్రత ప్రమాణాలకోసం యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు కంపెనీ ఎండీ విమల్ సుంబ్లే తెలిపారు. యువతను ఆకట్టుకోవడంలో భాగంగా ఈ బైకు పనితీరును మెరుగు పరిచినట్లు, ముఖ్యంగా వినియోగదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా పలు మార్పులు చేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా సంస్థకు ఉన్న 14 డీలర్లతోనే బైకులను విక్రయిస్తున్నది. మానెసర్ వద్ద అసెంబ్లింగ్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నది.

అపెక్స్ ఫ్రోజెన్ ఐపీవోకి అపూర్వ స్పందన

హైదరాబాద్, ఆగస్టు 24: రాష్ర్టానికి చెందిన ప్రముఖ రొయ్యల ఎగుమతి సంస్థ అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ ఐపీవోకి అపూర్వ స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్ల కంటే ఆరు రెట్లు అధికంగా బిడ్లు దాఖలయాయి. సంస్థ జారీ చేసిన 3,78,71,280 షేర్లకుగాను 62,10,000 షేర్ల కొనుగోలుకు బిడ్లు వచ్చాయని కంపెనీ వెల్లడించింది. దీంతో ఐపీవో ద్వారా రూ.152 కోట్ల నిధులను సేకరించింది. అధిక నికర విలువ కలిగిన వ్యక్తిగత పెట్టుబడిదారులకోసం జారీ చేసిన షేర్లలో 7.82 రెట్లు అధికంగా బిడ్లు దాఖలవగా, రిటైల్ రంగానికి కేటాయించిన షేర్లలో 8.46 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి. ఈ నెల 22న ప్రారంభమైన ఐపీవో గురువారం ముగిసింది. యాంకర్ పెట్టుబడిదారుల నుంచి సంస్థ రూ.43 కోట్ల నిధులను సేకరించింది.

నీలేకనికే ఇన్ఫీ పగ్గాలు

సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్

చైర్మన్‌గా నియమితులైన వ్యవస్థాపక సభ్యుడు

తమ పదవులకు రాజీనామా చేసిన శేషసాయి, వేంకటేషన్

బోర్డుకు గుడ్‌బై పలికిన విశాల్‌సిక్కా, జెఫర్ ఎస్ లేమన్, జాన్ హెట్చ్‌మెండీ



బెంగళూరు, ఆగస్టు 24:

అందరూ అనుకున్నట్లే జరిగింది. ఇన్ఫోసిస్‌లో జరుగుతున్న కీలక పరిణామాల్లో కంపెనీ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తిదే పైచెయి అయింది. దేశంలో రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నందన్ నీలేకని తిరిగి మాతృ సంస్థలో చేరారు. నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఆయన్ని నియమిస్తూ అధికారికంగా ప్రకటించారు. ఈ నియామకం వెంటనే అమలులోకి రానున్నట్లు కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. ఇప్పటి వరకు ఇన్ఫీ చైర్మన్‌గా వ్యవహరించిన ఆర్ శేషసాయి, కో-చైర్మన్ రవి వెంకటేశన్‌లు అనూహ్య పరిణామాల మధ్య గురువారం రాజీనామా చేశారు. 62 ఏండ్ల వయసు కలిగిన నీలేకనిని శేషసాయి స్థానంలో నియమిస్తూ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. అయితే వీరిలో రవి వెంకటేశన్ స్వతంత్ర డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. దీంతోపాటు విశాల్ సిక్కా, జెఫ్రీ ఎస్ లెహమన్, జాన్‌ఎట్కెమెండీలు ఇండిపెండెంట్ బోర్డు డైరెక్టర్ పదవులకు రాజీనామా చేశారు. దీంతో సంస్థలో బోర్డు సభ్యుల సంఖ్య తొమ్మిదికి తగ్గింది. నీలేకనిని కంపెనీ బోర్డు చైర్మన్‌గాను, నాన్-ఎగ్జిక్యూటివ్, నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా కూడా కొనసాగనున్నారు. కంపెనీ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణ మూర్తి తర్వాత నీలేకని 2002 ఏప్రిల్‌లో సీఈవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2009 వరకు ఈ పదవిలో కొనసాగారు. ఆ తర్వాత నీలేకని..యూనిక్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఇండియా(ఆధార్) పథకం రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు. నీలేకని సారథ్యంలో సంస్థ 42 శాతం మేర వృద్ధిని సాధించింది. ప్రస్తుతం సంస్థలో ఆయనకు 2.29 శాతం వాటా ఉంది. రాజీనామా చేసిన అనంతరం శేషసాయి మాట్లాడుతూ.. నీలేకనికి స్వాగతం పలుకుతున్నట్లు, ప్రస్తుత పరిస్థితుల్లో సంస్థను సరైన దిశలో పెట్టే సత్తా ఆయనకే మాత్రమే ఉందని వ్యాఖ్యానించారు. సీఈవోపదవికి విశాల్ సిక్కా రాజీనామాతో తీవ్ర సంక్షోభంలో పడిపోయిన సంస్థను మళ్లీ గాడిలో పెట్టే సత్తా నీలేకనికి మాత్రమే ఉందని ఇప్పటికే విశ్లేషకులు, ఫండ్ సంస్థలు, ఇన్ఫీ మాజీ ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు. దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు ఏకంగా బోర్డుకు లేఖ రాశారు కూడా. సంస్థ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి ఆరోపణలతోనే కలత చెంది రాజీనామా చేసినట్లు సిక్కా గతంలో ప్రకటించారు. అయినప్పటికీ తన స్థానంలో నూతన వ్యక్తిని నియమించేవరకు వైస్-చైర్మన్‌గా కొనసాగాలని సంస్థ సూచించింది.

సంతోషంగా ఉంది: నీలేకని

ఇన్ఫోసిస్‌కు తిరిగి రావడం సంతోషంగా ఉందని నందన్ నీలేకని ప్రకటించారు. గురువారం నుంచి నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తాను..నా సహచరులతో కలిసి భవిష్యత్తు కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కంపెనీ ఖాతాదారులకు, వాటాదారులకు, ఉద్యోగులకు, మంచి ఫలితాలు ఇవ్వడమే తమ ముందు ఉన్న ముఖ్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మూడేండ్లుగా సీఈవోగా విధులు నిర్వహించిన సిక్కాకు ధన్యవాదాలు చెప్పారు. భవిష్యత్తులో ఆయనకు అంతా మంచే జరుగాలని కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు.

రెండేండ్లలో 8 శాతం వృద్ధి !

మూడేండ్ల ప్రణాళికపై నీతి ఆయోగ్




న్యూఢిల్లీ, ఆగస్టు 24: వచ్చే రెండేండ్ల నుంచి మూడేండ్లకాలంలో 8 శాతం వృద్ధి సాధించే సత్తా భారత్‌కు ఉందని నీతి ఆయోగ్ వెల్లడించింది. ఇదే సమయంలో మరిన్ని సంస్కరణలు ప్రకటిస్తే వృద్ధికి ఢోకా లేదని, 125 కోట్ల మంది జనాభా కలిగిన భారత్ ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధి దేశంగా కొనసాగుతుందని తెలిపింది. 2017-18 నుంచి 2019-20 మధ్యకాలంలో ఆర్థిక, న్యాయ, నియంత్రణ వ్యవస్థ, సంక్షేమ రంగాల్లో సంస్కరణలకు పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉందని, అప్పుడే వృద్ధి ఎగువముఖం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో వచ్చే పదేండ్లకాలంలో భారత్‌లో పేదరికం రేటు మరింత తగ్గే అస్కారం ఉందని అభిప్రాయపడింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిరేటు 7.1 శాతంగా నమోదైందని కేంద్ర గణాంక శాఖ వెల్లడించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికిగాను ఈ నెల 31న జీడీపీ గణాంకాలను విడుదల చేయనున్నది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని, ముఖ్యంగా ఖర్చులను తగ్గించుకోవడానికి సబ్సిడీలను ఎత్తివేయడం, కీలక రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తుండటంతోపాటు నిధుల కేటాయింపులను పెంచడం వంటి పరిణామాలు వృద్ధికి బాటలు వేస్తున్నాయని పేర్కొంది. 2019-20 నాటికి విద్య, ఆరోగ్య, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, రక్షణ, రైల్వే, రోడ్లు, ఇతర రంగాలను అభివృద్ధి పరుచడానికి అధిక స్థాయిలో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని, అప్పుడే వృద్ధికి ఊతమిచ్చే అవకాశం ఉంటుందని తెలిపింది. అలాగే పట్టణీకరణపై ప్రత్యేక దృష్టి సారించడం కూడా కలిసిరానున్నదని వెల్లడించింది. ఇదే సమయంలో చౌక గృహాలు, మౌలికరంగ అభివృద్ధి, ప్రజా రవాణా, స్వచ్ఛ భారత్ వంటి అంశాలు సవాళ్లుగా నిలిచాయని తెలిపింది. అవినీతి, నల్లధనం, పన్ను పరిధిని పెంచడానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని, ముఖ్యంగా ప్రజా సేవ, ఎన్నికల ప్రక్రియలో మరిన్ని సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉందని సూచించింది. 211 పేజీలతో రూపొందించిన ఈ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది.

స్వల్ప లాభాలతో సరి

28 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

ముంబై, ఆగస్టు 24: స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నది. ఫార్మా రంగానికి చెందిన షేర్లను కొనుగోలు చేయడానికి మదుపర్లు ఎగబడటంతో సూచీలు వరుసగా మూడు రోజు లాభాల్లో పయనించాయి. వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి బీఎస్ఈ సెన్సెక్స్ సూచీ 28.05 పాయింట్లు పెరిగి 31,596.06 వద్ద స్థిరపడింది. గడిచిన రెండు రోజుల్లో సూచీ 309.16 పాయింట్లు బలపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 4.55 లాభపడి 9,857.05 వద్దకు చేరుకుంది. మొత్తంమీద ఏడు వారాలుగా పెరుగుతున్న సూచీలు ప్రస్తుత వారంలో సెన్సెక్స్ 71.38 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 19.65 పాయింట్లు ఏగబాకింది. దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.929.84 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేయడం సూచీలు పెరుగడానికి దోహదపడ్డాయి. లుపిన్ 3.87 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. సన్‌ఫార్మా 3.10 శాతం, డాక్టర్ రెడ్డీస్ 2.88 శాతం, సిప్లా 2.47 శాతం, ఇన్ఫోసిస్‌లు 2.01 శాతం చొప్పన బలపడ్డాయి. టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎస్బీఐ, ఎల్ అండ్ టీ, యాక్సిస్ బ్యాంక్, మారుతి, పవర్‌గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్, కోల్ ఇండియా షేర్లు లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్ 1.32 శాతం పతనం చెంది టాప్ లూజర్‌గా నిలిచింది. బజాజ్ ఆటో, రిలయన్స్, హెచ్‌యూఎల్, కొటక్ బ్యాంక్, విప్రో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హీరో మోటోకార్ప్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎన్‌టీపీసీ, ఐటీసీ, ఓఎన్‌జీసీ, ఐసీఐసీఐ బ్యాంకుల షేర్లు పతనం చెందాయి.




నేడు మార్కెట్లకు సెలవు

వినాయక చవితి సందర్భంగా శుక్రవారం స్టాక్ మార్కెట్లు సెలవు పాటించనున్నాయి. స్టాక్ మార్కెట్లతోపాటు ఫారెక్స్, మనీ, కమోడిటీ మార్కెట్లు సైతం పనిచేయవు. తిరిగి సోమవారం ఉదయం బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు యథావిధిగా ప్రారంభకానున్నాయి.

ఫసల్ బీమాను మరింత చేరువచేయండి

వ్యవసాయశాఖ అధికారులు, బీమా కంపెనీల ప్రతినిధులతో దత్తాత్రేయ



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రైతులకు మరింత చేరువచేయాలని కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ కోరారు. రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులు ఉండగా ఆరు లక్షల మందికే ప్రయోజనం చేకూరుతున్నదని, పథకం అమలు ఫలితాలు నిరాశజనకంగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు, బీమా కంపెనీల ప్రతినిధులతో దిల్‌కుషా అతిథిగృహంలో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం దత్తాత్రేయ మీడియాతో మాట్లాడుతూ బ్యాంకులు, బీమా కంపెనీల నిర్లక్ష్యం, సమాచార లోపం కారణంగా పథకం నిర్వీర్యం అవుతున్నదని చెప్పారు. బీమా షెడ్యూల్‌ను రైతులకు అనుగుణంగా మార్చాలని సూచించారు. ప్రీమియం చెల్లించాల్సిన కటాఫ్ తేదీని పెంచేందుకు ప్రయత్నిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం 2016-17 ఆర్థిక సంవత్సరానికి రూ.70 కోట్ల ప్రీమియం చెల్లిస్తే రూ.200 కోట్ల సబ్సిడీ వస్తుందని తెలిపారు. రైతు పథకాల అమలును మరింత ఉపయుక్తంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే వ్యవసాయశాఖ, ఆర్థికశాఖ మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

ఫార్మాసిటీ, టెక్స్‌టైల్ పార్కులను వేగంగా పూర్తిచేయాలి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఫార్మాసిటీ, టెక్స్‌టైల్ పార్కుల నిర్మాణాల పూర్తికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు డాక్టర్ రాజీవ్‌శర్మ సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఫార్మా సిటీ, టెక్స్‌టైల్ పార్కుల నిర్మాణాలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. టెక్స్‌టైల్ పార్కుకు రోడ్డు నిర్మాణంతో పాటు మాస్టర్‌ప్లాన్, ఇంటర్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నిధుల సమీకరణ, కేంద్రప్రభుత్వం ద్వారా నిధులు, వివిధ కంపెనీలతో ఎంవోయూ, యాంకర్ యూనిట్, డీపీఆర్, సీపీపీ నిర్మాణం తదితర అంశాలపై అధికారులతో ఆయన చర్చించారు. పార్కు నిర్మాణానికి వివరణాత్మకంగా ఇంజినీరింగ్ ప్లాన్ రూపొందించాలని, దీని ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని రాజీవ్‌శర్మ చెప్పారు. ఫార్మాసిటీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, భూసేకరణను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పార్కు నిర్మాణానికి సంబంధించి మాస్టర్ ప్లాన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్, నిర్మాణపు ప్రణాళిక, కేంద్రం ద్వారా నిధులు సీఈటీపీ నిర్మాణం వంటి అంశాలను సమీక్షించారు. సమావేశంలో సీఎం కార్యాలయ ముఖ్యకార్యదర్శి శాంతకుమారి, ఢిల్లీ తెలంగాణభవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ అర్విందర్‌కుమార్, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, పరిశ్రమలశాఖ కమిషనర్ నదీమ్ అహ్మద్, పీసీబీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, టీఎస్ఐఐసీ ఎండీ వెంకటనర్సింహారెడ్డి, ఆర్అండ్‌బీ ఈఎన్సీ గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఈలో తెలంగాణ షేర్లు

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు, వాణిజ్య పరిణామం వరుసగా..

A P Paper 295.45(293.05)125
Aci Infocom 6.01(6.2)1000
Aditya Ispat 5.53(5.27)939
Aditya Spin 8.5(8.16)581
Agro Tech Foods 542.9(542.5)3612
Aishwarya Telcom 4.75(4.6)12000
Alphageo 767.15(760.55)1406
Alufluoride 63.55(58.0)78073
Alumeco 2.31(2.2)101
Amara Raja 778.55(765.4)359912
Andhra Bank 52.3(51.4)220844
Andhra Cements 8.64(8.66)24430
Andhra Petroch 32.05(31.75)137986
Andhra Sugars 336.95(337.6)3042
Anjani Portl 214.95(206.0)1115
Astra Micro 122.35(123.9)19503
Aurobindo Phar 732.5(698.5)263779
Avantel 252.45(237.0)6209
Avanti Feeds 1920.3(1946.75)8799
Avon Organics 5.1(5.07)104
B N Rathi Secur 31.0(30.75)4368
B2b Software 9.61(9.16)171
Balaji Amines 311.2(310.7)3620
Bambino Agro 176.2(174.4)11043

Bartronics India 13.95(14.0)5115
Bgr Energy Sys134.45(137.0)13674
Bhagiradha 199.85(205.6)9197
Bhagyaind 21.75(21.5)848
Bhagyanagar W. 25.9(25.9)109
Bnr Udyog 48.15(45.95)83751
Brilliant Securities 8.27(8.0)180394
Cambridge Tech 76.4(74.95)496
Ccl Products 277.0(276.2)197
Celestial Labs 22.85(21.45)41851
Cil Securities 28.9(28.05)1234
Color Chips 46.7(44.05)13050
Coromandel Fert 428.9(422.65)9139
Country Club 13.1(13.04)14232
Cubex Tubings 16.45(16.2)571
Danlaw Tech. 47.5(48.3)270
Deccan Cem1120.05(1121.95)2067
Denisons Hyd 1145.0(1144.4)52
Dhan Roto Sp 20.1(21.15)2200
Diamond Power Infra20.6(20.55)14621
Divi's Lab 673.1(638.95)163858
Divyashakti Gr 100.0(98.5)1583
Dolphin Med 1.1(1.1)13871
Dr Reddy`s 2087.9(2029.5)81323

Empee Sugars 5.09(5.05)1899
Everest Org 102.25(98.9)3766
Facor Alloys 3.73(3.69)64866
Fenoplast 57.65(55.0)100
Firstobj 16.0(15.25)1627
Fortune Info 88.35(83.75)79381
Four Soft 94.5(96.9)954
Gati 113.5(113.9)88393
Gayatri 8.99(8.91)79763
Gayatri Projects 175.45(170.9)11080
Gayatribi 8.4(8.84)335
Gennex 3.95(3.94)83695
Gmr Infra 17.25(17.15)1385497
Goldinfra 137.05(130.55)88674
Goldstone Tech 10.71(11.13)3545
Granules Ind 130.0(127.9)111420
Gss America Info22.85(22.95)3517
Gulf Oil Corp 519.55(525.1)511
Gvk Pwr 11.46(11.75)2108941
Hbl Power 44.2(44.5)13268
Heritage Food 1373.05(1315.35)10760
Hindustan Bio Sci0.81(0.83)100
Hyderabad Ind 1113.2(1110.2)832
I V R Cons 4.97(4.89)96043

I.c.s.a. 2.55(2.61)1230
Incap 54.1(56.9)4835
Incon Engineers 7.05(7.42)21
Infotech Ent 531.35(519.45)2392
Invinex Lab 122.15(116.35)570
Ivrcl Infrastruc 4.97(4.89)96043
K C P 102.1(102.1)95840
Kakatiya Cem 338.35(343.6)4762
Kallam Spinning 34.0(31.9)146738
Kaveri Seed 541.25(543.55)27504
Kernex Mic. 35.0(36.35)5417
Khaitan Elect 18.0(18.9)40
Knr Constr 217.65(216.2)12100
Krebsbio 92.8(93.65)1315
La Mansion Gr 9.95(10.47)3000
Lanco Ind 368.15(366.15)5492
Lanco Infratech 0.92(0.89)942839

Livewell Home Fin 67.1(67.1)251
Lokesh Mach 80.5(81.35)7079
Madhucon Proj28.55(29.35)15789
Maytas Infra 41.45(39.9)9519
Mhril 352.95(354.4)5789
Mic Electronics 7.73(7.76)117227
Moldtek 50.0(49.75)3795
Moschip Semi 46.25(47.05)21792
Msr India Ltd 34.5(36.3)1880
N C L Ind 231.5(230.3)17831
Nagarjuna Agri 34.0(33.9)13064
Nagarjuna Agri Tech 4.2(4.2)300
Nagarjuna Con 86.5(86.2)203597
Natco Pharma 726.1(726.2)60136
National Min 122.2(123.05)129759
Nbventure 121.85(122.3)35612
Neha International 4.9(5.13)67705

Neha Int. Ltd. 4.9(5.13)67705
Neocure Thera 3.2(3.11)20177
Nettlinx 82.75(80.8)23007
Neuland Lab 1236.0(1227.7)698
Nile 594.05(602.4)3787
Oil Country 43.5(45.0)3767
P L Enterprise 4.2(4.22)4
P.m. Telelinnks 1.88(1.93)200
Padmalaya Tel 7.23(6.91)37573
Pankaj Polymers 11.91(11.69)4476
Panyam Cem 58.95(58.5)2510
Pennar Ind 61.65(59.7)353115
Pflinfotc 5.77(5.77)1859
Phaarmasia 23.1(23.1)376
Pharmaids Pharma 3.0(3.01)2400
Phyto Chem 45.5(45.35)50
Pitti Lamin 60.35(58.85)24385

Pokarna 1246.9(1201.85)510
Prajay Eng 8.43(8.03)32806
Premier Expl 447.35(450.95)446
Prism Cement 109.5(110.85)6633
Ragsan Petrochem 64.0(61.0)50
Rain 145.55(144.7)356059
Raj Packaging 60.6(56.5)21789
Rajvir Industries 41.5(42.4)206
Ram Informatics 46.5(46.7)381
Regency Ceramic 5.46(5.44)1522
Restile Ceramics 5.0(5.06)220
Roopa Industries 12.48(13.05)950
Rubra Medicaments 3.3(3.17)50
Sagar Cements 824.4(824.0)316
Samkrg Pistons 258.1(255.5)1707
Sampre Nutritions 42.4(40.4)4722
Sanghi Ind 82.05(82.0)61351
Sanjeevni Indust28.4(27.85)43994
Sark Sys 73.2(72.85)62523
Sathavahana t 41.45(34.55)489138
Saven Tech 22.8(23.0)1050
Sibar Auto 15.46(16.27)1400
Sks Microfin880.35(888.35)215386
Sms Pharma80.2(82.6)32155

Softsol India 33.55(35.0)300
Southern Mg. & Chem 32.55(33.5)200
Southern Online Bio 2.92(2.89)13299
Sowbhagya Exp2.81(2.95)30000
Sr Ray Alkalies 30.3(28.45)901731
Sree Rayalaseema 126.45(126.6)592
Srinivasa Shipp 65.8(63.3)7756
Starchik Sp 14.65(15.4)375
Steel Exchange 84.45(83.15)100183
Sujana 0.99(0.97)147834
Sujana Towers 4.05(4.03)2210
Sujanametal 1.59(1.55)11250
Surana Telecom 4.65(4.65)1671
Suryaamba 63.0(59.4)3568
Suryachakra Power 1.08(1.04)126903
Suryalak Cott 99.95(97.55)4275
Suryalata Spin 139.9(136.55)5
Suryavanshi Spin 8.9(9.1)250
Suvarna Cem 154.0(150.0)566
Suven 167.55(162.45)88268
Taj Gvk 155.95(155.8)926
Tanla Solutions 32.1(32.6)12593
Tci Fin 21.75(20.9)1200
Transcorp Int20.95(19.5)25834

Transgene Biotek 2.37(2.28)33025
Transport Co 274.65(272.65)2220
Trendy Knitwear 0.19(0.19)1200
Tyche 83.45(78.65)53255
Unisocks 3.51(3.45)11460
Ushakiran Finance 4.75(4.75)22
Usher 6.54(6.54)17233
V B C Ferro 39.8(38.15)40
V S T Ind 2692.25(2719.45)140
Vamshi Rubber 60.3(61.45)4799
Viceroy Hotels 17.45(17.25)9931
Vijay Textiles 63.4(62.15)56786
Vimta Labs 130.25(130.25)7127
Virat Crane 37.45(37.0)113
Virnichiq 76.25(69.35)86667
Visaka Ind 540.7(537.2)18523
Vista Pharma 32.5(33.05)3478
Vivmed Labs 102.9(103.6)80610
Vivo Bio Tech 65.65(65.4)602
Vmf Softech 89.0(82.55)15070
Waterbase 118.15(121.9)112862
Xl Energy Ltd 1.74(1.7)3556
Ybrant Digital 6.44(6.86)1897010
Zen Tec50.2(51.9)15047
Zenotech 47.8(47.55)10251



గురువారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో 'ఐ యామ్ ఏ సర్వైవర్' పుస్తకావిష్కరణలో చిన్నారులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న ఎంపీ కవిత. చిత్రంలో మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు



ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను జయించగలం

- రాష్ట్రంలో పలుచోట్ల క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలు
- ప్రజావైద్యంపై తెలంగాణ సర్కారు ప్రత్యేక శ్రద్ధ
- 'ఐ యామ్ ఏ సర్వైవర్' పుస్తకావిష్కరణలో ఎంపీ కవిత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తించగలిగితే ఆ వ్యాధి నుంచి ప్రాణాలను కాపాడుకోగలమని ఎంపీ కల్వకుంట్ల కవిత చెప్పారు. వైద్య రంగం సాంకేతిక పురోగతి సాధిస్తున్న తరుణంలో ప్రాణాంతక వ్యాధుల నుంచి బయటపడే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. ప్రముఖ ఆంకాలజిస్ట్ విజయ్ ఆనంద్‌రెడ్డి రాసిన 'ఐ యామ్ ఏ సర్వైవర్' పుస్తకాన్ని హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో గురువారం ఎంపీ కవిత ఆవిష్కరించారు. క్యాన్సర్ బారిన పడగానే తీవ్ర నిరాశ నిస్పృహలకు గురికాకుండా వ్యాధిని జయించేందుకు ప్రయత్నించాలని ఆమె సూచించారు. సినీ నటి మనీషాకొయిరాలా, టెన్నిస్ ప్లేయర్ మార్టినా నవ్రతిలోవా వంటి ప్రముఖులు క్యాన్సర్ వ్యాధిని జయించిన విషయాన్ని కవిత గుర్తుచేశారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు చర్యలు చేపడుతామన్నారు. ప్రభుత్వం పలుచోట్ల క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసిందన్నారు. ప్రజల ఆరోగ్యంపై తెలంగాణ సర్కారు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని, ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా సర్కారు దవాఖానల్లో అధునాతన యంత్ర పరికరాలు, వైద్యసౌకర్యాలను కల్పిస్తున్నదని చెప్పారు. క్యాన్సర్ నుంచి ప్రాణాలు కాపాడుకున్న 108మందికి సంబంధించిన విజయగాథలతో 'ఐ యామ్ ఏ సర్వైవర్' పుస్తకాన్ని వెలువరించిన క్యాన్సర్ వైద్యనిపుణుడు అజయ్‌రెడ్డిని ఈ సందర్భంగా ఎంపీ కవిత అభినందించారు. మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి బారినపడ్డ వారికి కుటుంబసభ్యులు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో ఎల్వీప్రసాద్ హాస్పిటల్ చైర్మన్ జీఎన్ రావు, అపోలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వగర్ సంగీత చటర్జీ ఆత్మహత్యాయత్నం

చిత్తూరు: ఎర్రచందనం అక్రమరవాణా కేసులో అరెస్టయి చిత్తూరు సబ్‌జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పశ్చిమబెంగాల్‌కు చెందిన నటి సంగీత చటర్జీ ఆత్మహత్యాయత్నం చేశారు. విషగుళికలు మింగిన ఆమెను జైలు సిబ్బంది హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో చిత్తూరు జిల్లా పోలీసులు ఆమెను ఆరునెలల క్రితం అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. గురువారం సబ్‌జైలు బాత్రూమ్‌లో విషగుళికలు తిన్నట్టు సమాచారం. అపస్మారకస్థితికి వెళ్లిన ఆమెను జైలు అధికారులు దవాఖానకు తరలించగా, ప్రాణాపాయం నుంచి బయటపడ్డట్టు సమాచారం.

చికిత్సపొందుతున్న సంగీత చటర్జీ

కొలువుల భర్తీకి ప్రాధాన్యం

సీఎంవో ముఖ్యకార్యదర్శి, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కొలువుల భర్తీలో ప్రభుత్వశాఖల నుంచి జాప్యం లేకుండా చూడనున్నట్టు టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి నర్సింగరావు తెలిపారు. డీఎస్సీ సహా వివిధ ఉద్యోగాల భర్తీని ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకున్న నేపథ్యంలో సీఎం కార్యాలయ ముఖ్యకార్యదర్శి నర్సింగరావుతో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ గురువారం సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన కొలువుల భర్తీతోపాటు ఇప్పటివరకు పరిపాలన ఆమోదాలు పొందిన పోస్టుల వివరాలను అందజేయాలని ఆయాశాఖలను నర్సింగరావు ప్రత్యేకంగా ఆదేశించినట్టు తెలిసింది. ఇప్పటివరకు ఆయాశాఖల నుంచి వచ్చిన వివరాలు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, త్వరలో రానున్న వాటి గురించి ఈ భేటీలో చర్చించారు.

సబ్సిడీ విత్తన ధరలు ఖరారు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద సరఫరా చేసే శనగ, వేరుశనగ విత్తనాల ధరలను ప్రభుత్వం ఖరారు చేసింది. 2017-18 ఏడాదికి శనగ విత్తనాల ధర క్వింటాల్ రూ.8,680గా నిర్ణయించింది. వీటిని 33.01 శాతం సబ్సిడీ (రూ.2865)తో రూ.5,815కు అందజేయనున్నారు. వేరుశనగ విత్తనాల ధర రూ.7,600గా నిర్ణయించిన ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ (రూ. 3040)తో రూ.4,560కే రైతులకు పంపిణీ చేయనున్నది. ఈ మేరకు గురువారం వ్యవసాయ సహకారశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఏ క్యాటగిరీ మెడికల్ సీట్ల భర్తీకి

26 నుంచి తుదిదశ కౌన్సెలింగ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మెడికల్ కళాశాలల్లో ఏ క్యాటగిరీ, ప్రత్యేక విభాగానికి చెందిన ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీ కోసం వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ గురువారం ఒక ప్రకటన జారీచేసింది. కన్వీనర్ కోటా కింద రెండోవిడుత కౌన్సెలింగ్ ద్వారా భర్తీచేయగా మిగిలిపోయిన ఏ క్యాటగిరీ (కన్వీనర్ కోటా) సీట్లను, స్పెషల్ క్యాటగిరీ (ఎన్‌సీసీ, స్పోర్ట్స్, ఇతర) సీట్లను భర్తీ చేసేందుకు తుదిదశ వెబ్ కౌన్సెలింగ్ చేపట్టనున్నట్టు అందులో పేర్కొన్నారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి ఆదివారం సాయంత్రం 4 గంటల వరకు వెబ్ కౌన్సెలింగ్ చేపట్టనున్నారు. వివరాలకు http//knruhs.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సిదిగా సూచించారు.


మాజీ సైనికులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మాజీ సైనికులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని ప్రభుత్వానికి రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలంగాణ మాజీ సైనికుల సంక్షేమసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రతినిధి అమ్మిక రంగయ్యగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ సైనికుల కోసం 1952లోనే 5,977 ఎకరాల 3 గుంటల స్థలాన్ని కేటాయించగా, కొంత భూమిని సీఆర్పీఎఫ్‌తో పాటు మరికొన్ని ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలకు ఇచ్చారని చెప్పారు. మిగిలిన స్థలాన్ని కొంతమంది ప్రజాప్రతినిధులు కబ్జాచేశారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం జవహర్‌నగర్‌లోని పదిహేను వందల ఎకరాలను ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలని కోరారు.

మున్సిపల్ సమస్యలపై సానుకూల స్పందన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని పురపాలకశాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికుల జేఏసీతో బుధవారం రాత్రి దాకా ఆయన చర్చలు జరిపారు. యూనియన్ సభ్యులు లేవనెత్తిన సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కార్మికుల జీతాల పెంపుపై 28న మరోసారి చర్చించనున్నారు.

ప్రాజెక్టులకు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో


సింగూర్ ప్రాజెక్టు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లోతో రిజర్వాయర్‌లో నీటిమట్టం స్వల్పంగా పెరుగుతున్నది. గురువారం ప్రాజెక్టులోకి 7,956 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నదని ఏఈఈ మహేందర్ తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు 90 టీఎంసీలు కాగా గురువారం సాయంత్రానికి 1068.50 అడుగులతో 26.138 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో రావడం లేదని అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు (7.603టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 698.150 అడుగులు (7.126టీఎంసీల) వద్ద ఉంది. ప్రస్తుతం 930 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. పూర్తిస్థాయి నీటి మట్టానికి మరో రెండు అడుగుల దూరంలో ఉంది. సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్టుకు వరదతాకిడి పెరుగుతున్నది. పూర్తి స్థాయి నీటిమట్టం 1183 గాను ప్రస్తుతం 1179 అడుగులకు చేరుకుంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి 5వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది. సింగూర్ ప్రాజెక్టులోకి 3340 క్యూసెక్కుల వరద నీరు చేరుతున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లమండలంలో తాలిపేరు ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి 8300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి గ్రామంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 1567 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు సామర్థ్యం 20 టీఎంసీలు కాగా, గురువారం నాటికి 11.8561 టీఎంసీల నిల్వ ఉన్నట్టు ఫ్లడ్ మానిటరింగ్ అధికారులు తెలిపారు.

తిరుమల శ్రీవారికి ఏరువాడ జోడు పంచెలు


గద్వాలలో తయారైన ఏరువాడ జోడు పంచెలను చూపుతున్న చేనేత కార్మికులు

గద్వాల, నమస్తేతెలంగాణ: ఏటా ఆశ్వయుజ మాసంలో ప్రారంభమయ్యే తిరుమల వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల చేనేత కార్మికులు ఆనవాయితీగా సమర్పించే ఏరువాడ జోడు పంచెలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే నామాల మగ్గంపై నేసిన రెండు పంచెలు పూర్తికాగా, గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. 27న టీటీడీ ఈవోకు వీటిని అందజేయనున్నారు. ఏరువాడ జోడు పంచెలను అలంకరించాకే నవరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభమవుతాయి. గద్వాల సంస్థానాధీశులు కృష్ణరాంభూపాల్ కాలం నుంచి మొదలైన ఈ సంప్రదాయాన్ని ఆయన వారసురాలైన లతాభూపాల్ నేటికీ కొనసాగిస్తున్నారు.


వినాయక చవితి శుభాకాంక్షలు

సై అన్న మెతుకు సీమ..
జై కొట్టిన జగిత్యాల

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై తీర్మానాలు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో జగిత్యాల జిల్లా జైకొట్టింది. ప్రాజెక్టు నిర్మించి తీరాలని కోరింది. మెదక్ జిల్లాలో సంపూర్ణ జనామోదం లభించింది. రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.


జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో చేతులెత్తి ఆమోదం తెలుపుతున్న రైతులు, ప్రజాప్రతినిధులు

మెట్‌పల్లి,నమస్తేతెలంగాణ:

'కాళేశ్వరం ప్రాజెక్టును త్వరగా నిర్మించాలి. నాన్ కమాండ్ ఏరియాలోని మా భూములను సస్యశ్యామలం చేయాలి'అంటూ జగిత్యాల జిల్లా రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు ముక్త కంఠంతో నినదించారు. 21 ప్యాకేజీ కింద 17 గ్రామాల పరిధిలో 19,979 ఎకరాలకు సాగునీరు అందించేందుకు పైపులైన్ నిర్మాణానికి పర్యావరణ అనుమతులపై కాలుష్య నియంత్రణ మండలి, నీటి పారుదల శాఖల ఆధ్వర్యంలో గురువారం మెట్‌పల్లిలో కలెక్టర్ శరత్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. 21 ప్యాకేజీ పరిధిలోకి వచ్చే మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లోని 17 గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులతో పాటు కోరుట్ల, చొప్పదండి, జగిత్యాల నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు కాళేశ్వరం ప్రాజెక్టుకు మద్దతుగా ప్రజాభిప్రాయ సేకరణ స్థలానికి తరలివచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో పాటు 21 ప్యాకేజీ కింద చేపట్టే పైపులైన్ నిర్మాణాన్ని స్వాగతిస్తూ పంచాయతీ పాలక వర్గాలు, రైతులు వినతి పత్రాలను అందజేశారు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బొడిగ శోభ, మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, జగిత్యాల నియోజకవర్గం టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి డా.సంజయ్‌కుమార్ హాజరై మాట్లాడారు.

రైతుల జన్మ ధన్యం



ఎస్సారెస్పీ కాకతీయ కాలువ, వరద కాలువల మధ్య ఉన్న ఆయకట్టేతర ప్రాంతంలోని తమ భూములు కాళేశ్వరం నీళ్లతో సస్యశ్యామలం అవుతున్నందుకు సంతోషంగా ఉంది.

- కందరి ప్రతాప్‌రెడ్డి, రైతు, బండలింగాపూర్

అదృష్టంగా భావిస్తున్నాం



పైపు లైన్ ద్వారా 400కు పైగా ఎకరాలకు సాగునీరు అందించేందుకు కార్యచరణ చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నాం. మా గ్రామంలో సాగునీటి కష్టాలు దూరమవుతున్నందుకు ఆనందంగా ఉంది.

- కాశిరెడ్డి మమత, సర్పంచి, అమ్మక్కపేట

కాళేశ్వరానికి సంపూర్ణ మద్దతు


మెదక్‌లో చేతులెత్తి కాళేశ్వరం ప్రాజెక్టుకు జై కొడుతున్న రైతులు

మెదక్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : మెతుకు సీమలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంపూర్ణ మద్దతు లభించింది. పర్యావరణ అనుమతులు ఇవ్వాలని ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ భారతిహోళికేరి అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారూఖ్ హుస్సేన్, భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, బాబుమోహన్, సోలిపేట రామలింగారెడ్డి, భూపాల్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ రాజమణి, రాష్ట్ర ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డితోపాటు రైతులు పెద్ద ఎత్తున ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పదేండ్ల కాంగ్రెస్ పాలనలో మంత్రులుగా ఉన్న సునీతారెడ్డి, గీతారెడ్డి, దామోదర్‌రాజనర్సింహ ఒక ప్రాజెక్టు నిర్మించలేదన్నారు. డీసీసీ అధ్యక్షురాలు సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేయ డంతో రైతులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు అంజనేయులుగౌడ్ మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం సంతోషకరమన్నారు.

ప్రాజెక్టు కోసం 20 ఎకరాలు త్యాగం చేస్తా



సుమారు 20 ఎకరాల భూమి కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణలో భాగంగా కోల్పోతున్నా.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు గొప్ప సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్నారు. భూమిని సంతోషంగా ఇస్తున్నాను.

- వెంకట్‌రాంరెడ్డి, రైతు, కొంతన్‌పల్లి

కాళేశ్వరం కట్టి తీరాల్సిందే



పాడి పంటలతో మెదక్ జిల్లా తులతూగాలి. మహిళా రైతులందరూ కాళేశ్వరం ప్రాజెక్టును స్వాగతిస్తున్నారు.

- చిలుములపద్మ, శివ్వంపేట, మెదక్ జిల్లా

పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

బూర్గంపాడు, సత్తుపల్లిల్లో అత్యధికంగా 5 సెంటీమీటర్లు



మిర్యాలగూడలో సాగర్ రోడ్డుపై పారుతున్న వరదనీరు, కనగల్ మండలం శాబ్దుల్లాపూర్‌లో పత్తి చేనులో వాననీరు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: ఉపరితల ఆవర్తన ప్రభావంతో పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌తో పాటు నల్లగొండ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ రూరల్ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిడుగు పాటుకు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఆళ్లపల్లి మండలంలో ఓ బాలుడు జల్లేరు వాగులో కొట్టుకు పోయాడు. అక్క కల్యాణితో కలిసి వాగుకు ఆవలి వైపుఉన్న తల్లి దగ్గరికి వెళ్లేందుకు యత్నించిన సంపత్ కొట్టుకుపోయాడు. నల్లగొండ జిల్లాలో చిరు జల్లులతో ప్రారంభమైన వర్షం క్రమంగా పెరిగి విస్తారంగా కురిసింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. జిల్లాలోని బూర్గంపాడు, సత్తుపల్లిలో అత్యధికంగా 5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సూర్యాపేట జిల్లాలో చిరుజల్లుల నుంచి మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా గరిడేపల్లి మండలంలో 42.0 మిల్లీమీటర్లు వర్షం కురిసింది. వరంగల్ అర్బన్ జిల్లా వ్యాప్తంగా 3.5 సెంటీమీటర్ల వాన పడింది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, నాంపల్లి, అబిడ్స్, మెహదీపట్నం, సికింద్రాబాద్‌లో వాన పడింది.

పిడుగుపాటుకు ఇద్దరు మృతి


పిడుగుపాటుకు మృతి చెందిన రజని, మడి నాగేశ్వరరావు


కొత్తగూడెం, నమస్తే తెలంగాణ ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షప్రభావం వల్ల జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. జూలూరుపాడు మండలం కాకర్లకు చెందిన పాముల రజని (25) మిర్చి నారు వేసే పనిలో నిమగ్నమై ఉండగా హటాత్తుగా ఆమెపై పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అశ్వారావుపేట మండలం తిరుమలకుంటకు చెందిన టీఆర్‌ఎస్ గ్రామ నాయకుడు మడి నాగేశ్వరరావు (51) పొలం వద్ద పనిచేస్తుండగా వర్షం కురువడంతో చెట్టు కిందకు వెళ్లాడు. ఆయనతో పాటు అదే గ్రామానికి చెందిన ముత్యాలు కూడా చెట్టుకింద ఉన్నాడు. వారిపై పిడుగు పడటంతో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందగా ముత్యాలు షాక్‌కు గురై మతిస్థిమితం కోల్పోయాడు.

మరో మూడు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తా జిల్లాలపై ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సంచాలకులు వైకే రెడ్డి చెప్పారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి గురువారం ఉదయం 8 గంటల వరకు తెలంగాణవ్యాప్తంగా ఖమ్మం జిల్లా పాల్వంచలో అత్యధికంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. సత్తుపల్లి, బూర్గంపాడులలో 5 సెంటీమీటర్లు, కొత్తగూడెంలో 4 సెంటీమీటర్లు, భద్రాచలం, జూలూరుపాడ్, వెంకటాపురంలో 2 సెంటీమీటర్ల వర్షం కురిసినట్టు ఆయన వివరించారు.

సాహిత్య పీఠం ఏర్పాటు అభినందనీయం

భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు


సిద్దిపేట డిగ్రీ కాలేజీలో తాళ పత్రాలు పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు, కేవీ రమణాచారి

సిద్దిపేట, నమస్తే తెలంగాణ ప్రతినిధి: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి తండ్రి కేవీ రాఘవాచారి పేరున సాహిత్య పరిశోధన కేంద్రాన్ని రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో చదువుకొని నేడు ఉన్నత పదవుల్లో విదేశాలలో స్థిరపడ్డారని, ఎందరో పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారని వారంతా కేవీ రమణాచారి స్ఫూర్తితో ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. ఇక్కడ విద్యాభ్యాసం చేసి విదేశాల్లో ఉంటున్న వారు కళాశాల అభివృద్ధికి కోసం తోడ్పాటు అందించాలన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేవీ రాఘవాచారి స్మారక సాహిత్య పీఠం ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. న్యాక్ గ్రేడింగ్ కోసం అవసరమైన సౌకర్యాల కల్పనకు 20 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి మాట్లాడుతూ జీవించినంత కాలం మనమంతా విద్యార్థులమేనని, సిద్దిపేట తెలంగాణ సాహిత్య పరిశోధన కేంద్రం నెలకొల్పడం గర్వకారణమన్నారు. ఇప్పటి వరకు రెండు రాష్ట్రాల్లో ఎక్కడా సాహిత్య పరిశోధన కేంద్రం లేదన్నారు. తెలుగు విశ్వ విద్యాలయంలో ఉన్న సుమారు 400 పుస్తకాలను ఈ పరిశోధన కేంద్రంలో సమకూర్చినట్టు చెప్పారు. తాను తన 55వ ఏట తెలుగులో స్వయంగా పరిశోధనలు చేసి డాక్టరేట్ సాధించడం ఆత్మ సంతృప్తినిచ్చిందన్నారు.


మంత్రి జోగు రామన్నకు వినతి పత్రం ఇస్తున్న బీసీ సంఘం నాయకుడు శంకర్

బీసీ కార్పొరేషన్‌కు 102 కోట్లు


మంచిర్యాల రూరల్ : బీసీ కార్పొరేషన్‌కు రూ. 102 కోట్ల నిధులు ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ అంగీకరించినట్టు రాష్ట్ర అటవీ,బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. గురువారం మంచిర్యాలకు వచ్చిన మంత్రి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ నిధుల ద్వార రాష్ట్రవ్యాప్తంగా 12 వేల 800 మంది నిరుద్యోగులు లబ్ధిపొందుతారన్నారు. ప్రతి జిల్లాకు బీసీ భవన్ నిర్మాణానికి ఐదెకరాల స్థలాన్ని సైతం కేటాయించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి పలువురు వినతిపత్రాలు సమర్పించారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్, ఎమ్మెల్యే దివాకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ మామిడిశెట్టి వసుంధర, వెంకట్రావు, వ్యవసాయ కమిటీ చైర్మన్ సాగి వెంకటేశ్వరరావు ఉన్నారు.


వరంగల్ కార్పొరేషన్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

ఆరుగురు అధికారుల సరెండర్

వరంగల్, నమస్తే తెలంగాణ : విధి నిర్వహణలో నిర్లక్ష్యం, కార్పొరేటర్లతో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఆరుగురు అధికారులను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. గురువారం మేయర్ నన్నపునేని నరేందర్ అధ్యక్షతన కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. అడిషనల్ కమిషనర్ షాహిద్ మసూద్, డిప్యూటీ కమిషనర్ ఇంద్రసేనారెడ్డి, సిటీ ప్లానర్ చంద్రిక, టీపీబీవో బషీర్, అకౌంటెంట్ జాకీర్ హుస్సేన్, ఏఈ భాస్కరరావును సరెండర్ చేయాలని తీర్మానించారు. కార్పొరేషన్‌లో ప్రైవేట్ పారిశుద్ధ్య కార్మికులకు రూ.12,500 వేతనం చెల్లించాలని, కార్పొరేటర్ల వేతనం రూ.6 వేల నుంచి రూ.50 వేలకు పెంచాలని తీర్మానించారు.

ప్రాజెక్టుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, నీటి నిల్వ వివరాలు


(జూన్1 నుంచి ఇప్పటివరకు 481.208టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలిశాయి)

కృష్ణా బేసిన్

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తినీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుతనీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుతం (టీఎంసీల్లో)
ఆల్మట్టి	513	513	1705	1703.48	128.72	121.40
నారాయణపూర్	393	229	1615	1612.50	37.646	34.21
జూరాల	1527	2233	1045	1038.75	9.66	6.111
తుంగభద్ర	23675	959	1633	1619.37	100.86	56.54
శ్రీశైలం	422	48	885	782.40	215.807	21.29
నాగార్జునసాగర్	0	750	590	500.10	312.045	115.47
పులిచింతల	0	331	175	119.82	45.77	3.73
ప్రకాశం బ్యారేజీ	12278	12278	56.75	56.05	3.070	2.84

గోదావరి బేసిన్

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తినీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుతనీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుతం (టీఎంసీల్లో)
జైక్వాడ్	9872	613	1522	1514.68	102.732	74.78
కడెం	930	945	700	698.15	7.6	7.126
ఎస్సారెస్పీ	7956	377	1091	1068.50	90.313	26.138
సింగూరు	3340	285	1717.93	1710.06	29.91	18.99
నిజాంసాగర్	0	67	1405	1384.00	17.803	2.172
ఎల్లంపల్లి	1115	660	485	474.38	20.175	11.856
లోయర్‌మానేరు	0	129	920	893.45	24.07	7.313
ధవళేశ్వరం	213508	213740	45	45	2.93	2.93

ప్రధాన అర్చకుడి బీరువాలో అరకిలో వెండి

- బాసరలో వెలుగు చూస్తున్న అక్రమాలు
- రిజిష్టర్‌లో నమోదుకాని కానుకలు


బాసర ప్రధాన అర్చకుడి బీరువాలో వెండి ఆభరణాలు

బాసర : బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయంలో ప్రధాన అర్చకుడు సంజీవ్ కుమార్ గత నెల 28న ఉత్సవ విగ్రహం తీసుకెళ్లి నల్గొండ జిల్లా దేవరకొండలో అక్షరశ్రీకార పూజలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపి సంజీవ్ కుమార్‌తో పాటు ప్రణవ్ శర్మ, విశ్వజిత్ పూజారులను సస్పెండ్ చేశారు. ఈ నెల 8న ప్రధాన అర్చకుడి రెండు బీరువాలను ఆలయ అధికారులు సీజ్ చేశారు. ఈ నెల 21న కమిషనర్ ఉత్తర్వుల మేరకు అధికారుల సమక్షంలో తెరువగా అమ్మవారి విగ్రహం దొరికింది. ఈ క్రమంలో పంచనామాలో ఎలాంటి రికార్డుల్లో లేని అరకిలో వెండి కడ్డీ సంజీవ్ పూజారి బీరువాలో వెలుగు చూసింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైకి చెందిన హేమలత అనే భక్తురాలు 22 నవంబర్ 2013లో జీఆర్టీ జ్యువెల్లర్‌లో 434 గ్రాముల 650 మిల్లీ గ్రాముల వెండి కడ్డీ, (బిల్ నంబర్ 367160) కొనుగోలు చేసిన పత్రాలు బీరువాలో దొరికాయి. సదరు భక్తురాలు అరకిలో వెండి కడ్డీ గల కవర్‌ను ప్రధాన అర్చకుడు సంజీవ్‌కు నేరుగా అందించిందని తెలుస్తున్నది. సదరు పూజారి ఎవరూ చూడకుండా తన బీరువాలో దాచి పెట్టాడు. నిబంధనల ప్రకారం భక్తులు ఎవరైనా కానుకలు సమర్పిస్తే కొనుగోలు చేసిన పత్రాలు, ధర్మకాంట రిసిప్ట్ రికార్డుల్లో నమోదు చేసి ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆధీనంలో ఉన్న లాకర్‌లో భద్రపరుస్తారు. ఇదంతా చూస్తుంటే ప్రధాన అర్చకుడు అరకిలో వెండిని కాజేశాడని తెలుస్తోంది. మరో బీరువాలో రూ. 3,984 నగదు దొరకడం, ఎలాంటి పత్రాలు లేని ఒక గ్రాము బంగారు ముక్కుపుడక కూడా దొరికినట్టు పంచనామాలో నమోదు చేశారు.

కానుకలు పక్కదారి...

గతంలో కూడా ఓ పూజారి భక్తులు సమర్పించిన ముక్కు పుడకను కాజేయడానికి ప్రయత్నించాడు. భక్తురాలు హుండీలో వేయకుండా ముక్కుపుడకను పూజారి చేతికి ఇవ్వడంతో కాజేయడానికి ప్రయత్నించగా అంతలోనే అధికారులు చూడడంతో సదరు భక్తురాలు పూజారి వద్ద నుంచి తీసుకొని హుండీలో వేయాలని చెప్పడంతో చేసేదేమీ లేక ఆ పూజారి ఆ ముక్కుపుడకను భక్తురాలికి ఇచ్చేశాడు. అప్పుడు సదరు పూజారికి మెమో కూడా జారీ అయ్యింది.

అజ్ఞాతంలో ప్రధాన అర్చకుడు...

ఉత్సవ విగ్రహ ఘటనలో ప్రధాన నిందితుడైన ప్రధాన అర్చకుడు సంజీవ్ పూజారి ఘటన వెలుగులోకి వచ్చిన నాటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఆలయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు 408, 409, రెడ్‌విత్ 34 సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు కూడా ప్రధాన అర్చకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషయమై ఈవో సుధాకర్‌రెడ్డిని సంప్రదించగా ప్రధాన అర్చకుడి బీరువాలో లభ్యమైన వెండి ఆభరణాలపై విచారణ జరిపి ఉన్నతాధికారులను నివేదిక అందజేస్తామని చెప్పారు.

తెలంగాణ ఉద్యమ నేత కన్నుమూత


బాలయ్య భౌతికకాయం

అచ్చంపేట, నమస్తే తెలంగాణ: మూడుతరాల ఉద్యమ నేత బాలయ్య (92) కన్నుమూశారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఉంటున్న బాలయ్య తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తొలి, మలిదశ ఉద్యమాల్లో తన పాత్ర నిర్వర్తించారు. తెలంగాణ కోసం పట్టణంలోని ఏ పార్టీ, ప్రజాసంఘాలు సమావేశాలు జరిపినా అక్కడికి వెళ్లి తన గళాన్ని వినిపించేవారు. మూడు రోజులుగా అస్వస్థతకు గురైన ఆయన బుధవారం రాత్రి మృతిచెందినట్టు ఆయన కుమారుడు ఉప్పునుంతల ఎంఈవో బాల్‌జంగయ్య తెలిపారు. బాలయ్య పార్థివదేహాన్ని మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించినట్టు చెప్పారు.

కొడుకు మరణ వార్త విని ఆగిన తండ్రి గుండె


బ్యాగరి నర్సింహులు, యాదగిరి

పరిగి రూరల్ : కొడుకు మరణ వార్త విని తండ్రి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలం గడిసింగాపూర్‌లో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బ్యాగరి నర్సింహులు యాదవ్(55) కొడుకు బ్యాగరి యాదగిరి(31) తన భార్య నాగమణితో హైదరాబాద్‌లోని బోజగుట్టలో ఉంటూ కరెంట్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. యాదగిరి గురువారం ఉదయం మంచినీటిని తీసుకొని వస్తుండగా అకస్మత్తుగా ఫిట్స్ రావడంతో కిందపడ్డాడు. దీంతో తలకు బలమైనగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఫోన్‌లో కొడుకు మరణ వార్త తెలుసుకున్న నర్సింహులు గుండెపోటుతో మృతి చెందాడు. ఒకే కుటుంబంలో తండ్రి, కొడుకు మృతి చెందడటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అడుగేస్తే పతకమే!

క్వార్టర్స్‌లో సింధు, శ్రీకాంత్, సైనా

సెమీస్ చేరితే పతకాలు ఖాయం

సాయి ప్రణీత్, జయరామ్‌కు నిరాశ

ప్రపంచ చాంపియన్‌షిప్


సైనా

ఒకటి కంటే ఎక్కువ పతకాల అంచనాలతో ప్రపంచ చాంపియన్‌షిప్ బరిలోకి దిగిన భారత షట్లర్లు సత్తాచాటారు. తెలుగు షట్లర్ల సంచలన విజయాలతో భారత్ ఈ మెగా ఈవెంట్‌లో పతకాలకు చేరువైంది. స్టార్లు పీవీ సింధు, సైనా నెహ్వాల్, కిడాంబి శ్రీకాంత్ మరో అడుగు విజయవంతంగా ముందుకేస్తే భారత్ ఖాతాలో మూడు పతకాలు ఖాయం.

గ్లాస్గో: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ఈసారి పతకాల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తున్నది. ఈ మెగా ఈవెంట్‌లో భారత్ నుంచి ఈసారి ఏకంగా ముగ్గురు పతకాలకు అడుగుదూరంలో నిలిచారు. మహిళల సింగిల్స్‌లో ఒలింపిక్ పతక విజేతలు పీవీ సింధు, సైనా నెహ్వాల్, పురుషుల్లో కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. క్వార్టర్స్‌లో ఓడినా కనీసం కాంస్య పతకం ఖాయమవుతుంది.



చెమటోడ్చిన సింధు..
మూడోసారి కాంస్య పతకంతో మెరవాలనుకుంటున్న ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు ప్రీక్వార్టర్స్‌ను అతికష్టమ్మీద గట్టెక్కింది. హాంకాంగ్ షట్లర్ చుయెంగ్ గాన్ యితో గురువారం జరిగిన మ్యాచ్‌లో సింధు మూడుగేముల పాటు పోరాడి పైచేయి సాధించింది. దాదాపు గంటన్నరపాటు సాగిన హోరాహోరీ పోరులో సింధు 19-21, 23-21, 21-17తో గెలిచింది. ఆరంభం నుంచే సింధుకు దీటుగా ఆడిన చుయెంగ్ 13-16తో వెనుకబడ్డా అద్భుతంగా పుంజుకొని ఆ గేమ్‌ను సొంతం చేసుకుంది. ఇక రెండోగేమ్‌లోనూ అంతేదీటుగా విజృంభించిన చుయెంగ్.. సింధు సంధించిన క్రాస్‌కోర్టు షాట్లకు దాటిగా బదులిస్తూ ఆ గేమ్ నెగ్గే దిశగా ముందుకెళ్లింది. అయితే ఆఖర్లో అనుభవాన్నంతా రంగరించి పోరాడిన సింధు 23-21తో రెండోగేమ్ నెగ్గి మ్యాచ్‌ను సమం చేసింది. ఇక నిర్ణాయక మూడోగేమ్‌లో ఆరంభంలో మినహా మరెక్కడా ప్రతిఘటన ఎదుర్కోని సింధు 21-17తో ఆ గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. క్వార్టర్స్‌లో చైనాకు చెందిన ఐదోసీడ్ సన్ యూతో సింధు తలపడనుంది. సన్ యూతో ముఖాముఖి రికార్డులో సింధు 3-4తో వెనుకంజలో ఉంది.

సైనా అదేజోరు:
రెండేండ్ల క్రితం ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఫైనలిస్టుగా నిలిచిన సైనా నెహ్వాల్ ఈసారి స్వర్ణమే లక్ష్యంగా దూసుకెళుతున్నది. ఈ ఒలింపిక్ పతక విజేత ప్రీక్వార్టర్స్‌ను సులువుగా అధిగమించింది. 12వ సీడ్ సైనా 21-19, 21-15తో కొరియాకు చెందిన 2వ సీడ్ సంగ్ జీ హ్యూన్‌ను చిత్తుచేసి క్వార్టర్స్ చేరింది. సెమీస్ బెర్త్‌కోసం సైనా.. క్రిస్టీ గిల్మోర్ (స్కాట్లాండ్), హే బిన్‌గ్జి యావో (చైనా) మధ్య జరిగే మ్యాచ్ విజేతతో తలపడనుంది.

శ్రీకాంత్ అలవోకగా..
కచ్చితంగా పతకంపై అంచనాలున్న కిడాంబి శ్రీకాంత్ స్థాయికి తగ్గ ఆటతీరుతో అదరగొడుతున్నాడు. వరుసగా మూడోమ్యాచ్‌లోనూ ఏమాత్రం కష్టపడకుండా అలవోకగా విజయం సాధించాడు. ప్రపంచ పదో ర్యాంకరైన శ్రీకాంత్ 21-14, 21-18తో డెన్మార్క్‌కు చెందిన ఆండ్రెస్ ఆంటోన్‌సెన్‌ను చిత్తుచేసి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తొలిసారి క్వార్టర్స్‌లో ప్రవేశించాడు. సెమీస్ బెర్త్ కోసం ప్రపంచ నంబర్‌వన్, కొరియా షట్లర్ సన్ వాన్ హోతో శ్రీకాంత్ అమీతుమీ తేల్చుకోనున్నాడు. సన్ వాన్‌తో ముఖాముఖి రికార్డులో శ్రీకాంత్ 4-4తో సమంగా ఉన్నాడు. ఈ ఏడాది తాను ఇండోనేసియా, ఆస్ట్రేలియా సూపర్‌సిరీస్ టైటిళ్లు నెగ్గే క్రమంలో సన్ వాన్‌ను చిత్తుచేయడం శ్రీకాంత్‌కు కలిసొచ్చే అంశమే. మరో భారత షట్లర్ అజయ్ జయరామ్ పోరాటం ప్రీక్వార్టర్స్‌కే పరిమితమైంది. 13వసీడ్ జయరామ్ 11-21, 10-21తో చైనాకు చెందిన ఐదోసీడ్ చెన్ లోంగ్ చేతిలో ఓడాడు. ఇక అద్భుత ప్రదర్శనతో ప్రీక్వార్టర్స్ చేరిన సింగపూర్ ఓపెన్ చాంపియన్ సాయి ప్రణీత్ క్వార్టర్స్ బెర్త్ ఖాయం చేసుకోవడంలో విఫలమయ్యాడు. ఉత్కంఠగా సాగిన మూడుగేముల మ్యాచ్‌లో సాయి ప్రణీత్ 21-19, 10-21, 12-21తో ఆరోసీడ్ చో తిన్ చెన్ (చైనీస్ తైపీ) చేతిలో పోరాడి ఓడాడు. భారత నంబర్‌వన్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ సిక్కిరెడ్డి-ప్రణవ్ చోప్రా 22-20, 18-21, 18-21తో ఇండోనేసియా జంట డెబ్బీ సుసాంటో-ప్రవీణ్ జోర్డాన్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.


శ్రీకాంత్

సింధుకు 4, శ్రీకాంత్‌కు 10

ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ముందంజ వేసింది. గురువారం బీడబ్ల్యూఎఫ్ విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో సింధు మహిళల సింగిల్స్‌లో ఓ స్థానం మెరుగుపరుచుకొని 4వ ర్యాంకులో నిలిచింది. మరో స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ 16వ ర్యాంకును నిలబెట్టుకుంది. పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్ రెండుస్థానాలు కోల్పోయి 10వ ర్యాంక్‌కు పడిపోయాడు. హెచ్‌ఎస్ ప్రణయ్, అజయ్ జయరామ్, సాయి ప్రణీత్‌లు వరుసగా 15, 17, 19వ ర్యాంకుల్లో కొనసాగుతున్నారు. మహిళల డబుల్స్‌లో సిక్కిరెడ్డి-అశ్విని పొన్నప్ప జంట ఓ స్థానం ఎగబాకుతూ 24వ ర్యాంకులో నిలువగా.. మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి-ప్రణవ్ చోప్రా 20వ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది.

సాక్షి, వినేశ్ ఔట్

పారిస్: ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి హాట్ ఫేవరెట్‌గా పోటీపడ్డ రియో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సాక్షి మాలిక్‌కు చుక్కెదురైంది. సాక్షితో పాటు మరో భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ తొలి రౌండ్లోనే కంగుతిని టోర్నీ నుంచి నిష్క్రమించారు. మహిళల 60 కిలోల విభాగంలో సాక్షి 1-3తో జర్మనీ రెజ్లర్ లూసియా నీమెష్ చేతిలో ఓడగా, 48 కిలోల కేటగిరీలో అమెరికా అమ్మాయి విక్టోరియా ఆంథోనీ చేతిలో వినేశ్ ఓటమిపాలైంది. ఇక గురువారం బరిలోకి దిగిన మిగతా భారత రెజ్లర్లలో షీతల్ తోమర్ (53 కి), నవ్‌జ్యోత్ కౌర్ (69 కి)లు కూడా తొలిరౌండ్లోనే ఓడి ఇంటిబాట పట్టారు.

సైక్లింగ్ బృందానికి సీఎం కేసీఆర్ అభినందన


సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి అభినందనలు అందుకుంటున్న రాష్ట్ర సైక్లింగ్ బృందం. చిత్రంలో సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇటీవల లండన్‌లో జరిగిన సైక్లింగ్ రైడ్‌ను విజయవంతంగా పూర్తిచేసిన రాష్ట్ర సైక్లిస్ట్ బృందాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు గురువారం అభినందించారు. గతనెల 20 నుంచి ఈనెల 4 వరకు లండన్‌లో జరిగిన 1,436 కిలోమీటర్ల సైక్లింగ్ రేసును రాష్ట్ర ఇంటెలిజెన్స్ డీఎస్పీ సదానంద రెడ్డి సారథ్యంలోని ఐదుగురు సైక్లిస్టుల బృందం విజయవంతంగా పూర్తిచేసింది. ఈ సందర్భంగా సదానంద రెడ్డితోపాటు రాజేశ్ కృష్ణమనేని, ప్రద్యుమ్న పెన్మధ, గౌతమ్ నార్నె, సాయిరామ్ కృష్ణ, కృష్ణ కూనం, జితేందర్ దద్వాయ్‌లు సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ బృందంతో పాటు సీఎంను కలిసినవారిలో సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి కూడా ఉన్నారు.

బీసీసీఐ.. పురుషాహంకారానికి ప్రతీక

సీవోఏ సభ్యురాలు డయానా తీవ్ర ఆరోపణలు



న్యూఢిల్లీ: భారత క్రికెట్ బోర్డు బీసీసీఐపై సుప్రీంకోర్టు నియమించిన క్రికెట్ పాలకుల కమిటీ (సీవోఏ) సభ్యురాలు డయానా ఎడుల్జి మండిపడ్డారు. బీసీసీఐ.. పరుష అహంకారానికి ప్రతీక అంటూ తీవ్ర విమర్శలు చేశారు. మిథాలీ రాజ్ సారథ్యంలోని భారత మహిళల క్రికెట్ జట్టు ప్రపంచకప్‌లో ఫైనల్ చేరడం కూడా బీసీసీఐలోని కొందరు పెద్దలకు నచ్చలేదని డయానా ఆరోపించారు. ఫైనల్ చేరి గొప్ప ప్రదర్శనతో అలరించిన మహిళల క్రికెట్ జట్టును అభినందించడంలోనూ బోర్డు పెద్దలు తీవ్ర వివక్ష చూపారన్నారు. '2006 నుంచి బీసీసీఐలో మహిళా క్రికెట్ భాగమైనా ఇప్పటికీ వారి పురుష అహంకార ధోరణి మారలేదు. నేను అప్పట్లో దేశానికి ప్రాతినిధ్యం వహించిన సమయంలోనూ ఆ ధోరణి ఉండేది. ఇంత సాధించినా కూడా ఇప్పటికీ కూడా మహిళా క్రికెట్ జట్టు రాణిస్తుందని బీసీసీఐలోని కొందరు పెద్దలు అంగీకరించేందుకు సిద్ధంగా లేకపోవడం దారుణం. 2011లో అప్పటి బీసీసీఐ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్ శ్రీనివాసన్‌ను అభినందించడానికి నేను వాంఖడే స్టేడియానికి వెళ్లాను. అప్పుడు ఆయన నాతో మాట్లాడిన మాటలు చాలా బాధను కలిగించాయి. నేను మహిళా క్రికెట్‌ను అనుమతించను అని ఆ సందర్భంగా శ్రీనివాసన్ నాతో వ్యాఖ్యానించి మహిళల పట్ల ఆయనకున్న వివక్షాపూరిత వైఖరిని చాటుకున్నారు' అని డయానా తెలిపారు.

భువన మహిమ

భారత్ లక్ష్యం 47 ఓవర్లలో 231 పరుగులు. ఓ దశలో 15.3 ఓవర్లలో 109/0. ఇక టీమ్‌ఇండియా గెలుపు ఖాయమే అనుకుంటున్న తరుణంలో లంక స్పిన్నర్ ధనంజయ (6/54) బంతిని గింగిరాలు తిప్పాడు. ఫలితం.. భారత్ స్కోరు 21.5 ఓవర్లలో 137/7. అంటే 28 పరుగులకే 7 వికెట్లు తీసిన లంకేయులు మ్యాచ్‌పై పట్టు బిగించారు. ఇందులో ధనంజయ్ ఒక్కడే ఆరు వికెట్లు పడగొట్టాడు. ఇక విరాట్‌సేన గెలువాలంటే 151 బంతుల్లో 100 పరుగులు చేయాలి. ఈ పరిస్థితుల్లో మహీ, భువనేశ్వర్ అసమాన పోరాటం చేశారు. చెలరేగుతున్న ప్రత్యర్థులకు కళ్లెం వేస్తూ.. ఒక్కో పరుగుతో చేజారిన ఇన్నింగ్స్‌కు విజయంతో ముగింపు పలికారు.

ఉత్కంఠభరిత మ్యాచ్‌లో భారత్ విజయం

రెండో వన్డేలోనూ ఓడిన లంక

ధోనీ, భువనేశ్వర్ కీలక ఇన్నింగ్స్

ధనంజయ 'సిక్సర్' వృథా


భువనేశ్వర్ (80 బంతుల్లో 53*)
ధోనీ (68 బంతుల్లో 45*)

పల్లెకెలె:

వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్న లంక.. రెండో వన్డేలోనూ భారీ మూల్యం చెల్లించుకుంది. స్పిన్నర్ ధనంజయ ఇచ్చిన ఆరంభాన్ని అందిపుచ్చుకోలేక మరో పరాజయాన్ని ఖాతాలో వేసుకుంది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత మిడిలార్డర్ విఫలమైనా.. చివర్లో భువనేశ్వర్ (80 బంతుల్లో 53 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్), ధోనీ (68 బంతుల్లో 45 నాటౌట్; 1 ఫోర్) సూపర్ బ్యాటింగ్‌తో గట్టెక్కించారు. దీంతో గురువారం జరిగిన మ్యాచ్‌లో విరాట్‌సేన 3 వికెట్ల తేడా (డక్‌వర్త్ లూయిస్ పద్ధతి)తో లంకను చిత్తు చేసింది. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. టాస్ ఓడిన లంక 50 ఓవర్లలో 8 వికెట్లకు 236 పరుగులు చేసింది. సిరివర్ధన (58 బంతుల్లో 58; 2 ఫోర్లు, 1 సిక్స్), కపుగెదెర (61 బంతుల్లో 40; 2 ఫోర్లు), డిక్‌వెల్లా (24 బంతుల్లో 31; 3 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. తర్వాత భారత్ ఇన్నింగ్స్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో లక్ష్యాన్ని 47 ఓవర్లలో 231 పరుగులుగా సవరించారు. దీన్ని విరాట్‌సేన 44.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (45 బంతుల్లో 54; 5 ఫోర్లు, 3 సిక్సర్లు), ధవన్ (50 బంతుల్లో 49; 6 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నారు. ధనంజయకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

కీలక భాగస్వామ్యం...
ఈ సిరీస్‌లో వరుసగా ఐదోసారి టాస్ గెలిచిన విరాట్..లంకను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఓపెనర్లు డిక్‌వెల్లా, గుణతిలక (19) శుభారంభాన్నిచ్చారు. తన బౌలింగ్‌లో రెండు భారీ సిక్సర్లు కొట్టిన డిక్‌వెల్లాను 8వ ఓవర్‌లో ఔట్ చేసి బుమ్రా (4/43) ప్రతీకారం తీర్చుకోవడంతో తొలి వికెట్‌కు 41 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మెండిస్ (19)తో రెండో వికెట్‌కు 29 పరుగులు జత చేసి 15వ ఓవర్‌లో గుణతిలక, ఆ తర్వాతి ఓవర్‌లో తరంగ (9) ఔటయ్యారు. 24వ ఓవర్‌లో చాహల్ బంతిని స్వీప్ చేయబోయి మెండిస్ వెనుదిరిగాడు. మరో ఐదు ఓవర్ల తర్వాత మాథ్యూస్ (20) ఎల్బీ అయ్యాడు. దీంతో 14 ఓవర్లలో 70/1 స్కోరుతో పటిష్ఠ స్థితిలో ఉన్న లంక.. 29వ ఓవర్ ముగిసేసరికి 121 పరుగులకు 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సిరివర్ధన నాణ్యమైన ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ కపుగెదెరతో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఫార్మాట్‌లో మూడో అర్ధసెంచరీ నమోదు చేసిన సిరివర్ధన ఆరో వికెట్‌కు 91 పరుగులు జత చేశాడు. చివరకు 45వ ఓవర్‌లో బుమ్రా స్లో బంతిని ఆడే క్రమంలో కవర్స్‌లో రోహిత్ చేతికి చిక్కాడు. ఆఖరి స్పెల్‌కు వచ్చిన బుమ్రా.. తన వరుస ఓవర్ల (47, 49)లో కపుగెదెర, ధనుంజయ (9)లను పెవిలియన్‌కు చేర్చాడు. ఓవరాల్‌గా భారత బౌలర్లు చివరి 4 ఓవర్లలో 24 పరుగులే ఇచ్చి లంకను కట్టడి చేశారు.


ధనంజయ (6/54)

ధనంజయ మ్యాజిక్
లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్‌కు రోహిత్, ధవన్ శుభారంభాన్నిచ్చినా... లంక స్పిన్నర్ ధనంజయ టీమ్‌ఇండియా మిడిలార్డర్‌ను వణికించాడు. ఒకే ఓవర్‌లో మూడు కీలక వికెట్లు తీసి ఇన్నింగ్స్‌ను శాసించాడు. తొలి వికెట్‌కు 109 పరుగులు జోడించాక రోహిత్ వెనుదిరుగడంతో వికెట్ల పతనం మొదలైంది. 17వ ఓవర్‌లో మూడో బంతికి సిరివర్ధన.. ధవన్‌ను బోల్తా కొట్టిస్తే, 18వ ఓవర్‌లో ధనుంజయ.. ఐదు బంతుల తేడాలో జాదవ్ (1), కోహ్లీ (4), రాహుల్ (4)లను ఔట్ చేశాడు. 20వ ఓవర్‌లో పాండ్యా (0) కూడా అతనికే వికెట్ సమర్పించుకున్నాడు. అంటే 12 పరుగుల తేడాలో భారత్ 5 వికెట్లు కోల్పోవడంతో స్కోరు 121/6గా మారింది. ధనంజయ 9 బంతుల తేడాలో 4 వికెట్లు తీయడం విశేషం. ఇక ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యత తీసుకున్న ధోనీ, అక్షర్ పటేల్ (6) మెల్లగా ఆడే ప్రయత్నం చేసినా ధనంజయ ఒత్తిడికి తలొగ్గారు. స్కోరు బోర్డు మీద 10 పరుగులు చేరాకా 22వ ఓవర్‌లో అక్షర్ ఔటయ్యాడు. ఈ దశలో భువనేశ్వర్, మహీ సాధికారిక ఇన్నింగ్స్‌కు ప్రాణం పోశారు. డేంజర్ స్పిన్నర్ ధనంజయతో సహా లంక బౌలర్లందర్నీ ఓపికగా ఎదుర్కొంటూ భువీ అర్ధసెంచరీ సాధించాడు. ఈ ఇద్దరు 8వ వికెట్‌కు అజేయంగా 100 పరుగులు జత చేయడంతో మరో 16 బంతులు మిగిలి ఉండగానే భారత్ గెలిచింది.

ధోనీ 99 నాటౌట్

భారత వికెట్ కీపర్ ధోనీ మరో రికార్డుకు చేరువయ్యాడు. వన్డేల్లో అత్యధిక స్టంపౌట్‌లు చేసిన వికెట్ కీపర్‌గా నిలిచేందుకు మరో స్టంపింగ్ దూరంలో ఉన్నాడు. రెండో వన్డేలో గుణతిలకను స్టంపౌట్ చేయడం ద్వారా మహీ 99వ స్టంపింగ్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో లంక మాజీ కీపర్ కుమార సంగక్కర (99) రికార్డును సమం చేశాడు. మిగతా మూడు వన్డేల్లో ధోనీ ఒక్క స్టంపౌట్ చేసినా సెంచరీ మార్క్‌తో సరికొత్త రికార్డును సృష్టిస్తాడు. ఓవరాల్‌గా వన్డేల్లో అత్యధిక ఔట్లు చేసిన జాబితాలో ధోనీ (377) నాలుగోస్థానంలో కొనసాగుతున్నాడు. సంగక్కర (482), గిల్‌క్రిస్ట్ (472), బౌచర్ (424) ముందున్నారు.

స్కోరు బోర్డు

శ్రీలంక: డిక్‌వెల్లా (సి) ధవన్ (బి) బుమ్రా 31, గుణతిలక (స్టంప్) ధోనీ (బి) చాహల్ 19, మెండిస్ ఎల్బీ (బి) చాహల్ 19, తరంగ (సి) కోహ్లీ (బి) పాండ్యా 9, మాథ్యూస్ ఎల్బీ (బి) పటేల్ 20, సిరివర్ధన(సి) రోహిత్ (బి) బుమ్రా 58, కపుగెదెర (బి) బుమ్రా 40, ధనంజయ (సి) పటేల్ (బి) బుమ్రా 9, చమీరా నాటౌట్ 6, ఫెర్నాండో నాటౌట్ 3, ఎక్స్‌ట్రాలు: 22, మొత్తం: 50 ఓవర్లలో 236/8.**వికెట్ల పతనం:** 1-41, 2-70, 3-81, 4-99, 5-121, 6-212, 7-221, 8-230.**బౌలింగ్:** భువనేశ్వర్ 10-0-53-0, బుమ్రా 10-2-43-4, చాహల్ 10-1-43-2, హార్దిక్ 5.2-0-24-1, అక్షర్ పటేల్ 10-0-30-1, జాదవ్ 4.4-0-32-0.

భారత్: రోహిత్ ఎల్బీ (బి) ధనంజయ 54, ధవన్ (సి) మాథ్యూస్ (బి) సిరివర్ధన 49, రాహుల్ (బి) ధనంజయ 4, జాదవ్ (బి) ధనంజయ 1, కోహ్లీ (బి) ధనంజయ 4, ధోనీ నాటౌట్ 45, పాండ్యా (స్టంప్) డిక్‌వెల్లా (బి) ధనంజయ 0, అక్షర్ పటేల్ ఎల్బీ (బి) ధనంజయ 6, భువనేశ్వర్ నాటౌట్ 53, ఎక్స్‌ట్రాలు: 15, మొత్తం: 44.2 ఓవర్లలో 231/7.**వికెట్ల పతనం:** 1-109, 2-113, 3-114, 4-118, 5-119, 6-121, 7-131. **బౌలింగ్:** మలింగ 8-0-49-0, ఫెర్నాండో 6.2-0-32-0, మాథ్యూస్ 3-0-11-0, చమీరా 7-0-45-0, ధనంజయ 10-0-54-6, సిరివర్ధన 10-0-39-1.



టైటాన్స్ మరో ఓటమి

లక్నో: ప్రొ కబడ్డీ ఐదో సీజన్‌లో వరుస వైఫల్యాలతో నిరాశపరుస్తున్న తెలుగు టైటాన్స్ జట్టుకు మరో పరాజయం ఎదురైంది. గురువారం యూపీ యోధ జట్టుతో జరిగిన ఉత్కంఠ పోరులో టైటాన్స్ 23-25 స్కోరు తేడాతో ఓటమిపాలైంది. 35వ నిమిషంలో టైటాన్స్ కెప్టెన్ రాహుల్ చౌదరి రైడింగ్‌లో రాణించి ఓ పాయింట్ సాధించడంతో ఇరుజట్ల స్కోరు 20-20తో సమమైంది. యూపీ యోధ జట్టులో సూపర్ రైడర్ నితిన్ తోమార్ ఆఖరి రెండు నిమిషాలలో కీలకమైన రెండు పాయింట్లు సాధించి జట్టును గెలిపించాడు. టైటాన్స్ తరఫున రాహుల్ చౌదరి పోరాడినా ఫలితం లేకపోయింది.

ఫైనల్లో గుజరాత్, ఢిల్లీ

అహ్మదాబాద్: ఇండియన్ క్యూ మాస్టర్స్ లీగ్‌లో గుజరాత్ కింగ్స్, ఢిల్లీ డాన్స్ జట్లు ఫైనల్లో అమీతుమీకి సిద్ధమయ్యాయి. గురువారం జరిగిన సెమీఫైనల్లో ఆండ్రూ పాగెట్ సారథ్యంలోని గుజరాత్ కింగ్స్ 3-0తో స్టార్ ఆటగాడు పంకజ్ అద్వానీ నేతృత్వంలోని చెన్నై స్ట్రయికర్స్ జట్టును చిత్తుచేసి తుదిపోరులో నిలిచింది. మరో సెమీఫైనల్లో ఢిల్లీ డాన్స్ జట్టు 3-1 స్కోరు తేడాతో బెంగళూరు బడ్డీస్‌పై విజయం సాధించి ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది.




Always 100% ORIGINAL PRODUCTS . LOWEST PRICE . BEST BRANDS . BEST SERVICE . GENUINE OFFERS . GENUINE PRIZES
వినాయక చవితి పండుగ ఆఫర్...
గెలవండి ఫ్రీ షాపింగ్ రూ. 6 కోట్ల వరకు
త్వరపడండి ఆఫర్ చివరి 4 రోజులు మాత్రమే
LOWEST PRICE SALE
పై ఇంటర్నేషనల్
Now also at GAJUWAKA Near Banana Market
The Prices mentioned are inclusive of GST
లక్కీడ్రా అర్హత పొందేందుకు రూ. 2,000 ఆపై కొనుగోలు చేసి కూపన్ పొందండి.
TILL DATE GENUINELY DISTRIBUTED 204 CARS
FREE SHOPPING, GOLD & CASHBACK worth CRORES as BUMPER PRIZES
LOWEST PRICE CHALLENGE
Get 3 Times the Difference...
If you get cheaper price from any authorized dealer**
SELECT, SWIPE & PAY in AFFORDABLE EMIs
on AMEX . AXIS . CITI . HDFC . ICICI KOTAK . SBI . STANCHART Credit Cards
No Documentation Down Payment
Avail upto 24 MONTHS LOAN with Minimal Documentation*
0% Interest Processing Fee*
BAJAJ FINSERV
CAPITAL FIRST
HDFC BANK
HDB FINANCIAL SERVICES
కేవలం రూ.1* చెల్లించండి
మిగిలిన మొత్తం సులభ వాయిదాలలో
SONY
SAMSUNG
LG
Panasonic
1+1 Warranty
Just Pay ₹1 Balance in Easy EMI
HENRY LED TV
0% Interest
FHD 1920 x 1080
DOLBY Digital Sound
3D Combo Filter
2-HDMI
2-USB Compatible
PC Input
24 Full HD LED ₹11,490 EMI ₹958
32 LED (IPS Panel) ₹15,990 EMI ₹1,333
43 LED (A+Panel) ₹26,990 EMI ₹2,249
50 Full HD LED ₹35,990 EMI ₹2,999
SAMSUNG
Just Pay ₹1 Balance in 12 MONTHS
Mobile Free
Single Door Refrigerator EMI Starts From ₹1,149
Double Door Refrigerator EMI Starts From ₹1,749
Washing Machine EMI Starts From ₹816
అన్ని స్మార్ట్ ఫోన్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు
SAMSUNG S8
Upto 3000/- CASH BACK*
vivo
5% CASH BACK*
Vivo Free Gift Water Bottle & Vivo 3 in 1 Kit
OPPO F3 Plus
iPhone 7 / 7 Plus
Upto 7000/- CASH BACK*
mi Redmi 4
Pearl Laptop Accessories Kit
MRP ₹1,990 Special Price ₹999
50% OFF
Bluetooth speakers
Headphone
Wireless mouse
Keyboard guard
Cleaning kit
hp 15-AU620TX
7th Gen Intel i5
8 GB DDR4 RAM
1 TB HDD
2 GB Nvidia 940MX Graphics Card
Windows 10
MS Office
Special Price ₹56,990
DELL INS-15 3567
6th Gen Intel i3
4 GB DDR3 RAM
1 TB HDD
Windows 10
MS Office
Special Price ₹35,990
అన్ని ఎయిర్ కండీషనర్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు
Just Pay ₹1* Balance in Easy EMI
అన్ని గృహోపకరణాలపై ఆకర్షణీయమైన ఆఫర్లు
AO Smith
HAVELLS
EUREKA FORBES
KENT
LG
Panasonic
PHILIPS
Preethi
ULTRA
V-GUARD
Service/Help Line: 040-4246 4343 (10am to 7pm)
AMPLE PARKING
www.paiinternational.in
అశోక్‌నగర్ (బి.హెచ్.ఇ.ఎల్) విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా
అత్తాపూర్ పిల్లర్ నెం.141
ఎ.ఎస్.రావు నగర్ రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన
బోడుప్పల్ అపెక్స్ హాస్పిటల్ ప్రక్కన
బి.ఎన్.రెడ్డి నగర్ సాగర్ రోడ్, భారత్ పెట్రోల్ పంప్ ప్రక్కన
దిల్‌సుఖ్‌నగర్ అన్నపూర్ణ కాంప్లెక్స్ ఎదురుగా, సాయిబాబా టెంపుల్ దగ్గర
నాగారం కీసర రోడ్
కర్మన్‌ఘట్ జీవన్ హాస్పిటల్ ఎదురుగా
నిజాంపేట్ రోడ్ యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా
కొంపల్లి సుచిత్ర సర్కిల్, కొంపల్లి రోడ్
కూకట్‌పల్లి బి.జె.పి. ఆఫీస్ ఎదురుగా
మదీనగూడ ప్రాణం హాస్పిటల్ ప్రక్కన
టోలిచౌకి మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా
ఉప్పల్ ఉప్పల్ సర్కిల్ దగ్గర, నాగోల్ రోడ్
వనస్థలిపురం అభ్యుదయ నగర్
SAMSUNG బ్రాండ్ షాప్ అత్తాపూర్, పిల్లర్ నెం. 136
*Terms & Conditions apply: Finance scheme, low down-payment scheme, EMI, Tenure is at the sole discretion of Finance Company. 0% Interest available on paper finance only. Processing Fee applicable on select brands & models. Capital First, HDFC, HDB Finance available in select locations only. Bulk orders not applicable on Samsung mobiles. Offers & Gifts not applicable on Samsung & Sony products. Models shown are indicative only, actual shape, size, colour of the product may vary, Prices may change without prior notice. Pai reserves the right to alter the offer without any prior notice. Offer applicable on select brands & models only. Consumer offers are applicable as per the manufacturer's terms & conditions. Offer valid till the promotion stocks last. Pay Rs.1 offer is applicable on select brands and models, processing fee extra. *Upto 100% Cash Back applicable only for LG product in Bajaj finance. *Rs. 1/- down payment finance is on Voltas 5 Star Ac. Any dispute is subject to Bangalore jurisdiction only.


పునర్జన్మకు తొలి అడుగు!

- 'క్రయోనిక్స్' విధానంలో మహిళ మృతదేహాన్ని గడ్డకట్టించిన శాస్త్రవేత్తలు
- భవిష్యత్‌లో తిరిగి ప్రాణం పోస్తామని ధీమా

బీజింగ్: చనిపోయిన మనిషికి ప్రాణం పోయగలిగితే? మృతదేహాన్ని భద్రపరిచి వైద్యం చేసి బతికించి పునర్జన్మ ప్రసాదించగలిగితే?.. ఎంతో బాగుంటుంది కదూ. పురాణ గాథలు, కథలు, ఊహలు, సినిమాలకు మాత్రమే పరిమితమైన పునర్జన్మ భావన త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందని శాస్త్రవేత్తలు నమ్మకంగా చెప్తున్నారు. ప్రపంచానికి ఏండ్లుగా చిక్కుముడిగా మారిన ఈ పునర్జన్మపై పరిశోధనల్లో శాస్త్రవేత్తలు ఓ ముందడుగు వేశారు. చైనా శాస్త్రవేత్తలు తొలిసారి ఓ మహిళ మృతదేహాన్ని 'క్రయోనిక్స్' విధానంలో గడ్డకట్టించారు. వ్యక్తి గుండె కొట్టుకోవడం ఆగిపోయిన సెకండ్ల వ్యవధిలోనే రసాయనాలతో శరీరాన్ని గడ్డకట్టించడాన్ని 'క్రయోనిక్స్' అంటారు. ఈ విధానంలో మృతదేహం ఏండ్లపాటున్నా పాడైపోదని అంటున్నారు. చైనాలో ఇటీవల ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో మరణించిన జెన్ వెన్లియాన్(49) అనే మహిళ మృతదేహాన్ని జినాన్‌లోని 'యిన్‌ఫెంగ్ బయలాజికల్ గ్రూప్' ల్యాబ్ లో క్రయోనిక్స్ విధానంలో భద్రపరిచేందుకు 2000 లీటర్ల ద్రవరూప నైట్రోజన్‌ను ఉపయోగించారు. భవిష్యత్‌లో ఆమెకు పునర్జన్మ ప్రసాదిస్తామని శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఫ్రీజర్, ఐస్ కంటే ద్రవరూప నైట్రోజన్‌లో ముంచితే శరీరం కొన్ని సెకండ్లలోనే పూర్తిగా గడ్డకడుతుంది. ఇందులో గ్లిజరాల్, ప్రొపండియోల్ వంటి రసాయనాలను కలిపితే శరీర కణాలు పాడు కావు. దీంతో మృతదేహాన్ని తక్కువ ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేస్తే ఏండ్లపాటు కాపాడొచ్చు. చైనాలోని యిన్‌ఫెంగ్ బయలాజికల్ గ్రూప్, షండాంగ్ వర్సిటీ, అమెరికా ఆల్కోర్ లైఫ్ ఎక్స్‌టెన్షన్ ఫౌండేషన్ సభ్యుల బృందం ఈ పరిశోధన చేపట్టింది.

మరణాన్ని కొనసాగించినట్టా?

గుండె కొట్టుకోవడం ఆగిపోయిన వెంటనే మరణ ప్రక్రియ పూర్తి కాదని, శరీరంలోని కణజాలాలు, కండరాలు, అవయవాలన్నీ పూర్తి అచేతనంగా మారడానికి కొంత సమయం పడుతుందంటున్నారు శాస్త్రవేత్తలు. క్రయోనిక్స్ విధానంలో జెన్ వెన్లియాన్ మరణ ప్రక్రియను వాయిదా వేశామన్నారు. జెన్ గుండె మాత్రమే కొట్టుకోవడం మానేసిందని, మిగతా అవయవాలు అచేతనంగా మారకముందే గడ్డకట్టించామన్నారు. శాస్త్రవేత్తలు క్రయోనిక్స్ పద్ధతిలో మృతదేహాన్ని భద్రపరిచినా, ఆమెకు పునర్జన్మ ఎలా ప్రసాదిస్తారనేది మాత్రం స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. నిజానికి వారి వద్ద స్పష్టమైన ప్రణాళిక లేదు. భవిష్యత్ అవసరాల కోసమే ఆమె శరీరాన్ని భద్రపరిచామని చెప్తున్నారు. ఇప్పుడున్న టెక్నాలజీ ప్రకారం ఆగిపోయిన గుండెను తిరిగి పనిచేయించలేమని.. కానీ భవిష్యత్‌లో కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వచ్చి ఆగిపోయిన గుండెను తిరిగి కొట్టుకునేలా చేయగలుగుతామని పేర్కొన్నారు. అప్పుడు జెన్ వెన్లియాన్‌కు పునర్జన్మ ప్రసాదిస్తామని వివరించారు.



క్రయోనిక్స్ విధానంలో మృతదేహాలను భద్రపరచిన కంటైనర్ల ఊహాచిత్రం

దినకరన్‌కు పళని ప్రభుత్వం షాక్

చెన్నై: అన్నాడీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ పదవి నుంచి తొలగించిన శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్‌కు తమిళనాడు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. 19 మంది దినకరన్ వర్గ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వారిని అనర్హులను చేయాలని కోరుతూ ప్రభుత్వ చీఫ్ విప్ రాజేంద్రన్ అసెంబ్లీ స్పీకర్ ధన్‌పాల్‌ను గురువారం కలిశారు. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్నాడీఎంకే గుర్తుపై గెలిచి ప్రభుత్వ కూల్చివేతకు ఆ ఎమ్మెల్యేలు కుట్ర పన్నారన్నారు. ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటిస్తూ గవర్నర్‌కు లేఖ ఇచ్చిన 19 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్నారు.

చైనా రెండో అలర్ట్

బీజింగ్: భారతదేశంలో పర్యటిస్తున్న చైనీయులు అప్రమత్తంగా ఉండాలని ఆ దేశ ప్రభుత్వం రెండో హెచ్చరిక జారీచేసింది. భారత్‌లో రైలు ప్రమాదాలు, విపత్తులు సంభవిస్తున్న నేపథ్యంలో చైనా పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.